సమావేశము - VIII
వాల్యూము - VII
నెం. 2

వెల : రూ. 34-00
15 నవంబర్, 2017
బుధవారము,
(శక సం. 1939,
కార్తీకం - 24)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

### <u>విషయ సూచిక</u>

| | | | పేజీ. నెం. |
|---|---|---|---|
| 1. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | ... | 1 |
| 2. | సభా కార్యక్రమము :<br>వాయిదా తీర్మానాల అనుమతి గురించి | ... | 15 |
| 3. | జీరో అవర్ | ... | 15 |
| 4. | ప్రభుత్వ బిల్లులు :<br>1. తెలంగాణ అధికార భాషల (సవరణ) బిల్లు , 2017<br>2. తెలంగాణ లోకాయుక్త (సవరణ) బిల్లు, 2017<br>(ప్రతిపాదించబడినది) | ... | 19 |
| 5. | లఘు చర్చ :<br>విద్యార్థులకు బోధనా రుసుము తిరిగి చెల్లింపు గురించి | ... | 20 |
| 6. | ప్రభుత్వ బిల్లు :<br>తెలంగాణ ధార్మిక మరియు హిందూ మత సంస్థల మరియు ధర్మాదాయముల (సవరణ) బిల్లు, 2017<br>(ప్రతిపాదించబడినది) | ... | 43 |
| 7. | ప్రకటన :<br>ప్రభుత్వ బిల్లులకు సవరణలు స్వీకరించు గడువు గురించి | ... | 43 |

*****

## తెలంగాణ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూదనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్<br>శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్<br>శ్రీమతి కొండ సురేఖ<br>డా. (శ్రీమతి) జె. గీత |
| కార్యదర్శి | : | డా. వి. నరసింహా చార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి<br>శ్రీ బి. కమలాకర్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

*****

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (ఎనిమిదవ సమావేశపు – పదునాల్గవ రోజు)

## బుధవారం, నవంబర్ 15, 2017

**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైంది)**

**(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)**

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

MR. SPEAKER:- Question No.3062 is postponed. Now Q.No. 2967…….

**టి.ఎస్.ఆర్.టి.సి. బలోపేతం**

ప్రశ్న నెం.132 (2967)

సర్వశ్రీ అరూరిగారి జీవన్‌రెడ్డి (ఆర్మూర్), దాస్యం వినయ్ భాస్కర్ (వరంగల్-వెస్ట్), రవీంద్ర కుమార్ రమావత్ (దేవరకొండ), శ్రీనివాస్ గౌడ్ వి. (మహబూబ్‌నగర్):- గౌరవనీయులైన రవాణాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను పటిష్టపరిచి, వాటిల్లిన నష్టాలను అధిగమించడానికి ఏవేని చర్యలను తీసుకోవడమయింది;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

(ఇ) బస్‌స్టేషన్లలో మిని థియేటర్లను, ఆర్‌టిసి స్థలాలలో పెట్రోల్ బంక్‌లను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఏదైనా ఉందా;

(ఈ) తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రవేశపెట్టిన, ప్రవేశపెట్టాల్సిన నూతన మిని బస్సుల వివరాలు ఏమిటి?

**రవాణా శాఖ మంత్రి (శ్రీ పి.మహేందర్ రెడి):-** (అ) అవునండీ.

(ఆ) టి.ఎస్.ఆర్.టి.సి.ని పటిష్టపరచడానికి, ప్రభుత్వం చేపట్టిన చర్యలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

- 2015-16 ఆర్థిక సంవత్సరం కోసం హైదరాబాద్ మహానగర మున్సిపల్ కార్పోరేషన్ ద్వారా హైదరాబాదు నగర కార్యకలాపాలపై సంస్థకు వాటిల్లిన నష్టాలను రీయింబర్స్ చేయడానికి మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి రూ.336.40కోట్లను విడుదల చేసింది.

- 2013, సవరించిన వేతన స్కేళ్ల భారాన్ని తగ్గించడానికి, 2015-16 సంవత్సరాలలో సంస్థకు సహాయంగా ప్రభుత్వం రూ.428కోట్ల నికర మొత్తాన్ని ఇవ్వడం జరిగింది.

- 2015-16 కాలంలో ప్రభుత్వం పూచీరుణ రూపంలో 2013-14 మరియు 2014-15 సంవత్సరాల కోసం రూ.500.00కోట్ల మేరకు రాయితీల మిగులును ప్రభుత్వం విడుదల చేయడం వల్ల నిర్వహణ మూలధన కొరతను తగ్గించింది.

- 2017-18 సంవత్సరంలో ప్రభుత్వ పూచీరుణ రూపంలో రూ.350.00 కోట్ల మేరకు 2015-16 సంవత్సరానికి, 2016-17 సంవత్సరానికి పాక్షిక మొత్తాల రాయితీ మిగులును కూడా ప్రభుత్వం విడుదల చేసింది.

- అంతేకాక, 2017-18 సంవత్సరానికి బస్సు పాస్ రాయితీల మొత్తం రీయింబర్స్‌మెంట్ నిమిత్తం రూ.520.00 కోట్ల మొత్తాన్ని ప్రభుత్వం సమకూర్చి, రూ.130.00కోట్ల మొత్తాన్ని విడుదల చేసింది.

- 2015-16, 2016-17 సంవత్సరాలకు బస్సుల కొనుగోలు కోసం వరుసగా రూ.39.93 కోట్లు, రూ.10.00కోట్ల మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేసింది.

- ప్రయాణికుని మెరుగైన సంతృప్తి కోసం హైయర్ ఎండ్ బస్సుల పునస్థాపనకు 2017-18 సంవత్సరానికి బస్సుల కొనుగోలు నిమిత్తం రూ.140.00కోట్ల మొత్తాన్ని కూడా ప్రభుత్వం సమకూర్చి, రూ.35.00కోట్ల మొత్తాన్ని విడుదల చేసింది.

(ఇ) అవునండీ.

(ఈ) పాత బస్సుల పునస్థాపన, ప్రస్తుత మార్గాలలో పెంపు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, గోవా, ఛత్తీస్‌ఘడ్ ప్రాంతాలకు వర్తింపుతో దూర ప్రాంత మార్గాలలో నూతన బస్సులను ప్రవేశపెట్టడంలో భాగంగా, వివిధ రకాల 1507 నూతన బస్సులను అంటే, గరుడా ప్లస్–22, గరుడా–11, రాజధాని. ఎసి–107, సూపర్ లగ్జరీ–448, డీలక్స్–47, ఎక్స్‌ప్రెస్–414, పల్లెవెలుగు–97, జెఎన్ఎన్‌యుఆర్ఎం బస్సులు–117, మినిఎసి వజ్రా–60, మిని, నాన్ ఎసి–50, సిటిలో ఫోర్ మెట్రో లగ్జరీ ఎసి–80, సిటి మెట్రో ఎక్స్‌ప్రెస్–4, మెట్రో డీలక్స్–45, సిటి ఆర్డినరీ–5, టిఎస్ఆర్‌టిసి ప్రవేశపెట్టింది.

• 2016–17 ప్రణాళిక క్రింద సేకరించి మిగిలిన 197 నూతన బస్సులను 3 నెలలలోపు వినియోగించడమవుతుంది.

• 2017–18 సంవత్సరానికి, వివిధ రకాల 1175 బస్సులు అంటే, గరుడ ప్లస్ ఎ/సి, రాజధాని ఎసి, సూపర్ లగ్జరీ, డీలక్స్, ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు, సిటి ఆర్డినరీ బస్సులను సేకరించాలనీ ప్రతిపాదించడమయింది.

**శ్రీ దాస్యం వినయ్ భాస్కర్:–** అధ్యక్షా, టిఎస్ఆర్‌టిసి సంస్థలో పని చేస్తున్న సుమారు 63వేల మంది ఉద్యోగులు 43శాతం ఫిట్‌మెంట్ కావాలని అడగ్గా, మన ప్రియతమ ముఖ్యమంత్రి 44శాతం ఫిట్‌మెంట్‌ను అందజేయడం నిజంగా చాలా సంతోషదాయకం. వారి తరపున గౌరవ ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇదే సంస్థ ఎపిఎస్ఆర్‌టిసిలో ఉన్నప్పుడు వేలాదివంది కాంట్రాక్టు ఉద్యోగులందర్నీ రెగ్యులరైజ్ చేయాలని అనేక సందర్భాలల్లో ధర్నాలు నిర్వహించడం అనేక నిరసన కార్యక్రమాలు చేసిన సందర్భంగా, నేను శాసనసభ్యునిగా ఆనాటి ముఖ్యమంత్రిగారికి విన్నవించినా వారు సమస్యను పట్టించుకోలేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు టిఎస్ఆర్‌టిలో ఉన్న సుమారు నాలుగువేల పైచిలుకు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. టిఎస్ఆర్‌టిసి సంస్థ, ఎపిఎస్ఆర్‌టిసి నుంచి విడిపోయిన తర్వాత టిఎస్ఆర్‌టిసికి రుణభారం ఎంత పడింది, నష్టాన్ని ఏ తీరుగా పూడుస్తున్నారో తెలియజేయమని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. వజ్ర, గరుడా, లాంటి బస్సులు మొత్తం ఎన్ని ఉన్నాయి, ఇందులో అక్యుపెన్సీ రేటు ఉందా, ఇందులో మహిళా కండక్టర్లకు ఏమైనా రిజర్వేషన్లు ఉన్నాయా, మా నియోజకవర్గంలో శాంపేట్, ప్రకాశంరెడ్డిపేట్ దర్గాలో బస్సు సౌకర్యం లేదని చెప్పినప్పుడు వెంటనే ఆర్ఎం గారు మంజూరు చేయడం జరిగింది. అక్కడ బ్రహ్మాండంగా ఆక్యుపెన్సీ ఉన్నది. కొన్ని చోట్ల ఆక్యుపెన్సీ లేని బస్సుల రూట్లు కూడా ఉన్నాయి. ఇవన్నీ కోఆర్డినేట్ చేస్తే నష్టాలు రావనీ సూచిస్తున్నాను. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో నడుస్తున్న బస్సులకు నష్టం రాకుండా గౌరవ ముఖ్యమంత్రిగారు మున్సిపల్ శాఖ వారికి నష్టాన్ని పూడ్చాలని చెప్పడం జరిగింది. కొన్ని స్థలాలను మోడ్రనైజేషన్ చేశారని కొన్ని పత్రికల్లో చూడడం జరిగింది. ఏయిర్‌పోర్ట్ తరహా మాదిరిగా బస్‌పోర్ట్‌లను చేయాలని అనుకుంటున్నారు. అవి ఏవేవి ఉన్నాయి, హైదరాబాద్ తర్వాత అతి పెద్దనగరం వరంగల్, పూర్వపు వరంగల్ జిల్లాలో ఏవైనా స్థలాలను గుర్తించారా, ముఖ్యంగా నా నియోజకవర్గ పరిధిలో కూడా కాజీపేట్, వరంగల్ హన్మకొండ బస్‌స్టేషన్లు ఉన్నాయి. వాటిని కూడా చేయాలని మీరు నిర్ణయం తీసుకోబోతున్నారా, హన్మకొండ చౌరస్తాలో కూడా ఒక బస్ స్టేషన్ ఉంది. దాని గురించి రోడ్ వైడెనింగ్, కొంత మోడ్రనైజేషన్ చేయాలని అక్కడున్న కార్పోరేషన్ అధికారులు, మేము గౌరవ మంత్రిగార్కి తెలుపగా వారు వచ్చి చూడడం జరిగింది. దాని గురించి తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

10.10 ఉ. **శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:–** ఆర్‌టీసీ ఉద్యోగులు తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించడం జరిగింది. ముఖ్యమంత్రి గారు కూడా వెయ్యి కోట్ల రూపాయలు ఆర్‌టీసీకి కేటాయించారు. ఆర్‌టీసీ ఉద్యోగులకు 44 శాతం ఫిట్‌మెంట్‌ను కూడా ఇచ్చారు. అందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆర్‌టీసీ నష్టాలలో ఉంది. టీఎస్ఆర్‌టీసీ, ఏపిఎస్ఆర్‌టీసీ మధ్య ఇంటర్ స్టేట్ అగ్రిమెంట్ చేసుకోవలసిన అవసరం ఉంది. ఆ విధంగా అగ్రిమెంట్ చేసుకున్నారా, చేసుకోకపోతే ఎప్పటిలోపు చేసుకుంటారు? ఆంధ్రా నుండి తెలంగాణకు ఎన్ని బస్సులు వస్తున్నాయో, తెలంగాణ నుండి ఆంధ్రాకు అన్ని బస్సులు వెళ్లాలి. ఇప్పుడు ఎన్ని బస్సులు ఇక్కడి నుండి వెళ్తున్నాయి, ఎన్ని బస్సులు అక్కడి నుండి వస్తున్నాయి? 58:42 రేషియో ప్రకారం బస్సులను బైఫర్కేట్ చేశారా? ఆంధ్రా నుండి 800 బస్సులు వస్తుంటే, తెలంగాణ నుండి 100 బస్సులు హైదరాబాద్ నుండి వెళ్తున్నాయి. అందుకే నష్టం వస్తుంది. మన దగ్గర వాళ్ల బస్సులు ఎక్కువ నడుస్తున్నాయి. అదే విధంగా ప్రైవేట్ బస్సులకు సంబంధించి కాంట్రాక్ట్ క్యారేజ్ పర్మిషన్ తీసుకొని స్టేట్ క్యారేజ్‌లో నడుపుతున్నారు. గతంలో కూడా దీని గురించి మాట్లాడాము, దీన్ని ఎప్పుడు నియంత్రిస్తారు? దాని వల్ల ఎంత నష్టం జరుగుతుదని మీ ద్వారా అడుగుతున్నాను. ప్రతి బస్ స్టేషన్ దగ్గర షాపింగ్ కాంప్లెక్సులు, సినిమా థియేటర్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. అవి ఎక్కడెక్కడ ఏర్పాటు చేస్తున్నారు. అవి ఏ స్టేజ్‌లో ఉన్నాయి? కొత్త బస్సుల రిక్వైర్‌మెంట్ కూడా ఉంది. మహబూబ్‌నగర్ నుండి హైదరాబాద్‌కు ఏసి బస్సులు కావాలని అడిగాము. అదే విధంగా మహబూబ్‌నగర్ బస్‌స్టాండ్‌ను ఆధునీకరించాలని అడిగాము. దాన్ని ఎప్పటిలోపు చేస్తారు? టైర్ రీట్రేడింగ్ కంపెనీ వరంగల్‌లో ఉంది. మన దగ్గర కూడా ఒకటి ఏర్పాటు చేస్తే బాగుంటుంది కాబట్టి దాన్ని ఎక్స్‌ప్యాండ్ చేసే అవకాశం ఉందా?

**శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల):–** అధ్యక్షా, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను లాభాల బాటలోకి పయనింపచేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి మంత్రి గారు వివరించారు. రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థకి సంబంధించి ఉద్యోగుల సంక్షేమం కూడా ప్రధానమైనది. తెలంగాణ రాష్ట్రఏర్పాటులో, సంస్థకు సంబంధించిన డ్రైవర్లు, కండక్టర్లు, ఉద్యోగస్తులను విస్మరించలేము. సకల జనుల సమ్మెకి సంబంధించిన వేతనాలు వారికి చెల్లించలేదు. వారికి 44 శాతం ఫిట్‌మెంట్‌ను ఇవ్వడం జరిగింది. వారికి, 2017 ఏప్రిల్‌నుండి కొత్త పే స్కేల్స్ ఇవ్వాలి. దాని విషయమై ప్రభుత్వం ఇప్పటివరకూ నిర్ణయం తీసుకోలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుండీ రాష్ట్రరోడ్డు రవాణ సంస్థలో పదవీవిరమణ చేసిన ఉద్యోగుల సంఖ్య ఎంత? ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో మీరు నియమించిన ఉద్యోగస్తుల సంఖ్య ఎంత? ఆర్‌టీసీలో పనిచేస్తున్న తల్లిదండ్రులకు ఉచిత ప్రయాణసౌకర్యం, వైద్యసౌకర్యం లేకపోవడం దురదృష్టకరం. వారికి ఉచిత ప్రయాణసౌకర్యం, వైద్యసౌకర్యం కల్పించే అవకాశం ఉందా? ఆర్‌టీసిని ప్రైవేట్ పరంచేస్తామని అన్నారు. దాన్ని వ్యతిరేకించాము. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థను రూపొందించకముందు ప్రైవేట్ వెహికిల్స్ పర్సెంటేజ్ ఎంత? ఆ పర్సెంటేజ్ ఈరోజు ఎంత ఉంది, ఆ పర్సెంటేజ్ పెరిగిందా తగ్గిందా అని అడుగుతున్నాను. ఆ వాస్తవాలను తెలుసుకునేందుకు ప్రయత్నించిన సంజయ్ అనే కండక్టర్‌ను ఏ విధమైన నోటీసులు లేకుండా సస్పెండ్ చేశారు..

**శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట):–** అధ్యక్షా, నేను సూటిగా కొన్ని సూచనలు చేస్తాను. ప్రైవేట్ బస్సులలో అక్రమ రవాణా జరుగుతోంది. దాన్ని అరికట్టడం కోసం కఠినమైన చర్యలు తీసుకోవాలి. పర్మిషన్ లేకుండా కొన్ని వెహికిల్స్ నడుస్తున్నాయి. అవసరమైతే మోటార్ వెహికిల్ యాక్ట్‌లో మార్పులు చేయాలని కోరుతున్నాను. గ్రామీణ ప్రాంత సర్వీసులను మెరుగుపరచడం కోసం స్పెషల్‌గా ఆర్థికసహాయం అందించాలి. డీజిల్‌మీద లీటర్‌కు రూ. 17.2 రాష్ట్ర ప్రభుత్వం పన్నులు వసూలు చేస్తుంది. దానికి ఎగ్జెంప్షన్ ఇవ్వాలి. మోటర్ వెహికిల్ ట్యాక్స్‌ను పట్టణ ప్రాంతాలలో అయిదు శాతం, గ్రామీణ ప్రాంతాలలో ఏడు శాతం కలెక్ట్ చేస్తున్నారు. వాటికి ఎగ్జెంప్షన్ ఇస్తే బాగుంటుంది. ఎలక్ట్రిసిటీ ఛార్జెస్‌లో కూడా సబ్సిడీ ఇవ్వాలి. డ్రింకింగ్ వాటర్, విడి బాగాలకు సంబంధించి ట్యాక్స్ వేస్తున్నారు. అవి లేకుండా చేస్తే ప్రజలకు ఉపయోగం కలుగుతుందని మనవిచేస్తున్నాను.

**శ్రీ డి. మనోహర్ రెడ్డి:–** అధ్యక్షా, పెద్దపల్లిని నూతనంగా జిల్లా చేశారు. 250 గ్రామాల నుండి అక్కడ రాకపోకలు జరుగుతుంటాయి. కాబట్టి పెద్దపల్లిలో బస్‌డిపోను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. గతంలో కూడా ఈ విషయమై ముఖ్యమంత్రి గారికి విన్నవించడం జరిగింది. కాబట్టి పెద్దపల్లిలో బస్‌డిపోను ఏర్పాటు చెయ్యాలని కోరుతున్నాను.

**శ్రీ సండ్ర వెంకట వీరయ్య (సత్తుపల్లి):–** అధ్యక్షా, రాష్ట్రంలో 350 బస్ స్టేషన్ల దగ్గర మినీ థియేటర్స్, మాల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఆ విధంగా ఖమ్మం బస్‌స్టాండ్ దగ్గర కూడా శంఖుస్థాపన చేశారు. ఎప్పటిలోగా దాన్ని పూర్తి చేస్తారు? సత్తుపల్లి, పెనుబల్లి, తల్లాడ బస్‌స్టేషన్లలోని సమస్యల గురిచి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. 1150 బస్సులలో సౌకర్యాలు లేవు. అదే విధంగా ఎన్ని కొత్త బస్సులిచ్చారు, పాత బస్సులను ఎన్నింటిని తీసివేశారని అడుగుతున్నాను.

**శ్రీ పువ్వాడ అజయ్‌కుమార్ (ఖమ్మం):–** అధ్యక్షా, ఖమ్మంలో ఎన్‌సీపి ప్రాంతంలో కొత్త బస్‌స్టేషన్ కోసం ఏడున్నర ఎకరాలను కేటాయించడం జరిగింది. ఆర్‌టీసి మీద భారం పడకూడదని మాకిచ్చిన వంద కోట్ల రూపాయలలో పది కోట్ల రూపాయలను బస్ స్టేషన్ నిర్మాణం కోసం ఇవ్వడం జరిగింది. టెండర్లు పిలిపించారు మళ్లీ క్యాన్సిల్ చేశారు. ఆ బస్‌స్టేషన్ నిర్మాణానికి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి. మంత్రి గారు తక్షణమే నిర్ణయం తీసుకోవాలి. రూ. 18-19 కోట్ల రూపాయలతో బస్‌స్టేషన్‌ను ఆధునీకరించాలి.

10.20 ఉ. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఫస్ట్ టైం బస్టాండు నిర్మాణం చేసుకుంటున్నాం కాబట్టి దానిమీద తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

**శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం):–** అధ్యక్షా, రవాణా సౌకర్యానికి సంబంధించి చాలా ముఖ్యమైన అంశం. భూపాలపల్లి జిల్లాలోని నా నియోజకవర్గమైన వాజేడు మండల్ హెడ్‌క్వార్టర్‌కు హైదరాబాదు నుంచి వెళ్లే బస్సులను నిలిపేశారు. మా జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు గారు మా జిల్లాకు వచ్చినప్పుడు డైరెక్టుగా ఆర్‌టిసి అధికారులకు ఫోన్‌చేసి అక్కడ బస్సు సౌకర్యం పునరుద్ధరించాలని చెప్పారు. కానీ ఇప్పటివరకు అధికారులు చర్యలు తీసుకోలేదు. వాజేడు నుంచి హైదరాబాదు రావడానికి వయా వెంకటాపురం మీదుగా వచ్చే పద్ధతిలో పెట్టాలి. రెండవది మా ప్రాంతానికి అన్ని పాత బస్సులు పెడుతున్నారు. నేను శాసనసభ సమావేశాలకు రావడానికి హైదరాబాదు బస్సు (గరుడ) ఎక్కితే సూర్యాపేట దగ్గర ఆగిపోయింది. భద్రాచలం మంచి పుణ్యక్షేత్రం. హైదరాబాదు నుంచి భద్రాచలానికి వెళ్లాలంటే గరుడ బస్సులను తీసేశారు, వాటిని మళ్లీ పునరుద్ధరించడం కోసం కొత్త గరుడ బస్సులను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

**శ్రీ పి. మహేందర్ రెడ్డి:–** అధ్యక్షా, వినయ్ భాస్కర్ గారు, శ్రీనివాస్ గౌడ్ గారు, జీవన్‌రెడ్డి గారు, అజయ్ కుమార్ గారు, సున్నం

రాజయ్య గారు చాలా అంశాల గురించి అడిగారు. వీటన్నింటికి సమాధానం బస్ స్టేషన్‌లలో మినీ థియేటర్లను ఏర్పాటు చేయడం కోసం 31 స్టేషన్లను గుర్తించడం జరిగింది. టెండర్లను కూడా కాల్ఫర్ చేస్తున్నాము. మినీ థియేటర్ల ద్వారా సంస్థకు సంవత్సరానికి రూ.4 కోట్ల ఆదాయం వస్తుంది. పెట్రోల్ బంకులు 105 ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నాము. దీని ద్వారా సంస్థకు రూ.30 నుంచి రూ.40 కోట్లు ఆదాయం వస్తుంది. వినయ్ భాస్కర్ గారు వజ్ర బస్సుల గురించి అడిగారు. వజ్ర బస్సులు 100 ఏ.సి, మినీ బస్సులు 136 ఏ.సి బస్సులను కొనుగోలు చేయడం జరిగింది. వాటిని మొదటగా వరంగల్ నుంచి హైదరాబాదు, నిజామాబాద్ నుంచి హైదరాబాదు నడుపుతున్నాము. గౌరవ సభ్యులు మహిళా కండక్టర్ల నియామకాల గురించి అడిగారు. కండక్టర్ పోస్టులలో 33 శాతం మహిళలకు రిజర్వ్ చేయడం జరిగింది. అదే విధంగా వరంగల్ జిల్లా బస్ స్టేషన్‌లో ఏం చేస్తారని అడిగారు. తప్పనిసరిగా దానిని అభివృద్ధి చేయడం గురించి పరిశీలిస్తాము. శ్రీనివాస్ గౌడ్ గారు మాట్లాడుతూ రాష్ట్ర విభజనకు ముందు APSRTC మరియు TSRTC మధ్య 2 లక్షల 48 కిలోమీటర్లు ఫ్లీట్ వ్యత్యాసం ఉండేది. ఇప్పుడు TSRTC 1 లక్షా 57 కిలోమీటర్లు ఆంధ్ర ప్రాంతానికి పెంచి ఆ వ్యత్యాసాన్ని 86వేల కిలోమీటర్లకు తగ్గించాము. రాబోయే కొన్ని రోజులలో ఆ వ్యత్యాసం కూడా జీరో అవుతుంది.

అదే విధంగా ఆర్‌టిసిని బలోపేతం చేయడానికి రవాణా శాఖలో ప్రైవేట్ వాహనాల నియంత్రణ కొరకు తనిఖీలు జరిపి కేసులు పెట్టడం జరిగింది. సెప్టెంబర్, 2017నాటికి 1 లక్షా 26వేలా 349, అదే విధంగా 14,265 మొత్తం 6వేల కేసులు పెట్టడం జరిగింది. ఏ ప్రాంతం బస్సులు ఆ ప్రాంతంలోనే ఉంటాయి. అంతర్ రాష్ట్రం బస్సులు అన్నీ లాభాల బాటలో ఉన్నాయి. డీజిల్‌పై పన్ను M.V. ట్యాక్స్‌పై పన్ను మినహాయింపు వంటి ఆలోచన ప్రభుత్వానికి లేదు. ఆర్‌టిసికి గౌరవ ముఖ్యమంత్రి గారు రూ.100 కోట్లు ఇచ్చారు. కొత్త బస్సులు కొనుగోలు చేయడానికి కూడా అవకాశమున్నది. ఇప్పుడు రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటు జరిగింది. కాబట్టి కొత్త జిల్లాల నుంచి కూడా హైదరాబాదుకు లాంగ్ బస్సులు మరియు ఏ.సి బస్సులు వేయడం గురించి బస్సులు కొనుగోలు చేస్తున్నాము. పెద్దపల్లిలో బస్ డిపో ఏర్పాటు గురించి స్థల సేకరణ జరుగుతున్నది. అంతే కాకుండా గౌరవ సభ్యులు అడిగిన దాని గురించి తప్పకుండా పరిశీలన చేస్తామని తెలియజేస్తున్నాను. ఉద్యోగుల భద్రత గురించి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాము. సమ్మె వేతనాల చెల్లింపు గురించి కూడా పరిశీలిస్తాము. నూతన వేతన సవరణ మొదలుపెట్టడం, తల్లిదండ్రులకు ప్రభుత్వాస్పత్రిలో మరియు తార్నాక ఆస్పత్రిలో చికిత్స గురించి అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నాము.

ఖమ్మంలో బస్‌స్టాండు కట్టడానికి టెండర్ ప్రక్రియ పూర్తయింది. రెండు, మూడు రోజులలో అగ్రిమెంటు చేసుకోవడమే కాకుండా ఆ బస్టాండులో పెద్దఎత్తున మినీ థియేటర్‌తోబాటు అన్ని వసతులను ఏర్పాటుచేసి ఎక్కడా లేని విధంగా అధునాతన సౌకర్యాలు కల్పించబోతున్నాము. ఆర్‌టిసి లాభాల బాటలో పయనించడానికి సభాపతి గారు కూడా నెలకొకసారి ఆర్‌టిసి బస్సులో ప్రయాణం చేస్తానని చెప్పారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా ఆర్‌టిసి బస్సులో ప్రయాణించినట్లైతే ప్రజలందరూ బస్సులో ప్రయాణించడానికి మొగ్గు చూపుతారు.

(కాంగ్రెస్ సభ్యులు శ్రీ టి. జీవన్ రెడ్డి గారి నుంచి అంతరాయం)

MR.SPEAKER:- Jeevan Reddy Garu! please maintain silence.

**జి.హెచ్.ఎం.సి. పరిధిలో వరద నీటి కాలువల వ్యవస్థ**

ప్రశ్న నెం.133(2969 )

సర్వశ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ (చాంద్రాయణగుట్ట), ముంతాజ్ అహ్మద్‌ఖాన్ (యాకుత్‌పుర), మహ్మద్ మోజంఖాన్ (బహదూర్‌పుర), జాఫర్‌హుస్సేన్ (నాంపల్లి), సయ్యద్ అహ్మద్ పాషాఖాద్రీ (చార్మినార్), అహ్మద్‌బిన్ అబ్దుల్లా బలాలా (మలక్‌పేట), ఖైసర్ మొయినుద్దీన్ (కార్వాన్), జి. కిషన్‌రెడ్డి, డా. కె. లక్ష్మణ్ (ముషీరాబాద్), చింతల రామచంద్రారెడ్డి (ఖైరతాబాద్), ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ (ఉప్పల్), కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి (నల్గొండ)– గౌరవనీయులైన సమాచార, సాంకేతిక మరియు మునిసిపల్ పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ఇటీవలి వర్షాల కారణంగా జంటనగరాలలోని చాలావరకు డ్రైనేజీలు పొంగిపొర్లడం వల్ల నీరు నిలిచిపోయి ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలోని ప్రస్తుత వరదనీటి డ్రైనేజ్ వ్యవస్థ, వర్షపునీరు వెళ్లడానికి నాలాల పనితీరు పనిచేయడం లేదన్న విషయం వాస్తవమేనా;

(ఇ) అయితే, ఈ సమస్యను శాశ్వతంగా నివారించడానికి తీసుకున్న చర్య ఏమిటి?

**సమాచార, సాంకేతిక మరియు మునిసిపల్ పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు):-**

(అ) అవునండీ

(ఆ) జి.హెచ్.ఎం.సి కేవలం 1221 కి.మీ మేర వరదనీటి డ్రైనేజీ వ్యవస్థను మాత్రమే కలిగి ఉన్నది. అది సరిపోదు. అందువల్ల వర్షాకాలంలో వివిధ ప్రదేశాలలో నీరు నిలిచిపోవడానికి

కారణమవుతున్నది. ఇది కాకుండా, చెరువులు, నాలాలను ఆక్రమించిన ఫలితంగా, చెరువులు, నాలాల ప్రవాహ సామర్థ్యం తగ్గిపోతున్నది.

(ఇ) 1. రూ.230.00 కోట్ల వ్యయంతో 47 వరదనీటి మురుగుకాలువల అంతరాయాలను తొలగించేందుకు జిహెచ్ఎంసి అభివృద్ధి పనులను చేపట్టింది.

2. అదే పనిగా నీరు నిలిచిపోయే 13 ప్రాంతాలను గుర్తించి, ఆ సమస్యను నివారించడానికి చర్యలను చేపట్టడమవుతున్నది.

3. జి.హెచ్.ఎం.సి. నిధుల ద్వారా 63 చెరువుల అభివృద్ధి మరియు సుందరీకరణ పనులను చేపట్టడమయింది. మిషన్ కాకతీయలో భాగంగా పట్టణ చెరువుల సమగ్ర అభివృద్ధి క్రింద సుమారు 20 చెరువులను ప్రతిపాదించడమయింది.

4. ఆక్రమణలను తొలగించడం ద్వారా నాలాలను విస్తరించడానికి ప్రత్యేక చర్యను చేపట్టడమవుతున్నది.

5. నీరు నిలిచిపోవడానికి గురికాగల 346 ముఖ్యమైన రోడ్లను జిహెచ్ఎంసి గుర్తించింది. అట్టి సమస్యను నివారించడానికి రూ.121.44 కోట్ల అంచనా వ్యయంతో అంచనాలను రూపొందించడమవుతున్నది. రాబోయే వర్షాకాలంలో, ఈ సమస్యాత్మక ప్రాంతాలను పరిష్కరించడమవుతుంది.

جناب جعفر حسین (Janab Jaffar Hussain): محترم اسپیکر صاحب! آپ کا بہت بہت شکریہ۔ آج کا یہ جو سوال ہے، وہ نالوں کے بارے میں اور SW Drains کے بارے میں ہے۔ یہ بہت ہی اہم سوال ہے۔ منسٹر صاحب نے تفصیلی جواب دیا۔ میری آپ سے خواہش ہے کہ مجھے اس پر بات کرنے کا کچھ زیادہ موقع دیجئے۔ پچھلی بار جو بارش ہوئی تھی، اس میں شہر کا حال منسٹر صاحب کو بھی معلوم ہے، آپ کو بھی معلوم، سب کو معلوم ہے۔ پرانے شہر میں حلقہ اسمبلی چندرائن گٹہ میں ایک مرکی نالہ ہے اور ایک فرنگی نالہ ہے جن کا کام چل رہا ہے مگر آج تک وہ کام مکمل نہیں ہوا صاحب۔ نالوں پر جو encroachments ہیں، حکومت ان کے لئے structure value دینا چاہتی ہے۔ مگر وہاں پر جتنے بھی لوگ ہیں، ان کو land value دینا اسی لئے ضروری ہے کہ پرانے شہر میں لوگوں سے یہ کہا جاتا ہے کہ آپ کے پاس registered documents نہیں ہیں۔ ایک زمانہ سے غریب لوگ بس رہے ہیں، رہ رہے ہیں، نوٹری ڈاکیومنٹ پر 50-60 سال سے وہاں پر رہ رہے ہیں، تو میں منسٹر صاحب سے یہ کہنا چاہتا ہوں کہ آپ ان لوگوں کو structure value کے ساتھ land value جو بھی ہو، دے دیں گے تو ہم اس کام کو آگے بڑھا سکتے ہیں اور اس سے لوگوں کی تکلیف دور کر سکتے ہیں۔ اور اس بارش میں ایک اہم مسئلہ سامنے آیا۔ Desilting صحیح نہ ہونے کی وجہ سے بارش میں لوگوں کو کافی تکلیف ہوئی۔ میں چاہتا ہوں کہ desilting سال میں دو بار کی جائے۔ اس میں ہم deepening بھی کر سکتے ہیں۔ کافی کنٹراکٹرس desilting برابر نہیں کر رہے ہیں۔ ایسے کنٹراکٹرس کے خلاف آپ کو ایکشن لینا چاہئے۔ اگر کنٹراکٹر کام چھوڑ کر چلا جاتا ہے تو محکمہ کے ذریعہ desilting کروانا چاہئے۔ وہاں پر کنٹراکٹر چھوڑ کر چلا گیا اور desilting نہ ہوئی، اس کی وجہ سے مسئلہ ہوا۔ ایک اور چیز بلکاپور نالہ، حکیم پیٹ نالہ، شاہ حاطم تالاب، دیوٹی کنٹہ اور مرکی نالہ بھی ہے، ان تمام پر بھی توجہ دینا ضروری ہے۔ اور حلقہ اسمبلی چندرائن گٹہ میں اکبر نگر علاقہ ہے۔ شدید بارش کی وجہ سے وہ پورے کا پورا علاقہ پانی میں ڈوب جا رہا ہے۔ اس پر بھی توجہ دینا بہت ضروری ہے۔ ایک اور اہم بات یہ ہے کہ اب جو میٹنگ منسٹر صاحب بلانا چاہ رہے ہیں، اس میں پرانے شہر کے MLAs کو بلائیے، ان کی تکلیف کو بھی دیکھئے، اور دیکھ کر آپ مسائل کو جلد سے جلد حل کرنے کی کوشش کیجئے۔ منسٹر صاحب نے جواب دیا، میں زیادہ تفصیل میں نہیں جاؤں گا۔ میں یہ کہنا چاہتا ہوں کہ لشکر کمیٹی جو رپورٹ دی تھی، اس رپورٹ کے حساب سے آج nalas development کے لئے 12,000 کروڑ روپے کی ضرورت ہے۔ اگر منسٹر صاحب اس کو دیکھیں اور کچھ فنڈس جاری کر کے کام شروع کریں تو بہتر ہوگا۔ 2009-14 کے اندر JNNURM کی اسکیم میں GHMC نے کام شروع کیا مگر وہ کام فنڈس کی قلت کی وجہ سے مکمل نہیں ہوا۔ اس کام کی تکمیل بہت ضروری ہے۔ ایک اور چیز، MIM کے MLAs نے ہمیشہ نالوں کی توسیع کے سلسلہ میں منسٹر صاحب کا تعاون کیا ہے۔ ہم نے کبھی بھی نالوں کی توسیع کے سلسلہ میں آپ کے لئے دقت پیدا نہیں کی ہے۔ ہم نے ہمیشہ آپ کا ساتھ دیا ہے کیونکہ ہم چاہتے ہیں کہ غریبوں کی تکلیف کو دور کیا جانا چاہئے۔ منسٹر صاحب نے ابھی اپنے جواب میں کہا کہ 47 storm drains کی حالت خراب ہے، بے شک خراب ہے۔ ایک اور چیز صاحب، وائی ایس راج شیکھر ریڈی صاحب کے دور میں 2006 میں Old City Package کے اندر نالوں کا یہ جو کام تھا، وہ کام مکمل نہیں ہوا۔ ایک اور اہم بات یہ ہے کہ آج تقریباً complexes and

10.30 ఉ. **శ్రీ జి. కిషన్ రెడ్డి:–** అధ్యక్షా, వర్షపు నీటి కాలువలకు సంబంధించిన సమస్య హైదరాబాదును పట్టిపీడిస్తోంది. వర్షం వచ్చినప్పుడు అసెంబ్లీ ముందు, గవర్నర్ భవన్ ముందు నీళ్లు నిలిచిపోయి రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. హైదరాబాద్‌లో ఉన్నటువంటి మురుగు కాలువలను వైడెనింగ్ చేస్తామని మంత్రి గారు సమాధానం చెప్పారు. ప్రస్తుతం ఉన్నటువంటి కాలువల్లో పూడిక తీయాలని గత ఎమ్మెల్యేల సమావేశంలో, శాసనసభలోనూ పదే పదే చెప్పడం జరిగింది. ట్యాంక్‌బండ్ నుంచి గాంధీ నగర్, అశోక్ నగర్, చిక్కడపల్లి, బర్కత్‌పుర, గోల్నాక, రత్నానగర్ నుంచి వచ్చే ఎక్సెస్ నాలా మూసీలో కలుస్తుంది. ఈ కాలువల్లో బిల్డింగ్ ఎత్తుకు చెట్లు పెరగడం వల్ల విపరీతమైన పూడిక ఏర్పడి, నీళ్లు పోవడం లేదు. ఇండ్లు కూలగొట్టడంపై ఉన్న శ్రద్ధ పూడిక తీయడంపై ఎందుకు లేదు. ఈ పూడిక తీసే విషయాన్ని ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదు. పూడిక తీసే విషయంలో ప్రభుత్వానికి అశ్రద్ధ ఎందుకు? సమావేశం అయిన తరువాత మంత్రి గారు వచ్చినట్లైతే కాలువల్లో బిల్డింగ్స్ ఎత్తుకు పెరిగిన చెట్లను వారికి చూపిస్తాను. కాలువల ప్రక్కన ఉన్న ఇండ్లను కూలగొట్టడమనేది చివరి ప్రాధాన్యం. కాలువల్లో ఉన్నటువంటి పూడిక, రాళ్లను, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను తీసేయకుండా మనమేదో చేస్తున్నామని అనుకోవడం చాలా తప్పు.

మెట్రో రైల్ నిర్మాణం చేపడుతున్న సమయంలో రోడ్డు మధ్యలో పూర్తిగా డివైడర్‌ను నిర్మించడం వల్ల రోడ్డుపై ఉన్న నీళ్లు ఒక వైపు నుంచి మరో వైపుకు పోవడానికి వీలు లేదు. ఈ విధంగా చేయడం వల్ల రానున్న రోజుల్లో వర్షాకాలంలో చాలా ఇబ్బందులు వస్తాయి. ఇలాంటి విషయాల గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. ఆయా అంశాలపై చర్చించడానికి ప్రతి మూడు నెలలకోసారి సమావేశం ఏర్పాటు చేస్తామని ఒక్కసారి మాత్రమే ఏర్పాటు చేసి మంత్రి గారు చేతులు దులిపేసుకున్నారు. సమావేశాలు ఏర్పాటు చేస్తే ప్రభుత్వానికి మేము తగు సలహాలు అందిస్తాము.

రాష్ట్రానికి అత్యధిక ఆదాయాన్ని ఇచ్చే నగరం హైదరాబాదు. మన దేశంలోని పెద్ద నగరాల్లో ఒక్కటైన హైదరాబాదు నగర అభివృద్ధికి సహకరిస్తామని, అందుకై సమావేశాలు పెట్టమని చెబితే, మంత్రి గారు ఒక్కసారి మాత్రమే సమావేశం ఏర్పాటు చేశారు. కావున, సమావేశాలు నిర్వహించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

వర్షాకాలం ప్రారంభానికి ఒక నెల ముందు పూడిక తీస్తారు. ఈసారి ఎక్కడా పూడిక తీయలేదు. పూడిక తీసే విషయంలో ప్రభుత్వం ఈ సంవత్సరం పూర్తిగా ఫెయిల్యూర్ అయింది. ఇది ఆరోపణ కాదు, వాస్తవం. జనవరి, ఫిబ్రవరి నెలలో పూడిక తీయకుండా, వర్షాలు ప్రారంభమయ్యే జూన్, జూలై, ఆగష్టు నెలల్లో పూడిక తీసి మట్టిని రోడ్లపై వేస్తారు. మళ్లీ వర్షాలు రాగానే ఆ పూడిక

నీళ్లల్లోకి పోతోంది. హైదరాబాదు విషయంలో మరింత శ్రద్ధ తీసుకుని రక్షించుకోవాల్సిన అవసరం ఉన్నది. రానున్న రోజుల్లో హైదరాబాదులో వాటర్ ట్రాన్స్‌పోర్ట్ కార్పోరేషన్ పెట్టి ఇతర దేశాల నుంచి బోర్స్ దిగుమతి చేసుకునే అవసరం లేకుండా హైదరాబాదును రక్షించుకోవాలని కోరుతున్నాను. హైదరాబాదును రక్షించే విషయంలో మేము అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తాము.

جناب کوثر محی الدین(Janab Kausar Mohiuddin): اسپیکر صاحب! ابھی ہمارے ساتھی نے حکیم پیٹ میں بکا پور نالہ کے تعلق سے بتایا۔ میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہ رہا ہوں کہ یہ بکاپور نالہ پگی باؤلی کے پاس سے شروع ہوتا ہے، اور پگی باؤلی سے ہوتا ہوا ٹولی چوکی، حکیم پیٹ وغیرہ سے گزرتا ہے۔ اس نالہ کا 70% کام ہو چکا ہے۔ بکاپور نالہ ملٹری علاقہ سے گزرتا ہوا احمد نگر جاتا ہے۔ ملٹری علاقہ کے درمیان کئی سالوں سے کام کو روک دیا گیا، اور نالہ کے اس کام کو روکنے کی وجہ سے sewerage کا پانی اور بارش کا پانی ٹولی چوکی آ کر شاہ حاتم تالاب کو جاتا ہے۔ خاص طور سے آرمی والوں سے بات کر کے اس پانی کو divert کرنا چاہئے۔ اور دوسری بات شاہ حاتم تالاب جو ٹولی چوکی اور گولکنڈہ کے قریب ہے، وہ تالاب تقریباً 40-45 ایکڑ پر ہے۔ اس کی وجہ سے شاہ حاتم تالاب میں 78 کلومیٹر تک polluted water آرہا ہے، جو ground level میں sewerage کا پانی ہے، اس میں گندگی آنے سے پورا خراب ہو چکا ہے۔ اس شاہ حاتم تالاب کو بھی develop کیا جانا چاہئے۔ اسی طرح سے لنگر ہاؤز میں ایک لنگر ہاؤز ٹینک ہے، وہاں پر بھی آپ جا کر دیکھئے۔ میں نے پہلے بھی بلدیہ کے عہدیداروں کو بتایا تھا کہ وہاں پر خنزیر ہیں، اس کو بھی develop کرنے کی ضرورت ہے۔ اسی طرح سے گولکنڈہ کے اندر ایک کٹورا ہاؤز ہے۔ اس کو بھی develop کرنے کی ضرورت ہے۔ اسپیکر صاحب! سب سے اہم بات یہ ہے کہ GHMC کے اندر Assistant Engineers and Executive Engineers کی سخت ضرورت ہے۔ میرے پاس کئی دنوں سے نہ AEs ہیں اور نہ EEs ہیں، کئی مہینوں سے کام رکا ہوا ہے۔ اس پر توجہ دینا چاہئے۔ اسی طرح سے خاص طور سے میں نے آپ کو جو بتایا کہ بکاپور نالہ کے تعلق سے آپ کو سوچنا چاہئے جہاں حالیہ بارش میں عوام کو تکالیف کا سامنا کرنا پڑا، وہاں returning wall کا بھی کام رکا ہوا ہے اور ایک دو جگہ پر returning wall بھی گر چکی ہے جس کی وجہ سے ٹولی چوکی، احمد نگر وغیرہ میں قبرستانوں میں sewerage اور نالوں کا پانی آرہا ہے۔ میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہ رہا ہوں۔

10.40 ఉ. **డా. కె లక్ష్మణ్**:– అధ్యక్షా, చిన్న పాటి వర్షం వస్తేనే హైదరాబాదు ప్రాంతం అంతా మోకాలు లోతు నీళ్లు మునిగిపోయే పరిస్థితులు ఏర్పడడం వలన ట్రాఫిక్ సమస్య ఏర్పడడంతోబాటు, లోతట్టు ప్రాంతాల్లోకి నీళ్లు వచ్చి ఇళ్లు మునిగిపోవడం అనేది పరిపాటిగా మారిపోయింది. శాశ్వత పరిష్కారం కోసం మంత్రి గారు దీర్ఘకాలిక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. అంతేగాక డి–సిల్టేషన్ విషయంలో వర్షాకాలానికి ముందు మాత్రమే కాకుండా సంవత్సరం తరబడి చర్యలు తీసుకుంటామని మంత్రి గారు చెప్పడం జరిగింది. ఈ విషయంలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. దీనికి ఒక బాధ్యత, పారదర్శకత లేకపోవడం వలన కమీషనర్ గారే సిబ్బందిపై కేసులు పెట్టే పరిస్థితి వచ్చింది. కాబట్టి, దీని మీద ఒక అజమాయిషీలేకుండా ఎన్ని చెప్పినా, ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా ప్రయోజనం లేదు. వర్షా కాలంలో నీరు నిలిచిపోవడమే కాకుండా, బాలానగర్ ఇండస్ట్రియల్ ఏరియా నుండి వచ్చే విషపూరితమైన జలాలు గతంలో హుస్సేన్ సాగర్‌లోకి వచ్చి చేరేవి. హుస్సేన్ సాగర్‌లోని ఉన్న మురికి నీళ్లను తొలగించి కొబ్బరి నీళ్లతో నింపుతామని చెప్పి, పైప్ లైన్ల ద్వారా డైవర్ట్ చేసి నేరుగా నా ముషీరాబాదు నియోజకవర్గం దిశగా వదలడం వలన దాదాపు 18 బస్తీల పేద ప్రజలు జబ్బు పడుతూ ఉన్నారు. ఉదయం లేచిన దగ్గర నుండి విషపూరితమైన వాసనను పీల్చడం వలన ఆ ప్రజలు జబ్బుల పాలు అవుతున్నారు. ఈ విషయమై ఎన్నో సార్లు కమీషనర్ గారిని అక్కడికి తీసుకెళ్లి చూపించినా ప్రయోజనం లేదు. అంతకు ముందు గౌరవ ముఖ్యమంత్రి గారు జీ.ఓ.నెంబరు 205 ద్వారా ఒక కమిటి వేసి, నన్ను కూడా తీసుకెళ్లి మీటింగ్ జరిపిన తరువాత ఇంత వరకు ఆ కమిటి జరిగిన దాఖలాలు లేవు. అసలు ఆ కమిటి ఎగ్జిస్టెన్స్‌లో ఉందా? ఉన్నట్లైతే, ఆ కమిటీలో ఉన్నత అధికారులను, ఎమ్.ఎల్.ఎ.లను పొందుపరచారు. కాబట్టి, 2, 3 నెలలకు ఒకసారి కమిటీని నిర్వహిస్తే బాగుండేది. మారియట్‌హోటల్ ప్రక్కన ఉన్న నాలా వలన ప్రజలందరూ చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి, వీలైతే మంత్రి గారు స్వయంగా వచ్చి సందర్శిస్తే బాగుంటుంది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, జి.హెచ్.ఎమ్.సి., వాటర్ వర్క్స్, ఇరిగేషన్ అధికారుల మధ్య సమన్వయ లోపంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. హైదరాబాదులో ఉన్న సివరేజ్ ఔట్‌లెట్స్‌లో ఇ.మెయిన్, ఎస్.మెయిన్ అని ఉన్నాయి. ఎస్.మెయిన్ పనులు అక్కడక్కడ ఆగిపోవడం వలన ఇబ్బంది ఏర్పడింది. గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ వారు అపార్ట్‌మెంట్లకు, మల్టీ స్టోర్డు కాంప్లెక్సెస్‌కు అనుమతులు ఇచ్చేటప్పుడు, వాటికి ఔట్‌లెట్స్ ఉన్నాయా లేదా అనే విషయం చూడడం లేదు. అపార్ట్‌మెంట్లకు సంబంధించిన డ్రైనేజి ఔట్‌లెట్స్ అంతా నాలాల్లో కలిపేస్తున్నారు. ఇంత కంటే అన్యాయం మరొకటి ఉంటుందా? బిల్డింగ్ కట్టిన తరువాత మీరు ఎన్.ఓ.సి. ఇస్తున్నారు. ఏమంటే స్లోప్ మెయింటెయిన్ అవ్వక విధి లేని పరిస్థితుల్లో నాలాలో కలుపుతున్నామని అంటున్నారు. ఈ మధ్య కాలంలో కమీషనర్ గారు మా ప్రాంతానికి వచ్చినప్పుడు ఫిష్ మార్కెట్‌కు స్లోప్ మెయింటెనెన్స్ లేదనే విషయం చూశారు. అసలు ఔట్‌లెట్స్‌కి అవకాశం ఉందా లేదా అనే విషయం చూడాలని నేను అంటున్నాను. పెద్ద పెద్ద అంతస్తులు గల అపార్ట్‌మెంట్ల యొక్క డ్రైనేజిని నాలాలో కలిపేస్తున్నారు.

(టి.ఆర్.ఎస్. పార్టీ తరపు నుండి అంతరాయం)

ఇండస్ట్రియల్స్‌తో లావాదేవీలు మీరు చేసుకుంటున్నారని తెలుసు. పరిశ్రమల వారంతా పొల్యూషన్‌ను బయటకు వదులుతుంటే మీరు ఎందుకు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. అటువంటి వారి మీద చర్యలు తీసుకోకుండా వదిలేయడం వలన పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

(టి.ఆర్.ఎస్. పార్టీ తరపు నుండి అంతరాయం)

(మైక్ కట్ చేయబడింది.)

**మిస్టర్ స్పీకర్ :–** లక్ష్మణ్ గారూ, దయ చేసి మీరు కూర్చోండి. బి.ఎ.సి. మీటింగ్ జరిగిన ప్రతి సారి మీరు మాట్లాడుతున్న క్రమంలో "స్పీకర్ గారు క్వశ్చన్ అవర్ విషయంలో చాలా లిబరల్‌గా ఉంటారు, మినిమమ్ బిజినెస్ నడవడం లేదు, ఖచ్చితంగా నడిపి తీరాలి" అని అన్నారు. అనేకసందర్భాల్లో మీరు రిపీటెడ్ గా స్పీకర్ గారిని, డిప్యూటి స్పీకర్ గారిని ఉద్దేశించి చెప్పిన మాటలు ఏమిటంటే, క్వశ్చన్ అవర్ లో సరిగా బిజినెస్ జరగకపోతే మిగిలిన సభ్యులకు మాట్లాడే అవకాశం రాకపోవడం వలన వారు ఇబ్బంది పడుతున్నారు అని రిపీటెడ్‌గా చెప్పారు. ఇంకా ఇప్పుడు రెండవ ప్రశ్న నడుస్తోంది. మంత్రి గారు రిప్లై కూడా ఇవ్వాలి. ఇంకా ఐదు మంది సభ్యులు మాట్లాడేందుకు చేతులు లేపుతున్నారు. మీరందరూ సహకరిస్తేనే నేను సభను సజావుగా నడపగలను. దయచేసి ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని మాట్లాడితే బాగుంటుంది.

**డా. కె లక్ష్మణ్ :–** కోటి మంది జనాభా కలిగిన హైదరాబాదు నగరంలో కనీస అవసరాలు లేకుండా పన్నులు కట్టే ప్రజలు ఎంత ఇబ్బంది పడుతున్నారనే విషయం ఒకసారి గమనించాలి. అరుంధతి నగర్, సంజయ్ నగర్ వంటి ప్రాంతాల్లో విషవాయువు నిండిపోవడం వలన అక్కడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అక్కడ ఆగిపోయిన రిటెయినింగ్ వాల్స్‌ను ఎందుకు కట్టడం లేదు. పార్లమెంటు బృందం వచ్చినప్పుడు వాళ్లకు ఇదంతా చూపించాము. కానీ, ఇంత వరకు యాక్షన్ తీసుకోలేదు. మళ్లీ 205 జీ.ఓ ప్రకారం ఏమైనా చర్యలు తీసుకుంటారా లేదా అనే విషయాన్ని స్పష్టం చేయాలి. ఎమ్.ఎల్.ఏ.లతో మీటింగ్ ఏర్పాటు చేస్తామని మంత్రి గారు గత సమావేశంలో చెప్పారు. ఇంత వరకూ సిటీ ఎమ్.ఎల్.ఏలతో మీటింగ్ జరపలేదు. కనీసం ప్రస్తుత సమావేశాల్లోనైనా మంత్రి గారు చొరవ తీసుకుని ఎమ్.ఎల్.ఏ.ల మీటింగ్ ఏర్పాటు చేసి హైదరాబాదు ప్రజల సమస్యల మీద చర్చ జరపాలని కోరుతున్నాను.

**శ్రీ కె.పి.వివేకానంద్ (కుత్బుల్లాపూర్):–** అధ్యక్షా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రధానంగా జీడిమెట్ల పరిశ్రమలకు కెమికల్ స్ట్రామ్ వాటర్ డ్రైనేజీకి సుమారు 20కోట్ల రూపాయల అవసరం ఉంటే, మంత్రి గారు చొరవ తీసుకుని 9కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. కానీ, మరో 14 కోట్ల రూపాయల అవసరం ఉన్నందున వాటిని కూడా మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నాను. వర్షాలు పడినప్పుడు కెమికల్స్‌తో కూడిన డ్రైనేజి వాటర్ కాలనీల్లోకి వచ్చేస్తోంది. 14 కోట్ల రూపాయలు మంజూరు చేసి జి.హెచ్.ఎమ్.సి. వారికి కూడా ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను. హెచ్.ఎమ్.టి. పైన, క్రింద కూడా స్ట్రామ్ వాటర్ డ్రైనేజి పూర్తి అయ్యింది. జి.హెచ్.ఎమ్.సి . స్థలంలో స్ట్రామ్ వాటర్ డ్రైనేజి నీరంతా వచ్చి కాలనీల్లో చేరడం వలన ప్రక్క కాలనీలకు కూడా ఇబ్బంది ఏర్పడుతోంది. అంగడ్‌పేట్ దగ్గర కోల్ అనే కాలువ ఉంది. ఆ నాలా కూడా ఆక్రమణలకు గురై వర్షపు నీరంతా కాలనీల్లోకి వచ్చేస్తోంది. కుత్బుల్లాపూర్ 131 డివిజన్, వెంకటేశ్వర్ నగర్ వైపుగా మరో కెమికల్ నాలా వస్తుంది. ఆ నాలా నీరు కూడా వచ్చి కాలనీలన్నీ మునిగిపోతున్నాయి.మల్కాజ్‌గిరి పార్లమెంటు ఎమ్.ఎల్.ఏ.లందరినీ పిలిచి మీటింగ్ ఏర్పాటు చేసి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. డీసిల్టింగ్ రెగ్యులర్ అవుతుంది. కానీ, నిధులు మాత్రం సౌత్ జోన్‌కి, సెంట్రల్ జోన్‌కి ఇస్తున్నారు. నార్త్ జోన్ మొత్తం పెరిఫెరల్ ఏరియా. ఇళ్లు, తదనుగుణంగా కాలనీలు పెరుగుతున్నాయి. కాబట్టి, మాకు నిధులు ఎక్కువ ఇవ్వాలి. కానీ, తక్కువ నిధులను మంజూరు చేస్తున్నారు. కాబట్టి, సరిపడే నిధులు మంజూరు చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్:–** అధ్యక్షా, నాచారం నాలాకు సంబంధించిన పనులు మొదలు పెడతామని రెండు వర్షాకాలాల నుండి అంటున్నారు. ఇంత వరకు ఆ పనులు మొదలు కాలేదు. కాబట్టి, ఆ పనులు ఎప్పుడు మొదలు పెడతారనే విషయం చెప్పాలి. మాకు నాలుగు మేజర్ నాలాలు ఉన్నాయి. తమరు కూడా ప్రత్యక్షంగా చాలా సార్లు నాలాల వద్ద ఇరుక్కుపోయిన సందర్భాలు ఉన్నాయి. ఈ మధ్య కాలంలో ఛీఫ్ ఇంజనీర్ గారితో వెళ్లి మూడు ప్రధానమైన నాలాలను, చెరువులను చూశాము. నేను చెప్పిన 12 సూత్రాలు అధికారులు కనుక పాటిస్తే వచ్చే వర్షాకాలంలో నీళ్లు ..............

**మిస్టర్ స్పీకర్:–** మంత్రి గారూ, సభ్యులంతా వారి వారి నియోజక వర్గాలకు సంబంధించిన అంశాలతోబాటు నగరంలోని మొత్తం సమస్యలను గురించి మాట్లాడుతున్నారు. జి.హెచ్.ఎమ్.సి. పరిధిలో ఉన్న ఎమ్.ఎల్.ఏ.లందరితో సమావేశం ఏర్పాటు చేసుకుని మాట్లాడితే బాగుంటుంది.

10.50 ఉ. **శ్రీ కె.తారక రామారావు:–** అధ్యక్షా, మీ(స్పీకర్ గారిని ఉద్దేశించి) సూచనను ఆదేశంగా స్వీకరిస్తూ తప్పకుండా శాసన సభ సమావేశాలు ముగిసేలోపు సమావేశాన్ని ఏర్పాటు చేస్తాము. బి.జె.పి పార్టీ సభ్యులే ప్రశ్నలు అడిగారు, నేను సమాధానం చెబుతున్నప్పుడు రామచంద్రారెడ్డి గారు అడ్డుపడితే ఎలా?

(కొంతమంది బి.జె.పి పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:–** ఎమ్.ఎల్.ఏలను సభ జరుగుతున్న సందర్భంలోనే పిలిచి సమావేశాన్ని ఏర్పాటు చేస్తారని మంత్రి గారు హామీ ఇచ్చారు.

**శ్రీ కె.తారక రామారావు:–** రామచంద్రారెడ్డి గారు నేను ప్రశ్నకు సమాధానం చెప్పిన తరువాత ప్రశ్నలు ఏమైనా వుంటే అడగండి. గౌరవసభ్యులు కిషన్‌రెడ్డి గారు, లక్ష్మణ్ గారు, కౌసర్ మొయినుద్దీన్ గారు, జాఫర్ గారు, ప్రభాకర్ గారు, వివేక్ గారు మాట్లాడారు. ఈ చర్చను గమనిస్తే, ఇది ప్రశ్నోత్తరాల సమయమా, లఘుచర్చనా, లేక

శాసనసభ సమావేశాలో లేక జి.హెచ్.ఎమ్.సి కౌన్సిల్ సమావేశాలో నాకు అర్థం కావడం లేదు. అయినప్పటికీ, సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పే ప్రయత్నం చేస్తాను. గౌరవసభ్యులు కిషన్‌రెడ్డి గారు annual maintenance జరగడం లేదన్నారు. Annual maintenance of nalas విషయంలో, గతంలో ఎమ్.ఎల్.ఏల సమావేశంలో సూచించిన విషయాలకు ప్రభుత్వం బేషజాలకు పోకుండా, వాటిని అనుసరించి ఈ సంవత్సరం ప్రారంభించాము. గత సంవత్సరం 43లక్షల,61వేల క్యూబిక్ మీటర్ల సిల్ట్‌ని తీస్తే, ఈ సంవత్సరం 186శాతం ఎక్కువగా అంటే, దాదాపు 78లక్షల క్యూబిక్ మీటర్లసిల్ట్‌ని తీయడం జరిగింది. Annual maintenance of nalas పనుల గురించి కిషన్‌రెడ్డిగారు సూచించిన మేరకు పనుల్ని చేస్తున్నామని తెలియజేస్తున్నాను. ఈ విషయంలో 55.82శాతం పని జరిగింది, ఇంకా 45శాతం పని జరగాలి. గత సంవత్సరంతో ఈ సంవత్సరాన్ని పోలిస్తే దాదాపు 300శాతం పని ఎక్కువగా జరిగే అవకాశం వుందని తెలియజేస్తున్నాను. వీటితోపాటు చాలా సంస్కరణలు కూడా తీసుకువచ్చి వాటిలో జి.హెచ్.ఎమ్.సిలో annual maintenance of nalas ను ప్రవేశ పెట్టాము. సభ్యులు జాఫర్ హుస్సేన్ గారు మాట్లాడుతూ, డీసిల్టింగ్ పనుల్ని సంవత్సరానికి రెండుసార్లు చేయాలన్నారు. ఆ విధంగా కాకుండా annual maintenanceకి ఇచ్చాము. అదేవిధంగా మెకనైజేషన్ ను కూడా తీసుకువస్తున్నాము. అంటే, హైదరాబాద్‌లో వున్న చిన్న చిన్న నాలాలు వుండి ఇబ్బందులు వున్న వద్ద Hyderabad Metro Sewerage Board కానీ, జి.హెచ్.ఎమ్.సి, నీతిఆయోగ్ కూడా వేరే నగరాల్లో ఈ విధంగా పనుల్ని చేపట్టాలని రెకమెండ్ చేసింది. Mini airtech machines ను తెచ్చాము. వీటివల్ల manual scavenging కి అవకాశం లేకుండా చేస్తున్నాము. అదే పద్ధతిలో చిన్న నాలాల్లో పట్టేటటువంటి mini sewerage machines లను తెచ్చాము. ఈ విధానాలను మిగతా నగరాల్లో కూడా అనుసరించే విధంగా ప్రయోగాలు చేస్తున్నాము. తప్పకుండా డీసిల్టింగ్ విషయంలో పూడిక పెరిగిందనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

లక్ష్మణ్ గారు మాట్లాడుతూ, జి.హెచ్.ఎమ్.సి వారు కొంతమంది సిబ్బందిపై కేసులు పెట్టారని అన్నారు. ఈ విషయాలను ఏ ప్రతిపక్షం వారు కానీ, ఏ పత్రికల వారు కానీ మమ్మల్ని అడగలేదు. అయినప్పటికీ, నాలాల పూడికతీత సరిగా జరుగుతుందా లేదా అనే విషయాలపై ఇంటర్నల్ ఆడిట్‌ను ప్రభుత్వం చేసి 12మంది ఇంజనీర్లపై కేసులు పెట్టాము.అంటే,ఎంత నిష్పక్షపాతంగా, నిబద్ధతతో జి.హెచ్.ఎమ్.సి పని చేస్తున్నదో అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

(ట్రెజరీ బెంచీల నుంచి హర్షధ్వానాలు)

వీటితోపాటు సభ్యులు ప్రధానమైన సమస్య గురించి ప్రస్తావించారు. రాంకీ అనే సంస్థకు 2007–08 సంవత్సరంలో ఇచ్చిన కాంట్రాక్టును బట్టి చెత్తను వారు తరలిస్తున్నారు. కాని నాలాల నుంచి తీసిన పూడికను తరలించే mechanism లేనందున, నాలాల నుంచి తీసిన పూడిక పక్కకి వేస్తున్నందున, అది మరల నాలాల్లోకి పడుతున్నది. కనుక ఈ పూడికను జవహర్‌నగర్ దాకా తరలించాలంటే కోట్ల రూపాయలు కావాలి, అదేవిధంగా మాములు చెత్తను, దానిని పోల్చలేము. కనుక ఈ విషయంపై ఢిల్లీకి అధికారుల బృందం వెళ్లి వచ్చింది. ఈ సమస్యను వారు ఏ విధంగా పరిష్కరిస్తున్నారో అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తున్నాము. అదేవిధంగా ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సుసోడియా గారు గంటలో ఇక్కడికి రాబోతున్నారు. ఈ విషయంలో ఆయనతో కూడా ఒక సమావేశం ఏర్పాటు చేసుకుని, ఏ విధమైన చర్యలు అనుసరిస్తున్నారనే అంశాలను పరిశీలిస్తున్నాము.

సభ్యులు జాఫర్ గారు మాట్లాడుతూ, సిల్ట్‌ను తరలిస్తున్న కాంట్రాక్టర్లు ఎక్కువ పనుల్ని తీసుకోవడం వల్ల పనుల్ని సరిగా చేయలేక పోతున్నారని అన్నారు. కనుక కొన్ని నిబంధనల్ని సవరించాము. వాటిలో 4ఏ–బి నిబంధనలో, కాంట్రాక్టరు మల్టిపుల్ పనుల్ని తీసుకుంటే, శ్రద్ధగా పనుల్ని చేసే పరిస్థితులు లేవు, కనుక 2ఏ–బిని పెట్టి కాంట్రాక్టరుకు ఇన్ని పనుల సంఖ్య కంటే ఎక్కువ పనుల్ని తీసుకోకుండా నిబంధనలు సవరించాము. నాలాలాల ఎన్‌క్రోచ్‌మెంట్ విషయంలో ఎమ్.ఐ.ఎమ్ పార్టీని అభినందిస్తున్నాను. ఎందుకంటే, హైదరాబాద్ నగరం ఈ సంవత్సరం వర్షాల వల్ల అతలాకుతలమైన సంగతి అందరికీ తెలుసు. ఈ విధంగా హైదరాబాద్ నగరమే కాకుండా, బెంగుళూరు, చెన్నై, ముంబై, వంటి బి.జె.పి, కాంగ్రెస్ పాలిత ప్రాంతాలు వున్నాయి. నగరాలన్నిటిలో సమస్య వుంది, కేవలం హైదరాబాద్‌లోనే సమస్య లేదనే విషయాలను సభ్యులు గుర్తించాలని కోరుతున్నాను. ఎమ్.ఐ.ఎమ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పాతబస్తీలో ఎక్కువ నీరు రహదారులపైకి రాలేదు. ఎందుకంటే, మురికి నాలాల విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అక్కడ ప్రజలను దృష్టిలో వుంచుకుని పనుల్ని చేసినందున, రహదారులపై ఎక్కువ నీరు నిలబడలేదనే విషయాలను గుర్తుంచుకోవాలని కోరుతున్నాను.

సభ్యులు జాఫర్ హుస్సేన్ గారు ఫిరంగి నాలా గురించి, మురికి నాలాల పనులను పూర్తి చేయమన్నారు. ఇప్పటి వరకు జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్.లో పనులు 75శాతం పూర్తయ్యాయి, మిగిలిన 25శాతం పనుల్ని తప్పకుండా పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను. నాలాలపై వచ్చిన ఎన్‌క్రోచ్‌మెంట్స్ విషయంలో structure compensation తోపాటు, land compensation కూడా ఇవ్వాలని కోరారు. ఇదివరకు structure

compensation ని అయాచితంగా ఇచ్చేవారు, తప్ప చట్టబద్ధంగా ఇచ్చేవారు కాదు. కాని ఇప్పుడు చట్టాన్ని మార్చి, ప్రభుత్వం నుంచి ఒక ఆర్డరును తీశాము. ఎందుకుంటే, నాలాలపై నివశించడానికి ఎవరూ ఇష్టపడరు. విధిలేక నివశిస్తారే తప్ప ఎవరు కూడా మురికి నీటి పక్కన నివశించాలని కోరుకోరు. కనుక అత్యంత పేదవారు నివసించే ఈ ప్రాంతాల్లో పట్టా వున్నా లేకపోయినా structure compensation ని ఇస్తున్నాము. ఒకవేళ పట్టా వుంటే ల్యాండ్‌కి కూడా కాంపెన్సేషన్ ను ఇస్తున్నాము. అదేవిధంగా రెండు పడక గదుల ఇళ్లను ఇచ్చే విషయంలో కూడా వారికి వెసులుబాటు కల్పించే అవకాశం వుంది. కనుక ఈ విషయంలో ఆ రకంగా ముందుకు పోతున్నామని విజ్ఞప్తి చేస్తున్నాను.

సభ్యులు కిర్లోస్కర్ కమిటీ గురించి ప్రస్థావించారు ఈ కమిటీ ఇచ్చిన విషయాలు కొంత ప్రాక్టికల్‌గా లేవు. ఎందుకంటే, ఈ కమిటీ ఇచ్చిన విషయాలను యథాతథంగా అమలు చేయాలంటే, రూ.12 వేల కోట్లు కావాలి, హైదరాబాద్‌లో 28 వేల నిర్మాణాలను కూల్చాలి, ఈ విధంగా కూల్చడం ఎవరివల్ల కూడా కాదు. 9 మీటర్ల బఫర్‌జోన్‌తో, ఇంతపెద్ద కాంక్రీట్ జంగిలైన హైదరాబాద్‌లో అమలు చేసే అవకాశం వుందా అనే విషయాలపై సభ్యులందరూ ఆలోచించాలని కోరుతున్నాను. ఎక్కడెక్కడైతే బాటిల్‌నెక్స్ వున్నయోమో వాటిని నిబద్ధతతో వెయ్యి నిర్మాణాలను టార్గెట్ చేసుకుని, 300–400 వరకు కూలగొట్టాము, మిగిలిన వాటికోసం రూ.230 కోట్లు మంజూరు చేసుకుని, బాటిల్‌నెక్స్‌ని తీసివేసి, వచ్చే మాన్‌సూన్ నాటికి ఇప్పటి పరిస్థితులు లేకుండా వుండే విధంగా చేస్తామని తెలియజేస్తున్నాను.

సభ్యులు కిషన్‌రెడ్డి గారు మాట్లాడుతూ, నాలాల disilting వివరాలను ఇవ్వమని కోరారు. ఇప్పుడే వాటిని సభకు అందజేశాను. గతంలో కంటే, ఈసంవత్సరం 186 శాతం పనులు ఎక్కువ అయ్యాయి. ఈ విషయాలను వారికి లిఖితపూర్వకంగా ఇవ్వడానికి నాకు అభ్యంతరం లేదు. మెట్రో పిల్లర్ల క్రింద అడ్డంగా గోడను కడుతున్నందున వర్షం పడ్డప్పుడు నీరు ఎక్కడికివెళ్లేందుకు ఆస్కారం లేదని అన్నారు. హైదరాబాద్‌లో 9వేల కిలోమీటర్ల రహదారి వుంటే, 1,221కిలోమీటర్ల storm water drain మాత్రమే వుంది. మెట్రో పిల్లర్ల క్రింద మీడియన్ గోడను నిర్మిస్తున్నందున ఈ మధ్య ఇబ్బందులు వచ్చాయి. కనుక కొన్నిచోట్ల ఆ గోడను కూలగొట్టారని చెప్పిన మాట వాస్తవం. కనుక మీడియన్ కట్టిన వద్ద అక్కడక్కడ నీరు పోయే విధంగా రంధ్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలియజేస్తున్నాను.

సభ్యులు మాట్లాడుతూ, సిటీ సమావేశాలు పెట్టలేదన్నారు. ఒకసారి సిటీ మీటింగ్‌ను ఏర్పాటు చేసినప్పుడు 24మంది ఎమ్.ఎల్.ఏలు వచ్చినందున, మిని అసెంబ్లీ మీటింగ్‌లా అయిపోయింది. కనుక పార్లమెంట్ల నియోజకవర్గాల వారిగా మీటింగ్‌లను ప్రారంభించి, మల్కాజ్‌గిరి పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన మీటింగ్ పూర్తి చేశాము. తప్పకుండా హైదరాబాద్, సికింద్రాబాద్, చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గాల మీటింగ్‌లను తొందరలోనే పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను. అందరూ ఎమ్.ఎల్.ఏలు, మంత్రులు మీటింగ్‌కు హాజరౌతున్నందున విషయాలపై స్పష్టత రావడం లేదు, అదేవిధంగా సమస్యలు చెప్పుకునే అవకాశం రావడం లేదనే ఉద్దేశంతో పార్లమెంటరీ నియోజకవర్గాల వారిగా మీటింగ్‌లను ఏర్పాటు చేస్తున్నాము.

సభ్యులు కిషన్‌రెడ్డి గారు చాలా అన్యాయంగా water supply board ని,water transport corporation అని మాట్లాడారు. నీటి సరఫరా బ్రహ్మాండంగా మెరుగైన తరువాత, హైదరాబాద్‌కి ఈరోజు 430 ఎమ్.జి.డి.ల నీరు వస్తున్నప్పుడు, హైదరాబాద్ ప్రాంతంలో జలమండళ్ల ముందు ధర్నాలు చేయని పరిస్థితులు వచ్చిన తరువాత water transport corporation అని మాట్లాడడం అన్యాయం, కనుక ఈ మాటను కిషన్‌రెడ్డి గారు ఉపసంహరించుకుంటారని అనుకుంటున్నాను.

సభ్యులు కౌసర్ మొయినుద్దీన్ గారు తెలిపిన బల్కాపూర్ నాలాలో పెండింగ్‌లో వున్న 30 శాతం పనులను తప్పకుండా పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను. కటోరా హౌస్ గురించి ప్రస్తావించారు, దీనిని గౌరవ ఎమ్.పి గారు, నేను వ్యక్తిగతంగా పర్యటించాము, తప్పకుండా ఆ పనుల్ని కూడా పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను. సిబ్బంది కొరత గురించి ప్రస్తావించారు. ఈ విషయంలో డివిజన్‌కి ఒక అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ని కేవలం రహదారుల మరమ్మత్తుల కోసం 400 మంది ఇంజనీర్లను అదనంగా నియమించుకున్నాము. వారందరూ ఈ వారంలోపు జి.హెచ్.ఎమ్.సిలో పనులను ప్రారంభించబోతున్నారు.

11.00 ఉ.

400 మంది ఇంజనీర్లను తీసుకున్నాము. ఎక్కడ కూడా ఇంజనీర్ల కొరత లేదు. లక్ష్మణ్ గారు, హుస్సేన్ సాగర్ ఓవర్ ఫ్లో గురించి, కెమికల్ నాలా గురించి ప్రస్తావించారు. జనరల్‌గా ఇండస్ట్రీస్ మినిస్టర్, ఇండస్ట్రీలు రావాలని కోరుకుంటారు. కానీ నేను, మంత్రి జోగురామన్న గారు టిఎస్‌పిసిబి ఆఫీసులో కెమికల్ ఇండస్ట్రీస్‌కు సంబంధించిన 300 నుండి సిఇఓలతో సమావేశం ఏర్పాటు చేశాము. 13 కెమికల్ కంపెనీలు నేరుగా నాలాలోకి కాలుష్యాన్ని వదులుతుంటే, వాటిని మూసివేయించాము. Industry not at the cost of Environment. This Government does not believe in Industry at the cost of Environment. We are against pollution and we will stand by that అని లక్ష్మణ్ గారికి తెలియజేస్తున్నాను. కెమికల్ నాలాకు సంబంధించి ఇంకా కొన్ని

నిధులు కావాలని వివేక్‌గారు అడిగారు. తప్పకుండా మిగతా రూ.14 కోట్లు మంజూరు చేయిస్తాను. హుస్సేన్‌సాగర్ క్రింద ఉన్న ఆశోక్ నగర్ నాలాలకు, విజిట్‌కు రమ్మని లక్ష్మణ్‌గారు అడిగారు. నేను సమయం తీసుకొని తప్పకుండా విజిట్‌కి వస్తానని తెలియజేస్తున్నాను. వివేక్‌గారు హెచ్.ఎమ్.టి. ఏరియాలో ఒక స్టార్మ్ వాటర్ డ్రైనేజీ కావాలని అడిగారు. ప్రభాకర్‌గారు నాచారం నాలా గురించి అడిగారు. నాచారం నాలాకు ఒక కోటి యాభై లక్షలతో నిధులు మంజూరు చేయడం జరిగింది. 14.09.2017నాడు, టెండర్లు పిలిచాము. 18.10.17 నాడు అర్ అండ్ బి ద్వారా ఎగ్జిక్యూట్ అవుతుంది. తుమ్మల నాగేశ్వరరావుగారి ఆధ్వర్యంలో టెండర్లు పిలవడం జరిగింది. పని కూడా ప్రారంభించడానికి రెడీగా ఉన్నారు. తుమ్మల గారు టైమ్ తీసుకొని వెంటనే ఆ పనిని ప్రారంభిస్తారు.

### వరంగల్‌లో ఫాతిమానగర్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి

ప్రశ్న నెం.134 (2965)

శ్రీ దాస్యం వినయ్‌భాస్కర్ , శ్రీమతి కొండాసురేఖ (వరంగల్–వెస్ట్), శ్రీ ఆరూరి రమేష్ (వర్ధన్నపేట) :– గౌరవనీయులైన రోడ్లు, భవనాలు శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) వరంగల్ నగరంలో హన్మకొండ–ఖాజీపేట మధ్యలో ట్రాఫిక్ రద్దీ నుండి బయటపడటానికి 163 నెంబరు జాతీయ రహదారిపై ఫాతిమానగర్ వద్ద రెండవ ఆర్.ఓ.బి.నిర్మించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, అట్టి బ్రిడ్జి నిర్మాణం కోసం ఖర్చు చేయవలసిన నిధుల పరిమాణం ఎంత;

(ఇ) ఎప్పటిలోగా సదరు పనులను పూర్తి చేస్తారు?

**రోడ్లు, భవనాలు శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వర రావు):–** (అ) అవునండీ.

(ఆ) వరంగల్ జిల్లాలో 133/4కి.మీ. నుండి 134/2 కి.మీ. వరకు 163 నెంబరు గల జాతీయ రహదారిపై, ఖాజీపేట బల్లర్షా సెక్షన్‌లో 365/31–33 రైల్వే కి.మీ.వరకు హన్మకొండ–ఖాజీపేట మధ్య 2వ ఆర్‌ఓబిని నిర్మించే నిమిత్తం రూ.78.00కోట్ల మొత్తానికి పరిపాలక ఆమోదాన్ని ఇవ్వడమయింది.

(ఇ) 2019, జూన్ నాటికి పని పూర్తవుతుందని ఆశించడమయింది.

**శ్రీ దాస్యం వినయ్ భాస్కర్:–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారు వరంగల్ నగర అభివృద్ధి పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టి, బడ్జెట్ నుంచి మూడు వందల కోట్ల రూపాయలు వెచ్చించిన విషయం మనందరికి తెలుసు. వరంగల్ నగర ప్రజల తరఫున వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఉద్యమ సమయంలో వరంగల్ ప్రజలందరూ తెలంగాణ రాష్ట్రం కోసం అనేక ఉద్యమాలు చేసిన విషయం మీ అందరికి తెలుసు. వరంగల్ నగరం ట్రైసిటీస్‌గా పిలువబడుతుంది. ఖాజీపేట్, హన్మకొండ, వరంగల్,హైదరాబాద్ జనానికి, ఖాజీపేట్ ముఖద్వారంగా ఉంటుంది. 40 ఏళ్ల క్రితం ఈ ముఖ ద్వారంలో బాటిల్ నెక్ లాగ ఆర్.ఓ.బి. నిర్మాణం చేయబడింది. గత సమైక్య రాష్ట్రంలో నేను శాసనసభ్యునిగా ఉన్నప్పుడు అక్కడున్న పరిస్థితులు, ప్రజల ఇబ్బందులను, అక్కడున్న రద్దీ విషయం గతంలో ఉన్న ముఖ్యమంత్రుల దృష్టికి తీసుకొని రావడం జరిగింది. వాళ్లు ఈ విషయంపై ఏనాడు స్పందించలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారు వందరోజుల పాలన ముగించుకొని వచ్చిన సందర్భంలో నేను, అప్పుడున్న పార్లమెంట్ సభ్యులు, గౌరవ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి గారు వెళ్లి విన్నవించగానే వారు తప్పకుండా చేస్తానని చెప్పి దీనికి రూ.78కోట్లు మంజూరు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి, సంబంధిత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. రాష్ట్ర, కేంద్రప్రభుత్వాల నుంచి అనుమతులు తెచ్చిన ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ పనులు వేగవంతం కావాలి, త్వరితగతిన అన్ని డిపిఆర్‌లు రెడీ చేయాలని 15,20 రోజుల క్రితం గౌరవ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి గారు రైల్వే జిఎంతో సంప్రదింపులు జరిపి, వాటితోపాటు నేషనల్ హైవే అధికారులతో అర్ అండ్ బి అధికారులతో క్షేత్ర స్థాయిలో పర్యటించి, రైల్వే స్థలంతోపాటు అక్కడ కొన్ని ప్రైవేటు స్థలాలు ఎన్ని ఉన్నాయి, అవి క్రిస్టియన్ స్థలాలు, అక్కడున్న వాళ్లతో చర్చించి ఒక అవగాహనకు రావడం జరిగింది. ఈ సందర్భంగా సహకరించిన సెయింట్ జాన్సన్ యాజమాన్యాలకు, ఫాతిమా చర్చి యాజమాన్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సమీక్షసమావేశం తర్వాత ఇటు రైల్వే అధికారులు నేషనల్ హైవే అధికారులు, అర్ అండ్ బి అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తామని చెప్పారు. ఇంత వరకు రాలేదు. ఎప్పటి వరకు అనుమతులు వస్తాయి. ఆ పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు. ఎప్పటి వరకు ఆ పనులు పూర్తి అవుతాయని మీ ద్వారా మంత్రిగారిని విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:–** అధ్యక్షా, వినయ్‌గారు చెప్పినట్లుగా, గౌరవ ఉపముఖ్యమంత్రిగారి పట్టుదలతో, ముఖ్యమంత్రిగారు గత నెల శంకుస్థాపన చేశారు. ఇది బాటిల్‌నెక్‌లాగా ఉన్నది. ఇంతకు ముందు టూ లైన్ రోడ్డు ఉండేది. అటు ఇటు 4లైన్ రహదారి వచ్చింది కాబట్టి ఇబ్బంది అవుతున్నది. వరంగల్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రిగారు దీన్ని అతి త్వరగా నిర్మాణం చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఒకనెలలో ల్యాండ్

అక్విజిషన్, ఇతర పర్మిషన్లు తీసుకొని రావడానికి డిపార్ట్‌మెంట్‌పరంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇటీవల రైల్వే వాళ్లు వచ్చి చూసి వెళ్లారు. మిగతా డిపార్ట్‌మెంట్‌లు కూడా కో ఆర్డినేట్ చేసి, శ్రీహరిగారి ఆధ్వర్యంలో ఇటీవల సమావేశం జరిగింది. త్వరలోనే ఈ కార్యక్రమం పూర్తి చేసి టెండర్లు పిలవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

## శారీరక మరియు మానసిక వికలాంగుల సామాజిక అభ్యున్నతి

ప్రశ్న నెం.135 (3073)

డా.కె.లక్ష్మణ్, సర్వశ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్, జి.కిషన్‌రెడ్డి, చింతల రామచంద్రారెడ్డి:- గౌరవనీయులైన రోడ్లు, భవనాలు మరియు మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) దివ్యాంగులు చాలా వరకు ఆర్థికంగాను, సామాజికంగాను వెనుకబడిన తరగతులుగా వుండి, సమాజంలో వారు పేదరికంలో మగ్గుతున్న విషయం వాస్తవమేనా, అయితే వారి సంక్షేమం కోసం తీసుకున్న చర్యలేమిటి;

(ఆ) మానసిక వికలాంగులు సామాజిక బహిష్కరణను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా అయితే ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి సాధారణ ప్రజలలో అవగాహనను కల్పించడం కోసం తీసుకున్న చర్యలేమిటి;

(ఇ) అభివృద్ధి చెందిన దేశాలలో దివ్యాంగుల కోసం అమలు చేస్తున్న పథకాలను అధ్యయనం చేయడానికి సాంకేతిక బృందాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం పరిశీలిస్తున్న విషయం వాస్తవమేనా?

**రోడ్లు, భవనాలు మరియు మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):-** (అ) అవునండీ. దివ్యాంగుల సంక్షేమం కోసం అన్ని చర్యలను అనగా విద్య, ఉపాధి కల్పన, పునరావాసం, సాంఘీక భద్రతా సౌకర్యం కల్పించడం వంటి సముచితమైన చర్యలన్నింటిని ప్రభుత్వం తీసుకుంటున్నది.

(ఆ) లేదండీ.

(ఇ) అవునండీ. ప్రభుత్వం ఈ ప్రతిపాదనలను పరిశీలిస్తున్నది.

**డా.కె.లక్ష్మణ్:-** అధ్యక్షా, కేంద్రప్రభుత్వం, దివ్యాంగులను కేవలం పెన్షన్‌దారులుగా చూడకుండా, డిసెంబర్ 16, 2016వ సంవత్సరం, దివ్యాంగుల హక్కుల చట్టాన్ని పార్లమెంట్‌లో తీసుకొచ్చారు. చిన్నపాటి వైకల్యం ఉన్నా వాళ్లను దివ్యాంగులుగా గుర్తించడానికి 7 కేటగిరిల నుంచి 21 కేటగిరిలుగా పెంచడం జరిగింది. తద్వారా ఈ జనాభా రెట్టింపు కావడానికి ఆస్కారం ఉన్నది. దేశవ్యాప్తంగా ఏప్రిల్ 2017 నుంచి చట్టం అమలులోకి వచ్చింది. మన రాష్ట్రంలో దానికి అనుగుణంగా రూల్స్ ఫ్రేమ్ చేసి చట్టం తీసుకొని రావాల్సిన అవసరం ఉన్నది. మన రాష్ట్రంలో పది లక్షల నుంచి, ఇరవై అయిదు లక్షల వరకు దివ్యాంగులు పెరిగే అవకాశం ఉంది. చిన్నపాటి వైకల్యమైన, బోదకాలు ఉన్న వాళ్లను కూడా వికలాంగులుగా గుర్తించే సదుపాయం ఈ చట్టం ద్వారా కల్గుతుంది. మన ప్రభుత్వం దానికి సంబంధించిన చట్టం ఎప్పటిలోపు తీసుకొస్తుంది. దాదాపు 50 సంవత్సరాల వరకు దిక్కుచిగా ఉండి వాళ్లకు మేలు జరుగుతుంది. రాష్ట్రంలో దివ్యాంగుల శాఖను, మహిళా సంక్షేమ శాఖలో విలీనం చేయడం ద్వారా వాళ్ల ఉనికిని కోల్పోయారు. గతంలో మన రాష్ట్రంలో ప్రత్యేక శాఖ ఉండేది. ఏ కారణాల చేత మళ్లీ మహిళా శిశు సంక్షేమ శాఖలో విలీనం చేశారో తెలియదు. కానీ, వెంటనే ప్రత్యేకశాఖ ఏర్పాటు కోసం ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుంటుందో చెప్పాల్సిందిగా కోరుతున్నాను. దివ్యాంగులు, సకలాంగులను వివాహం చేసుకుంటే రూ. 50 వేలు ఇన్సెంటీవ్ ఇచ్చేవారు. గత రెండు సంవత్సరాల నుంచి ఆ ఇన్సెంటీవ్ అందడం లేదు.దివ్యాంగులు లక్ష రూపాయలు డిమాండ్ చేస్తున్నప్పుడు యాభై వేల రూపాయలు ఇవ్వకపోవడమనేది సమంజసం కాదు. ఎప్పటిలోపు ఆ బకాయిలు చెల్లిస్తారని మంత్రిగారిని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం 'స్వావలంబన్' అనే ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశ పెట్టింది. సంవత్సరానికి రూ. 3140 లు కడితే భార్య, భర్తతోపాటు ఇద్దరి పిల్లలకు పూర్తి ఆరోగ్య బీమా సదుపాయం కల్పిస్తున్నది. అందులో 90 శాతం కేంద్రప్రభుత్వం చెల్లిస్తుంది. పదిశాతం రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. దాదాపు 20 లక్షల కుటుంబాలకు దీని వలన మేలు జరుగుతుంది. ఆ విషయంలో ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో చెప్పాల్సిందిగా కోరుతున్నాను. 339 దివ్యాంగుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని ఎప్పటిలోపు భర్తీ చేస్తారని మంత్రిగారిని కోరుతున్నాను.

**11.10 ఉ.** దాని తోపాటు వినికిడి సమస్యకు సంబంధించి ఆడియాలజిస్ట్, స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజిస్ట్ డాక్టర్లున్నారు. వారి సేవలను ఉపయోగించుకోవడానికి తీసుకుంటున్నటువంటి చర్యలేమిటి? అదే రకంగా "సదరం" క్యాంప్‌లో భాగంగా ఈ వైకల్యాన్ని ఐడెంటిఫై చేయడానికి డాక్టర్లు, మొబైల్ సెంటర్స్‌ను ఏర్పాటు చేసినట్లయితే అందరికీ సదుపాయంగా ఉంటుంది. డిజెబిలిటీ సర్టిఫికేట్స్ లేని కారణంగా చాలా మంది బెనిఫిట్స్, ఇన్సెంటీవ్స్ పొందలేకపోతున్నారు. రాష్ట్రంలో వీరి జనాభా 20 లక్షలుంటే కేవలం నాలుగున్నర లక్షల మందే పెన్షన్స్ పొందుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఏ రకమైన చర్యలు తీసుకుంటుంది? అదే విధంగా వీరికి సంబంధించి ప్రత్యేక శాఖ ఏర్పాటుపై ప్రభుత్వ నిర్ణయం ఏమిటో తెలియజేయాలి.

**శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :-** అధ్యక్షా, అయిదు లక్షల మందికి ఆసరా పెన్షన్స్ ఇస్తున్నాము ఇది ఏ రాష్ట్రంలో కూడా

జరగనటువంటి ప్రక్రియ. రూ. 1500/- పెన్షన్ ఇవ్వడమే కాకుండా, ప్రీ మరియు పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్స్‌తోపాటు సబ్సిడీతో కూడిన స్వయం ఉపాధి పథకాలను వారికి అందిస్తున్నాము. మ్యారేజ్ ఇన్సెంటీవ్ గురించి అడిగారు. పెండింగ్‌లో ఉన్నటువంటి రూ. 10 కోట్లను రిలీజ్ చెయ్యడం జరిగింది. ఈ సంవత్సరం కూడా కొన్ని నిధులు రిలీజ్ చేస్తామని తెలియజేస్తున్నాను. వారి కోసం ఆశ్రమ, రెసిడెన్షియల్ స్కూల్స్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. ఉద్యోగాలకు సంబంధించి మూడు శాతం ఉన్న రిజర్వేషన్‌ను నాలుగు శాతానికి పెంచాలని ప్రయత్నం చేస్తున్నాము. అదే విధంగా బ్యాక్‌లాగ్ పోస్టులను ఫిలప్ చేయడానికి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలివ్వడం జరిగింది. ఈ సంవత్సరాంతానికి వాటిని ఫిలప్ చేస్తాము. సహాయక మరియు ఉపకరణాల పంపిణీని పెద్దఎత్తున చేపట్టాము. కంప్యూటర్ శిక్షణ, పోటీ పరీక్షలకు కోచింగ్ సౌకర్యం, దివ్యాంగులకు ప్రత్యేకమైన ఆటలపోటీలు, ఇంటర్మీడియేట్ మరియు ఎస్ఎస్‌సీ పరీక్షలకు ప్రత్యేక సదుపాయాలు, మినహాయింపులు అదే విధంగా భవిత సెంటర్స్‌కి సంబంధించిన అంశాలను పరిశీలిస్తున్నాము. లక్ష్మణ్ గారు చెప్పి నటువంటి కొత్త చట్టాన్ని మొన్ననే కేంద్రం తీసుకురావడం జరిగింది. వారికి ఆరోగ్య బీమా పథకం అమలు చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. ప్రత్యేక శాఖకు సంబంధించి ప్రభుత్వం తప్పక పరిశీలిస్తుంది.

## రుణ సహాయ పథకం క్రింద వడ్డీ మాఫీ

ప్రశ్న నెం. 137(2707)

శ్రీమతి డి.కె. అరుణ(గద్వాల్), సర్వశ్రీ తాటిపర్తి జీవన్‌రెడ్డి, చల్లా వంశీచంద్ రెడ్డి (కల్వకుర్తి), డా.జి. చిన్నారెడ్డి (వనపర్తి), సర్వశ్రీ ఎస్.ఏ. సంపత్ కుమార్ (అలంపూర్), తమ్మన్నగారి రాంమోహన్‌రెడ్డి (పరిగి) – గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రైతులకు రుణ మాఫీ నిమిత్తం వారి అకౌంట్లలో వడ్డీ మొత్తాన్ని ప్రభుత్వం జమ చేయలేదన్న విషయం వాస్తవమేనా;

(ఆ) వడ్డీ మరియు రుణ మొత్తాన్ని చెల్లించిన రైతులకు కొత్త రుణాలను మంజూరు చేయడం లేదన్న విషయం వాస్తవమేనా;

(ఇ) కేంద్రప్రభుత్వం విడుదల చేసిన ఇన్‌పుట్ సబ్సిడీని రైతుల ఖాతాలలో ఇప్పటివరకూ జమ చేయలేదన్న విషయం వాస్తవమేనా;

(ఈ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

**వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి):–** (అ) లేదండీ.

(ఆ) లేదండీ.

(ఇ) లేదండీ.

(ఈ) వర్తించదు.

**శ్రీమతి డి.కె. అరుణ :–** అధ్యక్షా, మంత్రి గారు అన్ని ప్రశ్నలకి లేదండీ, వర్తించదు అని చెప్పారు. రుణ మాఫీ పథకాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని తెలియజేస్తున్నాను. ఎన్నికలప్పుడు టీఆర్ఎస్ పార్టీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. రుణమాఫీని అమలు చేయకపోవడం వల్ల ఎవరికీ ఎలాంటి లబ్ది చేకూరలేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. దానికి సంబంధించి ఒక చిన్న ఎగ్జాంపుల్ చెబుతాను. కురువ లింగమ్మ భర్త పేరు లక్ష్మణ్ అధ్యక్షా. వీరు అలంపూర్ నియోజకవర్గం శాంతినగర్ గ్రామానికి చెందినవారు. వీళ్ల ఖాతా నంబరు, సర్వే నంబరు అన్నీ ఇస్తాను. 2012లో లక్ష రూపాయల రుణాన్ని తీసుకున్నారు. 2014 లో మొదటి విడత రుణ మాఫీ చేసేటప్పుడు చూస్తే, ఆ లక్ష రూపాయలకు వడ్డీ ఇరవై ఎనిమిది వేల రూపాయలు అయ్యింది. ఆ తరువాత మీరు ఇరవై అయిదు వేల రూపాయలు సబ్సిడీ ఇచ్చారు. తరువాత లక్షా మూడు వేల రూపాయలు అప్పు మిగిలింది. 2015 కి వచ్చేసరికి, మీరు ఇరవై అయిదు వేల రూపాయలు సబ్సిడీ ఇచ్చారు. మొత్తం అప్పు మీద తరువాత పధ్నాలుగు వేల రూపాయలు వడ్డీ అయ్యింది. ఎనిమిది వేల రూపాయలు తరువాత మీరు రైతుకిచ్చారు. మళ్లీ లక్ష రూపాయల అప్పు మిగిలింది. 2016 కి వచ్చేసరికి మూడవ విడత రుణ మాఫీకి వచ్చేసరికి, 13 వేల రూపాయల వడ్డీ అయ్యింది. అంటే మొత్తం లక్షా 13 వేల రూపాయలయ్యింది. అందులో సబ్సిడీ కింద 12 వేల రూపాయలు తీసివేశారు. మళ్లీ లక్ష రూపాయల అప్పు అలాగే ఉండిపోయింది. తరువాత లాస్ట్‌లో 12,500 వడ్డీ అయితే, దాన్ని మాఫీ చేశారు. ఇప్పటికీ లక్ష రూపాయలు అప్పు బ్యాంకులో అట్లాగే మిగిలిపోయింది. రైతుకు రుణ మాఫీ జరగలేదు. ఒకే దఫాలో రుణమాఫీ జరగకపోవడం వల్ల ఆ రైతుకు ఎలాంటి న్యాయం జరగలేదని, అతని అప్పు అలాగే మిగిలిపోయిందని చెబుతున్నాను. మొత్తం రూ. 67,500 వడ్డీ కింద పోయింది. మొన్న ముఖ్యమంత్రి గారు సభలో మాట్లాడుతూ వడ్డీ మొత్తం చెల్లించామని అన్నారు. ఒక్క రూపాయి కూడా రైతుకు చెల్లించలేదు. బ్యాంకుల ద్వారా రైతులకు ఇంకా వడ్డీ చేరలేదు. ఒక్క రూపాయి వడ్డీ కూడా ప్రభుత్వం రైతులకు చెల్లించలేదు. ఇన్‌పుట్ సబ్సిడీ విషయానికి వస్తే, 2015 లో కేంద్రం నుండి రూ. 711 కోట్లు వస్తే, కేవలం రెండు విడతలు మాత్రమే ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చారు. పూర్తి స్థాయిలో ఇన్‌పుట్ సబిసిడీ రిలీజ్ కాలేదు. అది వాస్తవమా కాదా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

**శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి :-** అధ్యక్షా, సోదరీమణి అరుణ గారు ఒక విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. టీఆర్ఎస్ పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో లక్ష రూపాయల లోపు ఇంక్లూడింగ్ వడ్డీ ఉన్నటువంటివారికి మాఫీ చేస్తామని అన్నారు. ఆ ప్రకారం 35 లక్షల

35 వేల మందికి రుణమాఫీ చేశాము. ఇది సభ్యులు గమనించాలి. సోదరీమణి చెప్పినటువంటి రైతుకు అప్పు మొత్తం లక్షా ఇరవై ఎనిమిది వేల రూపాయలు అయితే, ఇరవై ఎనిమిది వేల రూపాయలు ఆయనకిచ్చారు. అది ప్రభుత్వ బాధ్యత కాదు. లక్ష రూపాయల పైన ఉంది కాబట్టి ఆ ఇరవై ఎనిమిది వేల రూపాయలు కట్టుకొని లోన్ రెన్యువల్ చేసుకుంటే, ఆయనకు ఎలాంటి వడ్డీ పడదు. మేము ఇచ్చిన హామీ ప్రకారం, లక్ష రూపాయల లోపు లోన్ ఉంటే, నాలుగు సార్లు చెల్లిస్తాము. వారు చెప్పిన వివరాలు మా దగ్గర ఉన్నాయి. ఎవరైతే లోన్స్ రెన్యువల్ చేసుకొని ఫ్రెష్ చేసుకుంటారో వారికి, లక్ష రూపాయల వరకూ ఇరవై అయిదు వేల రూపాయల చొప్పున నాలుగు విడతల్లో జమ చేస్తాము. లక్ష రూపాయల పైన ఉన్నటువంటి వారు, మిగతా సొమ్ము వారు కట్టుకోవాలి.

11.20 ఉ. రాష్ట్రంలో మేము మాఫీ చేసిన అమౌంట్ రూ.16,124.38 కోట్లు. ఇందులో రైతులకు అసలు కింద చెల్లించిన అమౌంట్ రూ.13,414 కోట్లు. ఆగస్టు, 31 నాటికి దీనిపైన ఉన్న వడ్డీ రూ.2,710 కోట్లు అంటే ఆగస్టు, 31నాటికి అయిన వడ్డీతో కలుపుకొని రూ.16,124 కోట్లు అయింది. దానిని నాలుగు విడతలుగా చెల్లించాము. ఈ విడతలుగా చెల్లించిన దాంట్లో గౌరవ సభ్యురాలు చెప్పిన దాని గురించి వారు గమనించాలి. లక్ష రూపాయల రుణం లోపు ఉన్నవారికైతే నాలుగు విడతలుగా మాఫీ అయింది. పైన వడ్డీ మాత్రం సంబంధిత రైతులే కట్టుకోవాలి. ఇన్‌పుట్ సబ్సిడీకి సంబంధించి మేం రెండు విడతలుగా రూ.702 కోట్లు విడుదల చేయగా 21 లక్షల మంది రైతుల ఖాతాల్లో రుణమాఫీకి సంబంధించిన వడ్డీ మొత్తాన్ని జమ చేశాము. ఒక్క రూపాయి కూడా బకాయి లేదు.

MR.SPEAKER:- Question No.2864 Minister for B.C.Welfare.

## నాయీ బ్రాహ్మణులకు క్షౌరశాలలు

ప్రశ్న నెం. 138(2864)

**శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:–** గౌరవనీయులైన అడవులు మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) నాయీ బ్రాహ్మణుల కోసం 100 శాతం సబ్సిడీతో ఆధునిక సదుపాయాలతో సెలున్లను ఏర్పాటుచేసే ప్రతిపాదనలు ఏవైనా ఉన్నాయా;

(ఆ) అయితే, ఎప్పటిలోగా సదరు సెలూన్లను ఏర్పాటు చేయడమవుతుంది;

(ఇ) వారి సంక్షేమానికి ఏవేని ఇతర ప్రతిపాదనలు ఉన్నాయా? అయితే ఆ వివరాలేమిటి?

**అడవులు మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ జోగు రామన్న):–** (అ,ఆ,ఇ) విడుదల చేయాల్సిన సబ్సిడీ అంశంతోపాటు ఈ విషయం పరిశీలనలో ఉంది.

**శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ :–** అధ్యక్షా, ఈ వృత్తి మానవ జీవితానికి నాగరికత తెలియజేస్తుంది. మనిషి జన్మించినప్పటి నుంచి మరణించేవరకు ఈ వృత్తి అవసరం లేనిదే బ్రతకలేడు. ఒక వ్యక్తి పెళ్లి చేసుకోవాలన్నా కూడా నాదస్వరం వాయించనిదే, మైలపోలు తీయనిదే పెండ్లి కూడా కాదు. ఈ సభలో సభ్యులు అందంగా కనిపించడానికి కారణం కూడా ఆ వృత్తి మరియు ఆ జాతి. నాయీ బ్రాహ్మణులు ఒక సంవత్సరంపాటు గడ్డం చేయకుండా కటింగ్ చేయకుండా ఉంటే మనుషులు దయ్యాల మాదిరిగా కనిపిస్తారు. వేల సంవత్సరాల నుంచి మనిషి అందంగా కనబడటానికి, ఆరోగ్యంగా ఉండటానికి ఈ నాయీ బ్రాహ్మణులు ముఖ్య పాత్ర పోషిస్తారు. అసలు ఇప్పుడు ఈ వృత్తి ఏమైపోయింది? జనాభా పెరిగేకొద్దీ ఈ వృత్తి ఆర్థికంగా బలపడాలి. ఈరోజు వరకు కూడా నాయీ బ్రాహ్మణులు కింద కూర్చుని గడ్డం చేస్తారు. గతంలో అయితే వీరిని పేరుపెట్టి కూడా పిలవకుండా మంగలాయనను పిలువు అనేవారు. ఇంత అహంకారంగా పిలిచినా కూడా ఓర్చుకొని ఎన్నో కష్టాలు పడ్డారు. అందువల్ల వీరి కష్టాలు తీర్చాలనే ఉద్దేశంతో ఇలాంటి చిన్న చిన్న కులాలకు MBCని ఏర్పాటుచేసి రూ.1000 కోట్లు కేటాయించి ఈ కుటుంబాలను ఆదుకోవడానికి ప్రయత్నం చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

గతంలో నాయీ బ్రాహ్మణలకు సెలూన్ షాపులు ఏర్పాటు చేసుకోవడం కొసం బ్యాంకుల ద్వారా ఒక చిన్న కుర్చీ మరియు కత్తి ఇచ్చేవారు. ఇప్పుడు బ్యాంకు ద్వారా కాకుండా డైరెక్టుగా వంద శాతం సబ్సిడీ మీద గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు, జిల్లా స్థాయి వరకు వీటిని ఏర్పాటు చేయాలి. వంద శాతం సబ్సిడీ మీద ఎప్పటిలోగా పూర్తి చేస్తారని అడుగుతున్నాను. హైదరాబాదు నగరంలో బ్యూటీ పార్లర్లను ఏర్పాటు చేయాలి. చిన్న చిన్న డబ్బాలలో కూర్చుని చేస్తామంటే కష్టమర్లు ఎవరూ వెళ్లరు. ఈ బ్యూటీ పార్లర్లు అనేవి వీరి హక్కు. రిలయన్స్ వంటి పెద్ద పెద్ద సంస్థలు కూడా బ్యూటీ పార్లర్లను ఏర్పాటుచేసి వీళ్లతో పనిచేయించుకొని వారి పొట్టగొడుతున్నాయి. దయచేసి ఆ సంస్థలను నియంత్రించాలని కోరుతున్నాను.

నాదస్వరం అనేది వారి కులవృత్తి. నాదస్వర కళాశాలలు కూడా పాత జిల్లాలలోనే ఏర్పాటుచేసే ఆలోచన ఉన్నదని చెప్పారు. నిజంగా ఆ ప్రతిపాదన ఉన్నదా? ఒకవేళ లేకపోతే ఆ ప్రతిపాదన పెట్టాలని కోరుతున్నాను. హాస్టళ్లలో, ఆస్పత్రులలో, పోలీస్ డిపార్టుమెంటులో ఈ పోస్టులు క్రియేట్‌చేసి ఇవ్వాలని కోరుతున్నాను. ప్రతి టెంపుల్‌లో కూడా నాదస్వరం ఉంటుంది. కానీ టెంపరరీగా పిలిపించుకుంటారు.

పెద్ద పెద్ద దేవాలయాలలో పర్మినెంట్ ఉద్యోగాలు కల్పించాలి. ఉదాహరణకు మన్నెంకొండలో పెద్ద దేవస్థానం ఉన్నది. అక్కడ తిరుపతిలో మాదిరిగా తలనీలాలు సమర్పిస్తారు. కాబట్టి ఇక్కడ కూడా తిరుపతి తరహాలో నాయీ బ్రాహ్మణులకు కొన్ని ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరుతున్నాను. చాలా డిపార్ట్‌మెంట్లలో ఇలాంటి పోస్టులను మంజూరుచేసి ఈ వృత్తిని కాపాడటమే కాకుండా ఈ వృత్తిని ఇతరులు పెట్టుకోకుండా నియంత్రించి కాపాడాలని కోరుతున్నాను.

**శ్రీ జోగు రామన్న:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్ గారు అడిగినట్లుగా వెనుకబడిన కులాలకు MBC ఏర్పాటుచేసి రూ.1000 కోట్లు బడ్జెట్ కేటాయించడమే కాకుండా గౌరవ ముఖ్యమంత్రి గారు నాయీ బ్రాహ్మణుల కొరకు ప్రత్యేకంగా బడ్జెట్‌లో రూ.250 కోట్లు కేటాయించడం జరిగింది. నేను నా సమాధానంలోనే అది పూర్తిగా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని చెప్పాను. నేను అనేకమార్లు జిల్లాలవారీగా ఈ కులవృత్తుల సంఘాల నాయకులతో సమీక్షలు నిర్వహించాను. రూ.230 కోట్ల బడ్జెట్‌తో వారు కోరుకున్న గ్రామస్థాయిలో గానీ మండల స్థాయిలో గానీ ఎగ్జిబిషన్‌లు ఏర్పాటుచేశాము. దాని ప్రకారంగా సెలక్షన్ జరుగుతుంది. అలాగే రూ.20 కోట్లతో వారికి ట్రైనింగ్‌నిప్పించి, వారి నైపుణ్యాన్ని పెంపొందించి ఏ రకంగా వారు కేవలం వారి వృత్తి పనే కాకుండా ఇప్పుడున్న జనరేషన్ ట్రెండ్ ప్రకారం ముందుకు రావడానికి ప్రత్యేకంగా రూ.20 కోట్లతో నైపుణ్యాన్ని, శిక్షణనివ్వడంతోబాటు వారికి అనేక రకాల లోన్‌లు ఇవ్వాలని ప్రయత్నం చేశాము. ఎందుకంటే గతంలో నాయీ బ్రాహ్మణులంటే వాళ్లు కులవృత్తి చేసుకోవచ్చు గానీ ఇప్పటి జనరేషన్ వేరే కార్యక్రమాలు చేసుకుంటామంటే కూడా ప్రత్యేకంగా హెయిర్ డ్రెస్సింగ్, హెయిర్ స్టైల్స్, బ్యూటీషియన్ కోర్సుల వంటి సాధారణ నైపుణ్య కోర్సులకు శిక్షణనివ్వడం జరుగుతున్నది. అంతేకాకుండా ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, డిటిపి కోర్సులు, ఇంటర్నెట్, కేబుల్ వంటి శిక్షణా తరగతులను ఇవ్వడానికి కూడా రూ.20 కోట్లు కేటాయించడం జరిగింది.

నాయీ బ్రాహ్మణ కులానికి చెందిన మహిళలకు సంబంధించి హైదరాబాదు నగరంలో 25 మందికి బ్యూటీపార్లర్‌కు సంబంధించిన ట్రైనింగ్‌నిచ్చి వారికి కూడా లోన్‌లు ఇవ్వాలని కోరడం జరిగింది. బ్యాంకుతో సంబంధం లేకుండా లక్ష రూపాయలు డైరెక్టుగా ఒక్కొక్క మహిళకు ఇచ్చి బ్యూటీపార్లర్‌ను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. అందుకొరకే గౌరవ ముఖ్యమంత్రిగారు ఏ రాష్ట్రంలో ఏ దేశంలో లేని విధంగా కులవృత్తుల వారందరినీ ఆదుకోవాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా రూ.250 కోట్లు కేటాయించారు. అవి అతి త్వరలో కార్యరూపం దాలుస్తాయని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER:- Question No.243 Dy.Chief Minister (Education).

## కాంట్రాక్టు లెక్చరర్ల జీతాల పెంపు

ప్రశ్న నెం.139(243-C)

Sri Malipeddi Sudheer Reddy (Medchal), Sri V.Srinivas Goud:- Will the Deputy Chief Minister & Minister (Education) be pleased to state:

(a) whether it is a fact that the Government has enhanced the salaries of Contract Lecturers in the State.

(b) if so, the category-wise details thereof;

(c) The number of persons benefited by this salary hike;

(d) the details thereof?

Deputy Chief Minister (SRI KADIYAM SRIHARI): (a) Yes Sir,

(b) C & d) the enhancement of remuneration to Contract Lecturers is as follows:-

| Sl. No. | Category | Remuneration enhance-ment from the Academic year, 2017-18 | Number of Contract Persons benefited | Additional Financial Implications per annum, (Rs in Crores) |
|---|---|---|---|---|
| 1. | Contract Junior Lecturers | Rs.18,000/- to Rs.37,100/- Per month | 3687 | 37.24 |
| 2. | Contract Degree Lecturers | Rs.20,700/- to 40,270/- Per month | 889 | 8.20 |
| 3. | Contract Polytechnic Lecturers | Rs.19,000/- to Rs.40,270/- Per month | 435 | 5.12 |
| | Total | | 5011 | 50.56 |

**శ్రీ డి. సుధీర్ రెడ్డి:-** అధ్యక్షా, కాంట్రాక్టు లెక్చరర్ల జీతాలు పెంచినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ వారిని ఎప్పటిలోగా రెగ్యులరైజ్ చేస్తారో తెలియజేయాలని కోరుతున్నాను. ఎయిడెడ్ కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్లు రిటైర్ అయితే వారి స్థానంలో మళ్లీ లెక్చరర్లను నియమిస్తారా? అదే విధంగా లబ్ధి పొందుతున్న ఈ 50వేల మంది లెక్చరర్లే కాకుండా ఇంకేమైనా మిగిలి ఉన్నారా? అంతేకాకుండా నా నియోజకవర్గానికి సంబంధించి లెక్చరర్ల నియామకం రెగ్యులర్‌గా జరగడం లేదు. ఎయిడెడ్ కళాశాల కాబట్టి అందులో లెక్చరర్లు రిటైర్ అయితే వారి స్థానంలో కొత్త వారిని

నియమించడానికి ప్రభుత్వానికి అవకాశమున్నదా అనేది తెలియజేయాలని కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి:-** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర సమితి తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలు ఆశీర్వదించి అధికారంలోకి వస్తే కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

11.30 ఉ. అధ్యక్షా, ప్రజలు తమను ఆశీర్వదించి అధికారంలోకి తీసుకువస్తే కాంట్రాక్టు ఉద్యోగులందరిని రెగ్యులర్ చేస్తామని తెలంగాణ రాష్ట్రసమితి తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీకి అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలనే ఆలోచనతో తేదీ. 26.02.2016న జీ.ఓ. ఎమ్ఎస్. నెం.16 జారీ చేయగా దీనిపై కొంతమంది హైకోర్టులో ఛాలెంజ్ చేయడం జరిగింది. దీనిపై 26.04.2017 నాడు ఈ జీ.ఓ. చెల్లదని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయడం వీలుకాదని హైకోర్టు జడ్జిమెంట్ ఇవ్వడం జరిగింది. దానికనుగుణంగా వాళ్ల సర్వీసులను రెగ్యులర్ చేయడానికి ఏమి చేయాలా అని ప్రస్తుతం ప్రభుత్వం ఆలోచిస్తోంది.

కోర్టు తీర్పు నేపథ్యంలో ఎడ్యుకేషన్ మరియు ఇతర డిపార్టుమెంటుల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల రెమ్యునరేషన్‌ని పెంచాలనే ఆలోచనతోనే గౌరవ ముఖ్యమంత్రి గారు అన్ని శాఖలని ఆదేశించారు. దానికనుగుణంగానే రూ.18000 రెమ్యునరేషన్ ఉన్న జూనియర్ లెక్చరర్లకు వంద శాతం పెంచి దాదాపు రూ. 37100 ఇస్తున్నాము. కాంట్రాక్టు డిగ్రీ కాలేజీ లెక్చరర్లకు రూ.20,700 నుంచి రూ.40,270 ఇస్తున్నాము. కాంట్రాక్టు పాలిటెక్నిక్ లెక్చరర్లకి రూ.19,000 నుంచి రూ.40270 ఇస్తున్నాము. విద్య శాఖలోనే కాకుండా మిగతా అన్ని శాఖల్లోని కాంట్రాక్టు ఉద్యోగుల రెమ్యునరేషన్‌ని పెంచడం జరిగింది. గత ప్రభుత్వం జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలు మంజూరు చేసినవాటికి పోస్టులను శాంక్షన్ చేయలేదు. కావున, వాటికి పోస్టులను శాంక్షన్ చేస్తూ, అక్కడ కూడా ఔట్ సోర్సింగ్, గెస్ట్ లెక్చరర్స్‌ని, ఫ్యాకల్టీని తీసుకుంటూ కాలేజీలను నడిపించే ప్రయత్నం చేస్తున్నాము. కొత్తగా మంజూరైన కళాశాలలకు సంబంధించిన స్టాఫ్ శాంక్షన్‌కై ముఖ్యమంత్రి గారి ఆమోదం లభించింది. ఈ ఖాళీలన్నింటికి త్వరలోనే నోటిఫికేషన్ వేయడం జరుగుతుంది. కాంట్రాక్టు లెక్చరర్లనెవరిని డిస్టర్బ్ చేయకుండా, ఐసోల్‌గా ఉండే వేకెన్సీలను, కొత్తగా వచ్చే వేకెన్సీలను ఫిలప్ చేయడానికి టిఎస్‌పిఎస్‌సి ద్వారా త్వరలోనే నోటిఫికేషన్‌ను విడుదల చేయడం జరుగుతుంది.

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

1. శ్రీ కె. జానారెడ్డి గారు మరియు ఇతర సభ్యులు రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కృష్ణా జలాల సాధన గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

2. శ్రీ జి. కిషన్ రెడ్డి గారు రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై విధిస్తున్న పన్నును కొంత మేరకు తగ్గించుకోవాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

3. శ్రీ ఎస్. వెంకట వీరయ్య గారు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలోనూ మరియు ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపుల్లోనూ జరుగుతున్న నిర్లక్ష్యంపై చర్చను కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

4. సున్నం రాజయ్య గారు మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు, గుడ్డుకు ప్రత్యేక బడ్జెట్, పెరుగుతున్న ధరలకనుగుణంగా మెను పెంచాలని, పెండింగ్ బకాయిలు ఇవ్వాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

## జీరో అవర్

**శ్రీ వై. అంజయ్య (షాద్‌నగర్):-** అధ్యక్షా, ఈ ప్రశ్న విద్యుత్ శాఖకు సంబంధించినది. వ్యవసాయ శాఖ మంత్రి గారికి కూడా మా నియోజకవర్గంపై చాలా అవగాహన ఉన్నది. చాలా సంవత్సరాల తరువాత వర్షాలు పడడం వల్ల మిషన్ కాకతీయ ద్వారా పునరుద్ధరించిన చెరువుల్లో నీళ్లు నిండడం జరిగింది. కానీ, గౌరవ ముఖ్యమంత్రి గారు రైతులకు 24 గంటల పాటు కరెంట్ ఇవ్వాలని సంకల్పించడం వల్ల, 24 గంటలు పాటు బోర్లు నడవడం వల్ల మా ఏరియాలో చాలా బోర్లు ఎండిపోతున్నాయి. సబ్ స్టేషన్ క్రింద సాగు చేసే రైతుల అభిప్రాయం మేరకు రెండు విడతలుగా 9గంటల పాటు విద్యుత్‌ను ఇవ్వాలని కోరుకుంటున్నాను. ఒకవేళ ఆవిధంగా ఇవ్వనట్లైతే వచ్చే సంవత్సరం త్రాగు నీటికి కూడా ఇబ్బంది ఏర్పడుతుంది. షాద్ నగర్ నియోజకవర్గంలో కొన్ని కారణాల వల్ల మూతపడిన ట్రాన్స్‌ఫార్మర్స్ రిపేర్ సెంటర్ పునరుద్ధరించాలని కోరుతున్నాను. ట్రాన్స్‌ఫార్మర్‌లు చెడిపోతే ఆమనగల్లు, మహేశ్వరం, కల్వకుర్తికి పోవడం జరుగుతోంది. కావున, ట్రాన్స్‌ఫార్మర్స్‌లను అందుబాటులో ఉంచి, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్స్ స్థానంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్స్‌ని వెంటనే ఇవ్వాలని కోరుతున్నాను.

**శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు అంజయ్య గారు తెలియజేసిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకుంటాము.

**శ్రీ టి. రామ్ మోహన్ రెడ్డి:-** అధ్యక్షా, సహకార బ్యాంకులో ఎల్.టి. రుణం తీసుకున్న వారు కాల పరిమితి లోపల చెల్లించినట్లైతే రాష్ట్ర ప్రభుత్వం తరపున 6 శాతం రిబేట్ చెల్లించాల్సి ఉంది. మేము ఏ గ్రామానికి వెళ్లినా ప్రభుత్వం తమకు ఈ రిబేట్ చెల్లించాలని రైతు సోదరులు కోరుతున్నారు. కావున, బకాయిలను ఏ తేదీ లోపల చెల్లిస్తారనే విషయాన్ని తెలియజేయాలని కోరుతున్నాను. నా పరిగి నియోజకవర్గంలో 25 మంది రైతులు చెట్లకు ఉరివేసుకొని ఆత్మహత్యలు చేసుకున్నారు. కావున, దయచేసి బకాయిలను తొందరగా చెల్లించాలని వ్యవసాయ శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలియజేసిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. ఆ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. త్వరలోనే దానిని అమలు చేస్తాము.

**శ్రీ బి. వందన్‌లాల్ (వైరా):-** అధ్యక్షా, వైరా నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల్లో గిరిజన జనాభా ఎక్కువగా ఉన్నారు. మాకు కొత్తగూడెం, ఖమ్మం ప్రాంతాలు సమాన దూరంలో ఉంటాయి. మా దగ్గర డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల విద్యార్థులు ఖమ్మం మరియు కొత్త గూడెం ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. కావున, వైరాలో డిగ్రీ కాలేజీని మరియు కారేపల్లిలో గిరిజన డిగ్రీ కళాశాలలను మంజూరు చేయాలని విద్యా శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ జోగు రామన్న:-** గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత విషయాన్ని ముఖ్యమంత్రి గారికి తెలియజేయడం జరుగుతుంది.

**శ్రీ ఎన్‌వివిఎస్ఎస్ ప్రభాకర్:-** అధ్యక్షా, బంగారు తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి. పరిపాలన కూడా ధర్మబద్ధంగా రామరాజ్యాన్ని మరిపించి, మురిపించే విధంగా ఉండాలి. తూర్పు కాపు, కాలింగ, బలిజ, ఒంటరి, తెలగ, మోచి, చమర్ లాంటి 26 కులాలకు సంబంధించిన ప్రజలు కొన్ని సంవత్సరాల నుంచి మహా నగరంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. వాళ్లందరూ బంగారు తెలంగాణ భవన నిర్మాణాల్లో కూలీలుగా సమిధలై పని చేస్తున్నారు. వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కుల సర్టిఫికేట్స్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్.....

(మైక్ కట్ చేయబడింది)

**శ్రీ జోగు రామన్న:-** గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నాను.

**శ్రీ కోరమ్ కనకయ్య (ఎల్లందు):-** అధ్యక్షా, సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఇల్లందులో సౌర విద్యుత్ ప్లాంట్ చేపడ్తారని ప్రజలందరూ కోరుకుంటున్నారు. వేలాది మంది నిరుద్యోగులు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సౌర విద్యుత్ ప్లాంట్‌ని ఏర్పాటు చేస్తే 400 నుండి 500 మందికి ఉపాధి లభిస్తుంది. కావున, ప్రభుత్వం ద్వారా తప్పకుండా సౌర విద్యుత్ ప్లాంట్‌ని ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాను.

**శ్రీ జోగు రామన్న:-** గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తగిన సమాచారాన్ని వారికి పంపిస్తాము.

جناب جعفر حسین (Janab Jaffar Hussain): محترم اسپیکر صاحب! آج میرا جو سوال ہے، وہ شہر میں جو LED lights تبدیل کئے جا رہے ہیں، اس پر میرا سوال ہے صاحب۔ آج شہر میں جو پرانے fittings تھے، ان کو نکال کر LED lights لگا رہے ہیں صاحب، یہ بہت اچھی بات ہے، خوشی کی بات ہے۔ مگر ان کو تبدیل کرنے کے سلسلہ میں جو مسائل سامنے آرہے ہیں، ان کو کوئی follow نہیں کر رہا ہے صاحب۔ لائٹس کو تبدیل کرنے کے بعد دوسرے دن قریب 50% lights بند ہو رہے ہیں۔ یہ اسی لئے بند ہو رہے ہیں کہ دہلی کی ایک بہت بڑی کمپنی کو یہ کام دیا گیا ہے صاحب۔ ان لوگوں کو یہاں پر کام لینا نہیں معلوم۔ ان لوگوں نے ایسے Electrician کو sub contract دے دیا جو شادی خانوں پر decorative lights لگاتا ہے۔ ان لوگوں کے پاس نہ تو سیڑھی ہے، نہ ان کو system معلوم ہے کہ LED lights لگانے کے بعد کہاں سے وائر جا رہا ہے اور وہاں پر کیسا switch ہے۔ ان تمام چیزوں کی وجہ سے پریشانی آرہی ہے صاحب۔ تو میں حکومت سے یہ کہنا چاہتا ہوں کہ وہ اس مسئلہ کو حل کرے۔

جناب کے۔تارکا راما راؤ (Janab K.Taraka Rama Rao): اسپیکر صاحب! جعفر حسین صاحب نے LED lights اور ان کے illumination کے بارے میں جو مسئلہ اٹھایا، اس پر غور کیا جائے گا۔

11.40 ఉ. **శ్రీ పాయం వెంకటేశ్వర్లు (పినపాక):-** అధ్యక్షా, పినపాక నియోజక వర్గంలో మణుగూరు, పినపాక, కర్కగూడెం, ఆళ్లపల్లి, గుండాల మండలాలకు సంబంధించి 14 ఎత్తిపోతల పథకాల నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది. వీటి ద్వారా సుమారు 10 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాగులోకి వస్తుంది. కాబట్టి, ఆ ఎత్తిపోతల పథకాల విషయమై పంపించిన ప్రతిపాదనలకు సంబంధించి నిధులను వెంటనే మంజూరు చేసి, ఆ పనులు చేపట్టాలని మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ జోగు రామన్న:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖ మంత్రి గారికి పంపించడం జరుగుతుంది.

**శ్రీ ఆర్. కృష్ణయ్య (ఎల్.బి.నగర్):-** అధ్యక్షా, ఇది గ్రామ పంచాయతీలకి సంబంధించిన విషయం. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో బిల్ కలెక్టర్లు, అటెండర్లు, స్వీపర్లు ఈ విధంగా 8 కేటగిరీలకు సంబంధించిన ఉద్యోగులు 20 నుండి 25 సంవత్సరాల పైబడి పని చేస్తున్నారు. వాళ్లకు చాలా తక్కువ జీతం ఉంది. తెలంగాణ వచ్చిన తరువాత ఆశవర్కర్లకు, అంగన్‌వాడీలకు ప్రతి ఒక్కరి జీతాలను ముఖ్యమంత్రి గారు పెంచారు. వీళ్ల జీతాలు మాత్రం

పెరగడం లేదు, ఉద్యోగ భద్రత కూడా లేదు కాబట్టి, ప్రభుత్వం వీళ్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపించాలి. దేవాదాయ శాఖలో పని చేసే వారి విషయాన్ని ప్రభుత్వం టేకప్ చేసిన విధంగా వీళ్లకు కూడా ప్రభుత్వమే జీతం ఇచ్చే విధంగానే విధానపరమైన మార్పు తీసుకువస్తే బాగుంటుంది. గ్రామ స్థాయిలో జరిగే ప్రతి కార్యక్రమాలను గురించి ప్రచారం చేసేది వీళ్లే కాబట్టి, వీళ్ల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

**శ్రీ జోగు రామన్న:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్‌చేసుకున్నాను. సంబంధిత శాఖ మంత్రి గారికి తెలియజేయడం జరుగుతుంది.

**శ్రీమతి గొంగిడి సునీత (ఆలేరు):–** అధ్యక్షా, యాదగిరి గుట్ట మండలంలో చెల్లేరు గ్రామ శివారు, భువనగిరి రూరల్ మండలానికి సంబంధించిన కూనూరు, జమ్మాపూరు గ్రామ శివార్లలో తోళ్ల పరిశ్రమ ఉంది. దాదాపు 2002 సంవత్సరం నుండి తోళ్ల పరిశ్రమ ఎత్తివేయాలని ఫిర్యాదులు వచ్చాయి. తోళ్లను శుభ్రపరుస్తున్న సమయంలో అనేక రసాయనాలు వాడి, Effluent Treatment Plant ఏర్పాటు చేయకుండా కాలుష్య నీటిని బయటికి వదిలివేయడం ద్వారా చుట్టు ప్రక్కల ఉండే భూముల్లోకి ఆ కాలుష్య నీరు వెళ్లడం వలన బోర్లు అన్నీ పొల్యూట్ అయిపోయాయి. ఎన్ని సార్లు ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినప్పటికీ, కొద్ది రోజులు వారి పట్ల చర్యలు తీసుకుంటున్నారు, మరల నడుస్తూ ఉంది. ఎవరో పెద్దవాళ్లహస్తం ఉంది కాబట్టే, ఈ పరిశ్రమ ఎన్నిసార్లు మూసివేసినా మరల ప్రారంభమౌతోందని ఆ గ్రామాల్లో ఉన్న వాళ్లు అపవాదు కూడా వేస్తున్నారు.

**శ్రీ పి. శ్రీనివాస్ రెడ్డి:–** అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము. తగు చర్య తీసుకుంటాము.

**శ్రీ సున్నం రాజయ్య:–** అధ్యక్షా, ఇది కే.టి.ఆర్. గారికి సంబంధించిన అంశం. భద్రాచలం నియోజక వర్గ కేంద్రంలో మంచినీటి ఎద్దడి చాలా తీవ్రంగా ఉంది. 45 కాలనీల్లోని 65 వేల మంది జనాభాకు పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. దానిని మిషన్ భగీరథలో చేరుస్తామని మంత్రి గారు హామీ ఇచ్చారు. అక్కడి గ్రామాలకు రెండు రోజులకు ఒకసారి నీళ్లు ఇస్తున్నారు. శివారు ప్రాంతాల ప్రజలైతే నీళ్లు కొనుక్కునే పరిస్థితి ఏర్పడింది. వాజేడు, పర్ణశాలను చేర్చిన విధంగానే భద్రాచలాన్ని కూడా మిషన్ భగీరథ పథకంలో చేర్చాలి, 65వేల మంది జనాభా కలిగిన భద్రాచలంలోని నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి. అధికారులను పిలిచి మాట్లాడినా రేపు చేస్తాము, మాపు చేస్తామని చెప్తున్నారు. పవిత్రమైన పుణ్య క్షేత్రానికి ప్రతిరోజు నీళ్లు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:–** అధ్యక్షా, రాజయ్య గారు, ఇలా మాట్లాడ్డం అన్యాయం. మొన్ననే ఆయన చేతుల మీదుగానే ప్రారంభం చేశాము. తప్పకుండా భద్రాచలం కూడా మిషన్ భగీరథ పథకంలో ఉంటుంది. ఇందులో సందేహం ఏమీ లేదు. పుణ్యక్షేత్రం కాబట్టి, తగు జాగ్రత్తలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**శ్రీ ఎస్. సత్యనారాయణ (రామగుండం):–** అధ్యక్షా, ఇది గౌరవ ఆర్ అండ్ బి. మంత్రి గారికి సంబంధించిన విషయం. రామగుండంను, హైదరాబాదును కలుపుతూ 230 కిలో మీటర్ల రాజీవ్ రహదారిని పి.వి.నర్సింహా రావు గారు ప్రారంభించారు. దానిని ఈ మధ్య ఫోర్ లేన్ రోడ్డు కూడా చేయడం జరిగింది. ఇంతకు ముందు ఉన్న 100 ఫీట్ల రోడ్డును అదే మాదిరిగా ఉంచి, అక్కడ ఉన్న మలుపులను అభివృద్ధి చేయకపోవడం వల్ల చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. రామగుండం గ్రామాల దగ్గర మూడు వి.యు.పిలను కడతామని చెప్పి, కట్టకపోవడం వలన ప్రమాదాలు ఏర్పడి కొన్ని వందల మంది చనిపోవడం జరుగుతుంది. రూ.1500కోట్లతో మంచిర్యాల నుండి బైపాస్ చేస్తూ, రాజీవ్ రహదారి నుంచి నాగ్‌పూర్ వరకు నేషనల్ హైవే చేస్తున్నారు. నేషనల్ హైవే లో భాగంగా ఈ రాజీవ్ రహదారిని కూడా హైదరాబాదు వరకు కలిపితే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. రాజీవ్ రహదారి నేషనల్ హైవేకు మార్చాలంటే Concessionaire – Construction Agency ఒకటి ఉంది. అతనితో సంప్రదింపులు జరుగుతున్నాయి. నేషనల్ హైవేకు మార్చడానికి ప్రభుత్వం తప్పకుండా తగు చర్యలు తీసుకుంటుంది.

**శ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్:–** అధ్యక్షా, ఇది గౌరవ పురపాలక శాఖ మంత్రి గారికి సంబంధించిన అంశం. మా జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఒక్క గద్వాల మాత్రమే మున్సిపాలిటీగా ఉండేది. గత ప్రభుత్వంలో అనేక పోరాటాల ఫలితంగా మా ఏరియా మేజర్ గ్రామ పంచాయతీ నుండి నగర పంచాయతీగా రూపు దిద్దుకోవడం జరిగింది. మొట్టమొదటి నగర పంచాయతీ కొనసాగుతోంది. నగర పంచాయతీ ఏర్పడిన దగ్గర నుండి ఇప్పటి వరకు అనేక అవకతవకలు అక్రమాలు జరిగాయి. ప్రభుత్వం కేటాయించిన వేల కోట్ల రూపాయలు దారి మళ్లించి, పనులు చేసినా చేయకపోయినా దొంగ బిల్లులు పెట్టుకుని తీసుకున్నారని సంబంధిత అధికారులకు ఆ శాసన సభ్యుడిగా నివేదించడం వల్ల అధికారులు కూడా ముందుకు వచ్చి విచారించారు. చాలా గొప్పగా నిష్పక్షపాతంగా విచారణలు జరిగాయి. I appreciate the Officials who are involved and

also the Hon'ble Minister. 8మంది మీద కేసులు కూడా పెట్టారు. దానిలో మున్సిపల్ ఛైర్మన్ యొక్క తండ్రి, కొడుకు, అధికారులు కూడా ఉన్నారు. 8మంది నిందుతుల్లో ఎ1 నుండి ఎ7 వరకు అరెస్ట్ చేశారు. ఎ8 అనబడే వ్యక్తి కమీషనర్‌గా ఉండేవాడు. ఆయనను అరెస్ట్ చేయలేదు. ఆయన మహబూబ్‌నగర్‌లో ఇన్‌చార్జ్‌గా పని చేస్తున్నాడు. అక్కడ కూడా ఆరోపణలను ఎదుర్కొన్నాడు. ఇంత పకడ్బందీగా మున్సిపల్ శాఖ ముందుకు పోతోంది. అవినీతి జరిగితే ఇచ్చిన వాళ్లను, తీసుకున్న వాళ్లను చెప్పుతో కొట్టమన్నారు, ఎవరిని చెప్పుతో కొట్టాలి, ఎవరు కొట్టాలో అర్థం కాని పరిస్థితి ఉంది. కానీ, మా మున్సిపాలిటి మాత్రం కోట్ల రూపాయల సంబంధించి, ఎక్కడా ఒక్క బిల్లు లేదు, చేసిన పనీ లేదు. కానీ, దేవీ సింగ్ మీద చర్యలు తీసుకోకుండా ఎవరు కాపాడుతున్నారు, ఎందుకు కాపాడుతున్నారనే విషయంలో . . . .

**శ్రీ కె. తారక రామారావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు సంపత్ కుమార్ గారు చెప్పిన అంశాన్ని పరిశీలిస్తాము.

**శ్రీ ఎమ్. భూపాల్ రెడ్డి** (నారాయణ్‌ఖేడ్)**:–** అధ్యక్షా, మా నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గంలో కంగ్టి మండలం చాలా ఇంటీరియర్ ప్రాంతం. నారాయణఖేడ్ నుంచి కంగ్టికి 30 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఇది మహారాష్ట్రకు బార్డర్‌లో ఉంది. ఈ 30 కిలోమీటర్ల వరకు ఎక్కడ ఆసుపత్రులు లేవు. కంగ్టిలో ఉన్న ఆరు పడకల ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

**శ్రీ జోగు రామన్న:–** అధ్యక్షా, సభ్యులు తెలియజేసిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి సమాచారం అందించడం జరుగుతుంది.

**శ్రీ చింతల రామచంద్రారెడ్డి:–** అధ్యక్షా, ఫిల్మ్‌నగర్‌లో వున్న 18 బస్తీలు, 20 వేల జన సాంద్రతతో వున్న పెద్ద స్లమ్‌లు. అక్కడ ఇంతకు మునుపు అర్బన్ పబ్లిక్ హెల్త్ సెంటర్స్ వుండేవి. జూబ్లిహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కొత్తచెరువు రోడ్డును రూ.3కోట్లతో అభివృద్ధి చేస్తున్నారు. దాని పక్కన పబ్లిక్ హెల్త్ సెంటర్ వుండేది. ఆ రోడ్డు వేస్తూ వేస్తూ ఆ ఆసుపత్రి మునిగిపోయింది. ఆ ఆసుపత్రిలో డాక్టర్లు, పరికరాలు వుండేవి. గత మూడు సంవత్సరాల నుంచి ఆసుపత్రి మొత్తం నిర్వీర్యం అయి, పనికి రాకుండా అయిపోయింది. దానికోసం కొత్త భవనాన్ని నిర్మాణం చేసి దానిని వాడుకలోకి తీసుకురావాలని వైద్య శాఖ మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

**శ్రీ కె.తారక రామారావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు చింతల రామచంద్రా రెడ్డి గారు తెలియజేసిన అంశాన్ని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారికి నివేదిస్తాము.

11.40 ఉ.

**శ్రీ చెన్నమనేని రమేష్ (వేములవాడ):–** అధ్యక్షా, కార్మిక శాఖ మంత్రి గారికి సంబంధించిన ప్రశ్న ఇది. హమాలీల సంక్షేమం గురించి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను తీసుకు వస్తున్నది. అదేవిధంగా ఆర్థిక వాణిజ్య రంగంలో వారి పాత్ర శారీరక శ్రమతో కూడుకున్నది. కనుక వారిపై ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం వున్నది. భవన నిర్మాణ కార్మికులకు కానీ, సెంట్రింగ్ కార్మికులకు కానీ, ప్రభుత్వ పరంగా ఎక్స్‌గ్రేషియా, అంగ వికలాంగులకు పెన్షన్ ఇచ్చే స్కీమ్ వుంది. కానీ సివిల్ సప్లైస్ కానీ, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీల్లో పనిచేస్తున్న వారికి కానీ, ఐ.కె.పి కేంద్రాల్లో పనిచేస్తున్న హమాలీలకు కానీ ఆ స్కీమ్ లేదు, కనుక ఆ స్కీమ్‌ను పెట్టాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా 20 నుంచి 30 సంవత్సరాలు హమాలీ కూలీలుగా పనిచేసి, 50సంవత్సరాల వయసు పైబడిన హమాలీ కూలీలకు పెన్షన్ అందించే స్కీమ్ పెట్టి కార్డుల్ని ఇచ్చినట్లైతే వారికి బాగుంటుందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ జోగు రామన్న:– అధ్యక్షా,** గౌరవ సభ్యులు తెలియజేసిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. సంబంధిత శాఖ మంత్రి గారికి పంపడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

**శ్రీ సండ్ర వెంకట వీరయ్య:–అధ్యక్షా,** రాష్ట్రంలో 2 లక్షల,67 వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి రూ.17వేల కోట్లు ఖర్చు పెట్టాల్సి ఉంటే, రూ.452కోట్లు మాత్రమే ఖర్చు పెట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా, ముఖ్యంగా మా జిల్లాలో ఇసుక రీచ్‌లు సక్రమంగా కేటాయించకపోవడం వల్ల, స్థానిక వాగుల్లో నుండి ఇసుకను తోలి ఇళ్లను కట్టుకుంటున్నారు. మా చిన్నకూరుకుంట గ్రామంలో, బేస్‌మెంట్ లెవెల్లో నిర్మాణం కూలిపోవడం జరిగింది. కనుక నాణ్యమైన ఇసుక రీచ్‌ల్ని అందించే విధంగా చూడాలని, అదే విధంగా రాష్ట్రంలో లక్షకుపైగా వున్న పాత ఇళ్లకు సంబంధించి ఆర్.డి.ఓలు ఎంక్వైరీ చేశారు. పాత ఇళ్లకు సంబంధించి అర్హత కలిగిన వారికి బిల్లులు అందివ్వకపోవడం వల్ల గత మూడున్నర సంవత్సరాలుగా లబ్ధిదారుడు ఇబ్బందులు పడుతున్నారు.

**శ్రీ కె.తారక రామారావు:–అధ్యక్షా,** గౌరవ సభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారు అడిగిన ఇసుక రీచ్‌లు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం గురించి నిన్ననే సమావేశం జరిగింది. టి.ఎస్.ఎమ్.డి.సి ద్వారా వాటిని ఏర్పాటు చేస్తున్నామని తెలియజేస్తున్నాను.

**శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ (డోర్నకల్):– అధ్యక్షా,** ఆర్ అండ్ బి మంత్రి గారికి సంబంధించిన ప్రశ్న ఇది. ఆర్ అండ్ బి మంత్రి గారి నియోజకవర్గం ఖమ్మం జిల్లాలోని పాలేరు, నా నియోజక వర్గం మహబూబాబాద్ జిల్లాలోని డోర్నకల్, ఈ రెండు నియోజక

వర్గాల మధ్యలో ఉన్న ఏడు గ్రామలను కలిపేందుకు రోడ్లు వేయాలంటే, రెండు కిలోమీటర్లు అవుతుంది. వీటిని మంత్రి గారు స్వయంగా వచ్చి పరిశీలించారు. ఈ విషయాలకు సంబంధించి ఎస్టిమేట్లు, పూర్తి వివరాలు అందజేసి చాలా కాలమైంది. కాని ఎటువంటి చర్యలు తీసుకున్నట్లు కనపడడం లేదు. దయచేసి ఆర్ అండ్ బి శాఖ తరపున నిధులు విడుదల చేస్తే, రెండు నియోజక వర్గాల నుండి ఎన్.హెచ్ 365 ద్వారా హైదరాబాద్ రావడానికి దూరం తగ్గుతుంది. రెండు నియోజక వర్గాల ప్రజలకు చాలా సౌలభ్యం కలుగుతుంది. కనుక సభా ముఖంగా మంత్రి గారు సమాధానం చెప్పాలని, మంత్రి గారు మా నియోజక వర్గంపై దేనికో సీతకన్ను పెట్టారు. కనుక దయచేసి రోడ్లను మంజూరు చేయాలని కోరుతున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:-అధ్యక్షా,** గౌరవ సభ్యులు తెలిపిన విషయాలన్నీ వాస్తవాలు. తప్పకుండా పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాను.

**శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర):- అధ్యక్షా,** రాష్ట్రంలో మహిళ సాధికారత కోసం ఏర్పాటు చేసిన ఇందిరా క్రాంతి పథకం Society for Elimination of Rural Poverty (SERP) సంబంధించి కొన్ని దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో పని చేస్తున్న ఉద్యోగులు ఈ రోజు చాలా ఇబ్బందులు పడుతున్నారు. పి.డి స్థాయి నుంచి ఎ.పి.డి, ఎ.పి.ఎమ్‌లు గత పదిహేను రోజుల నుంచి రాష్ట్ర, జిల్లా, మండల హెడ్‌క్వార్టర్స్‌లో సమ్మె చేస్తున్నారు. అదేవిధంగా సెర్ప్‌లో పనిచేస్తున్న అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్స్, అటెండర్స్ హెచ్.ఆర్ పాలసీ గురించి హెడ్ క్వార్టర్‌కి 13వ తేదీనాడు వచ్చి సమ్మెచేస్తుంటే, 14వ తేదీనాడు ఉదయం ముడు గంటల సమయంలో పోలీసు వారు వారందరినీ అరెస్ట్ చేసి, హైదరాబాద్ చుట్టుపక్కల గల అనేక ప్రాంతాల్లో వదిలివచ్చారు. అందులో చాలా మంది పిల్ల తల్లులు, మహిళల్ని ఆ సమయంలో అక్కడ వదిలివేసి వస్తే నిర్మానుష్య ప్రాంతాల్లో చాలా ఇబ్బందులు పడుతూ, చివరికి వారందరూ గాంధీ భవన్‌కి చేరుకున్నారన్న విషయాన్ని మీ ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. రాష్ట్రంలో సగ భాగమైన మహిళ సాధికారత కోసం ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన "ఇందిరా క్రాంతి పథం"లో దశాబ్దాలుగా పని చేస్తున్న వారి సమస్యలను పరిష్కరించాలని, వారందరూ ఆనాడు సకల జనుల సమ్మెలో కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రఏర్పాటులో వారి పాత్ర కూడా చాలా ప్రముఖంగా వుంది. కనుక వారందరి న్యాయమైన కోర్కెలను వెంటనే పరిష్కారం చేయాలని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ కె.తారక రామారావు:- అధ్యక్షా,** గౌరవ సభ్యులు భట్టి విక్రమార్క గారు Society for Elimination of Rural Poverty (SERP) గురించి ప్రస్థావించిన అంశం, ఇప్పటికే ప్రభుత్వ పరిశీలనలో వుంది. గౌరవ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గారు ఈ విషయంలో సమావేశాలు పెట్టారు. వారి సమస్యల పట్ల సానుకూలతతో ప్రభుత్వం స్పందిస్తున్నదని, మిగిలిన అంశాలు ఏవైనా వుంటే, ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుందని తెలియజేస్తున్నాను.

**శ్రీ షకీల్:- అధ్యక్షా,** భారతదేశంలోనే అతి ముఖ్యమైన మల్లన్న సాగర్ ప్రాజెక్టు వచ్చే ఏడాది నుంచి మొదలౌవబోతోంది. కనుక మల్లన్నసాగర్ రిజర్వాయర్ ద్వారా, నిజాంసాగర్ కింద లక్ష ఎకరాల ఆయకట్టు మా బోధన్ నియోజక వర్గంలో వుంది. ఆ డిస్ట్రిబ్యూటరీ పనుల కోసం మొన్ననే గౌరవ ముఖ్యమంత్రి గారు రూ.119కోట్లు నిజామాబాద్ జిల్లాకి మంజూరు చేశారు. కానీ చివరి ఆయకట్టు వరకు నీళ్లు చేరుకోవాలంటే, దాదాపు ఇంకా రూ.48.50 లక్షల పనులు పెండింగ్‌లో వున్నాయి. కనుక ఆ పనుల్ని తొందరగా పూర్తి చేస్తే రైతులకి న్యాయం చేసినట్టు అవుతుందని తెలియజేస్తున్నాను.

**శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి:- అధ్యక్షా,** గౌరవ సభ్యులు తెలియజేసిన అంశం ప్రభుత్వ దృష్టిలో వుంది. వారు తెలియజేసిన పనుల్ని తొందరలోనే చేపడతాము.

MR.SPEAKER:- Zero Hour is over.

## ప్రభుత్వ బిల్లులు

### తెలంగాణ అధికార భాషల (సవరణ) బిల్లు , 2017 (ప్రతిపాదించబడినది)

SRI TUMMALA NAGESWARA RAO (MINISTER FOR ROADS & BUILDINGS) (DEPUTIZING THE CHIEF MINISTER):- Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Official Languages (Amendment) Bill, 2017."

MR. SPEAKER:- Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Telangana Official Languages (Amendment) Bill, 2017."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## తెలంగాణ లోకాయుక్త (సవరణ) బిల్లు, 2017 (ప్రతిపాదించబడినది)

THE TELANGANA LOKAYUKTA (AMENDMENT) BILL, 2017.

SRI TUMMALA NAGESWARA RAO (MINISTER FOR ROADS & BUILDINGS) (DEPUTIZING THE CHIEF MINISTER):- Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Lokayukta (Amendment) Bill, 2017."

MR. SPEAKER:- Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Telangana Lokayukta (Amendment) Bill, 2017."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

MR. SPEAKER:- Now, Tea Break for 15 Minutes.

(The House then adjourned at 11.59 AM for Tea)

12.20 ము. (The House re-assembled at 12.25 P.M of the Clock of the House and the Hon'ble Speaker was in the Chair.)

## లఘు చర్చ

## విద్యార్థులకు బోధనా రుసుము తిరిగి చెల్లింపు గురించి

MR. SPEAKER:- Please resume your seats. Now, Short Discussion on Fee Reimbursement to Students. Mr. S.A. Sampath Kumar.

**శ్రీ ఎస్.ఎ.సంపత్ కుమార్:-** అధ్యక్షా, సమాజంలో ఉన్న అనేక వర్గాల వారు ఫీజులు కట్టలేక చదువుకు దూరమౌతున్నారు. బీదరికం, వెనుకబాటుతనం వల్ల, నాణ్యమైన విద్యను అభ్యసించకపోవడం వల్ల వారు సరైన స్థాయికి ఎదగలేకపోతున్నారు. మరీ ముఖ్యంగా ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీలు., వంటి అణగారిన వర్గాల వారు సమకాలీన విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా, ఆర్థికంగా ఆ బరువును మోయలేరనే ఆలోచనతో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు స్వర్గీయ డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు ఒక దార్శకునిగా, విశాలమైన దృష్టితో బడుగు, బలహీనవర్గాలకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో ఫీజు రీయింబర్స్‌మెంట్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. 2008-2009వ సంవత్సరం నుంచి ఈ కార్యక్రమం అమలైంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, ఈ ప్రభుత్వం కూడా ఆనాటి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగించాలనే నిర్ణయం తీసుకున్నది. ప్రజల ఆలోచనా విధానాలకు అనుగుణంగా, సమాజంలో ఉన్న అసమానతలను, సామాజికంగా, విద్యాపరంగా, రాజకీయంగా, ఏ రకమైన అసమానతలు ఉన్నా ఆ అసమానతలను ఛేధించి అన్ని వర్గాలకు, అన్ని హక్కులు దక్కే విధంగా ప్రభుత్వ ప్రణాళికలు ఉండాల్సిన అవసరం ఉన్నది. అందులో భాగంగానే, ఈ రోజు ఫీజు రీయింబర్స్‌మెంట్ కార్యక్రమాన్ని కంటిన్యూ చేయాలనే ఆలోచనతో, ముందుకు పోవడం జరిగింది.

విద్య మీద వెచ్చించే ప్రతి రూపాయి ఖర్చుగా ప్రభుత్వాలు భావించకుండా , ఒక కుటుంబంలోని తల్లి, తండ్రి కూడా పిల్లల విద్య కొరకు పెట్టే పెట్టుబడిని ఖర్చుగా కాకుండా పెట్టుబడిగా చూడాలి. ఎందుకంటే ఈ పెట్టుబడే భవిష్యత్‌లో సమాజంలో అత్యున్నత స్థానానికి వారు ఎదగడానికి దోహదపడుతుంది. అప్పుడే మన తెలంగాణ రాష్ట్రం అన్ని రకాలుగా ఆర్థికంగా, సామాజికంగా, నైతికంగా అభివృద్ధి చెందుతుంది. ఈ ప్రభుత్వం ఈ విషయంలో ముందుకు వెళుతున్నందుకు సంతోషిస్తున్నాను. ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సామాజిక నేపథ్యాన్ని చూస్తే, సమాజంలో దాదాపు మూడు కోట్ల మంది అణగారిన వర్గాల వారు ఉన్నారు. యాస్కీ సర్వే ప్రకారం, 2011 జనాభా లెక్కల ప్రకారం మూడు కోట్ల ఆర్థై ఎనిమిది లక్షల, డెబ్బై ఆరు వేల, అయిదు వందల నలభై నాలుగు మంది తెలంగాణ రాష్ట్రంలో ఉన్నారు. దాదాపు 16శాతం ఎస్‌సిలు గతంలో ఉంటే, ప్రస్తుతం 17.45 శాతం మంది ఉన్నారు. దాదాపు పది శాతం ఎస్‌టిలు, 51శాతానికి పైబడి బిసిలు, 14శాతానికి పైబడి మైనారిటీలు ఉన్నారు. ఆ రకంగా ఈ వర్గాలకు అన్ని రకాలుగా తోడుగా ఉండి తల్లిదండ్రులకు ఆర్థికపరమైన భారం పడకుండా, ఫీజు రీయింబర్స్‌మెంట్ కార్యక్రమాన్ని ఒక చారిత్రాత్మక నేపథ్యంతో ఆ రోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఇంత పెద్ద మెజారిటీ వర్గాలను సంతృప్తి పరచి, వారికి నాణ్యమైన విద్యను అందిస్తూ ముందుకు పోయాము. ఈ మూడున్నర సంవత్సరాల్లో దాదాపు ఆరు సమావేశాల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ పై చర్చ జరిగింది. ఇది 8వ శాసనసభ సమావేశం.

12.30 ము. దాదాపు నాలుగు సమావేశాలలో ఫీజ్ రీయింబర్స్‌మెంట్ మీద మీ అనుమతితో నేను చర్చలో పాల్గొనడం జరిగింది. అనేక కళాశాలలకు చెందిన దాదాపు 14 లక్షల మంది విద్యార్థులు ఈ పాలసీ కింద లబ్దిపొందుతున్నారు. 6843 కళాశాలల్లోని విద్యార్థులు తెలంగాణ రాష్ట్రంలో ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌ను ఉపయోగించుకొంటున్నారు. ఈ విధంగా 14 లక్షల మందికి

నాణ్యమైన విద్య అందుతోంది. దాంట్లో దాదాపు 5550 వరకూ ప్రైవేట్ విద్యాసంస్థలుంటే 1293 గవర్నమెంట్ విద్యాసంస్థలున్నాయి. దాదాపు18-19 పర్సెంట్ గవర్నమెంట్ ఎడ్యుకేషనల్ ఇన్స్‌టిట్యూషన్స్‌కి, 81 పర్సెంట్ ప్రైవేట్ ఎడ్యుకేషనల్ ఇన్స్‌టిట్యూషన్స్‌కి ఈ డబ్బు చేరుతుంది. మూడున్నర సంవత్సరాలలో నాలుగుసార్లు నేను ఈ విషయంపై మాట్లాడాను. ఆరు సార్లు చర్చ చేశాము. అయినప్పటికీ మళ్లీ శాసనసభలో పేద, బడుగు, బలహీన వర్గాలకు సంబంధించి, అతిప్రధానమైన అంశమైన విద్య విషయంలో ప్రభుత్వ పరంగా సరైన ప్రోత్సాహం అందడం లేదు కాబట్టి మళ్లీ చర్చ జరిపే అవకాశం వచ్చినందుకు బాధ కలుగుతోంది. 6843 కళాశాలకు చెందిన 14 లక్షల మంది విద్యార్థులు, మెడిసిన్, ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ, బీఈడి, ఎంఈడి, వంది కోర్సులను అభ్యసిస్తున్నారు. మన తెలంగాణ విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా ఉపయోగపడే విధంగా ఉండాలని మనం భావిస్తున్నాము. జూన్, 2, 2014న మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. 2013-14 సంవత్సరం బడ్జెట్ అలకేషన్స్ అయిన తరువాత మనం అధికారంలోకి వచ్చాము. 2014-15, 2015-16, 2016-17 ఇప్పుడు కంటిన్యూ అవుతున్న 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. గౌరవ మంత్రి గారిచ్చిన నోట్‌లో ఉంది. మొదటి సంవత్సరం బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. అన్నీ పెండింగ్‌లోనే ఉన్నాయి. గణాంకాల విషయానికి వస్తే రూ. 4000 కోట్లు వివిధ కళాశాలలకు ఇవ్వవలసి ఉంది. ఈరోజు ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌పై అసెంబ్లీలో చర్చ ఉందని అందరికీ తెలుసు. ఆ చర్చ ఉందని ఆ రోజుకారోజు కొంత డబ్బు రిలీజ్‌చేసే అవకాశం ఉంటుంది. ఈ తరుణంలో కొంత డబ్బు రిలీజ్ అయితే ఆ ఫిగర్స్ ఛేంజ్ అయ్యే అవకాశం కూడా ఉంది. నాలుగు వేల కోట్ల రూపాయలు, వివిధ కళాశాలలకు, ఉన్నత విద్యకు సంబంధించి, విద్యార్థులకు అందవలసిన అవసరం ఉంది. నాకున్నటువంటి పరిమిత పరిజ్ఞానంతో చెబుతున్నాను. తెలంగాణ సమాజంలో అధికారుల మీద, ప్రజాప్రతినిధులపైన ఒత్తిడి ఉందంటే అది కేవలం ఫీజ్ రీయింబర్స్‌మెంట్ పైనే అని మనవి చేస్తున్నాను. 14 లక్షల మంది విద్యార్థులున్నారు. దాదాపు 6548 కళాశాలల యాజమాన్యం, కోట్ల రూపాయలు వెచ్చించి, ఒక సంస్థను నిర్మించి, ఆ సంస్థ ద్వారా మంచి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని అనుకున్నారు. అధ్యక్షా, ఎడ్యుకేషనల్ ఇన్స్‌టిట్యూషన్స్ అనేవి నాన్ ప్రాఫిటబుల్ ఆర్గనైజేషన్స్. 3,48,500 మంది సిబ్బంది ఈ కళాశాలల్లో పనిచేస్తున్నారు. అంటే లెక్చరర్స్, అటెండర్స్, క్లర్క్స్ ఎవరైనా సరే, ఆయా కాలేజీలలో పనిచేస్తూ, వారి కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఆ రకంగా లక్షలాది కుటుంబాలకు సంబంధించి ప్రధానమైన సమస్య తెలంగాణ రాష్ట్రంలో విలయ తాండవం చేస్తున్నది. గౌరవ మంత్రి గారిచ్చిన సమాధానం చూస్తే బాధ వేస్తోంది. ఇంతవరకూ ఏ ఫైనాన్షియల్ ఇయర్‌లో ఎంత కేటాయించాము, ఎంత డబ్బు ఇచ్చాము, ఎంత పెండింగ్ ఉంది అనే వివరాలకు సంబంధించిన క్లారిటీ లేదు. చట్ట సభలో శాసనసభ్యులకు ఇచ్చిన ఈ నోట్ చూస్తే, ప్రభుత్వం నిజంగా ఈ వర్గాలను ఆదుకుంటుందా, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ పథకాన్ని పటిష్టంగా ఇంప్లిమెంట్ చేస్తుందా, లక్షలాది మంది విద్యార్థులను మేధావులుగా, విద్యావంతులుగా, తెలంగాణ సంపదగా తయారు చెయ్యాలని ప్రయత్నం చేస్తుందా అనే అనుమానం కలుగుతుంది. ఈ విషయమై మంత్రి గారు క్లారిటీ ఇవ్వాలి. మనం 8వ శాసన సభ సమావేశంలోని 14 వరోజులో ఉన్నాము. దాదాపు 10 అంశాలపైన మనం చర్చించుకున్నాము. గుడుంబా నిషేదం అని, ఇంకేదో నిషేధమని ముఖ్యమంత్రి గారు గంట సేపు ప్రసంగించారు. 14 లక్షల మంది విద్యార్థులు, మూడున్నర లక్షల మంది ఉద్యోగులు, ఇంకా అయిదు లక్షల మంది ఇతర ఉద్యోగులు ఆయా ఆయా సంస్థలలో పనిచేస్తూ వారి కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఇన్ని లక్షల మంది జీవితాలతో ముడిపడిన ఈ సమస్య మీద చర్చ జరుగుతున్న ఈ సందర్భంలో, ఆ వర్గాల వారి బాధను వినడానికి, ఆ వర్గాలలో ఉన్న ఆవేదనను నివృత్తి చేయడానికి, ఆ వర్గాలకు సంబంధించి ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది అని ధైర్యం కల్పించడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో ఉంటే చాలా సంతోషించేవాళ్లం. Whatever we spent on Education …. కనుక, అటువంటి ప్రధానమైన అంశం మీద చర్చ జరుగుతున్న సందర్భంలో, సభలో ఉండవలసిన కనీస ధర్మం, బాధ్యత ప్రభుత్వ అధినేత కె. చంద్రశేఖర్ రావు గారికి ఉందని అంటున్నాను. ఆ వర్గాలలో ఉన్నటువంటి ఆవేదనను నివృత్తి చేయడానికి దయచేసి ముఖ్యమంత్రి గారు రావలసందిగా మీ ద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. 2014-15 వరకూ బడ్జెట్ అలకేషన్‌ని చూడండి. నేను కూడా ఆ వర్గం నుండి వచ్చినవాడినే. ప్రభుత్వ ప్రోత్సాహకాలుంటేే తప్ప ఆయా వర్గాల వారు ముందుకు వెళ్లలేరు. ప్రభుత్వం ఇచ్చిన అనేక స్కాలర్‌షిప్స్, స్టైపెండ్స్, రీయింబర్స్‌మెంట్‌ల ద్వారా పైకి వచ్చి, దేవుని దయ వల్ల , సోనియా గాంధీ గారి దయ వల్ల శాసనసభ్యునిగా ఇక్కడ ఉండి చెబుతున్నాను. మా ఎస్సీలకు ఇంతకు ముందు కేటాయించని బడ్జెట్ కేటాయించారు. అదే విధంగా బీసి, ఎస్టీ, మైనారిటీలకు పెద్దఎత్తున కోట్ల రూపాయలు కేటాయించారు. మా వర్గాల్లో మార్పు వస్తుంది, మా జీవితాలలో వెలుగు వస్తుందని సంతోషంగా బడ్జెట్ బుక్కులు పట్టుకొని వెళ్లాము. కాని బడ్జెట్ బుక్కుల మోత బరువుకైనంత ఖర్చు కూడా మాకు ఇంతవరకూ చేరలేదనదే మాత్రం ముమ్మాటికి వాస్తవం. బడ్జెట్ అలకేషన్స్‌కి, గ్రౌండింగ్ అయిన దానికి ఏ మాత్రం పొంతన లేదు.

నాల్గవ తేదీ గౌరవ సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ గారు ఇచ్చిన నోట్‌లో ఏం చెప్పారు? ఆ రోజు నేను ప్రశ్నించారు. 4-1-2017 న చర్చ జరిగింది. ఆ కాలుక్యులేషన్స్, ఫిగర్స్, అనుమానాలను నివృత్తి చేయడానికి ప్రయత్నం చేయలేని సందర్భంగా, అయిదవ తేదీనే బాధ్యతకగిలిన ప్రతిపక్ష పార్టీ సభ్యులిగా మేము ప్రశ్నించడం జరిగింది.

12.40 మ. చారిత్రాత్మకమైన, విప్లవాత్మకమైన మార్పులు తీసుకరావడానికి యావత్ భారతదేశంలో ఎక్కడా లేనటువంటి ఫీజు రీయింబర్స్‌మెంటు కార్యక్రమాన్ని ఈ రాష్ట్రంలో నెలకొల్పిన కాంగ్రెస్ పార్టీ తరపున బాధ్యతతో ప్రశ్నించాము. మేం అడిగిన ప్రశ్నకు సరైన జవాబు రాని పక్షంలో మీద్వారా శాసనసభకు, యావత్ తెలంగాణ ప్రజానీకానికి ఒక విషయాన్ని తెలియజేస్తున్నాను. దాదాపుగా రెండున్నర దశాబ్దాలుగా రాజకీయాలలో ఉండి ఎమ్మెల్యే, మంత్రి, ముఖ్యమంత్రి, జడ్.పీటీసి, ఎం.పీ.టీ.సి. వంటి వివిధ స్థాయిలలో వారికున్న పరిమితులేమిటి? వారికున్న అధికారాలేంటి? వారికున్న వెసులుబాట్లేంటి అని తెలిసిన వాడిగా చాలా ధైర్యంగా బయటికెళ్లి చెప్పాను. ఇదే విషయాన్ని ఆరోజు నేను సభలో ప్రస్తావిస్తే గౌరవ ముఖ్యమంత్రి గారు స్పందించి ముందుకొస్తే నాతోబాటు యావత్ తెలంగాణలో ఉండే 14 లక్షల మంది విద్యార్థులకు, వారి కుటుంబాలకు, కళాశాలల యాజమాన్యాలకు, ఆయా కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులకు సుమారు ఆరు మాసాల నుంచి అనుభవించే ఆవేదనను ముఖ్యమంత్రి గారు నివృత్తి చేయడంతోబాటు ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిలను క్లియర్ చేస్తారని సంతోషించారు. తేది.29.03.2016న సభాపతిగారి అనుమతితో ఆరోజు చర్చలో పాల్గొని విద్యార్థుల సమస్యలను విన్నవిస్తే ప్రభుత్వం తరపు నుంచి స్పందన వచ్చింది. ఈ శాసనసభలో గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు చెప్పిన మాటలు విని అత్యంత సంతోషపడిన వారిలో నేను కూడా ఒకడిని అనే విషయాన్ని గుర్తుచేస్తున్నాను. ఆరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు ఇదే సభలో మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంటు గురించి నేను మొన్ననే చెప్పాను. బకాయిలున్న మాట వాస్తవం. ఈ బకాయిలనేవి మాకు ఆంధ్రప్రదేశ్ నుంచి వారసత్వంగా వచ్చాయి. కాబట్టి ఈ సంవత్సరం ఫీజులు వచ్చే సంవత్సరం, వచ్చే సంవత్సరం ఫీజులు ఆపై వచ్చే సంవత్సరానికి అన్నట్లుగా ముందుకు వెళుతున్నారు. ఈ మధ్య బడ్జెట్ రిలీజ్ చేసినప్పుడు నేను ప్రత్యేకంగా ఫైనాన్స్ సెక్రటరీ గారిని ప్రత్యేకంగా కోరడం జరిగింది. ఎక్కడో ఒక దగ్గర మనం బకాయిలు పూర్తిగా క్లియర్ చేయకపోతే ఇబ్బందులపాలవుతాము. ఇది కరెక్టు కాదు. ఫైనాన్స్ కన్‌ఫ్యూజన్‌లు ఉంటాయి. ఈ కన్‌ఫ్యూజన్‌లు ఉండకూడదనే ఉద్దేశంతో ప్రయత్నం మొదలైంది. ఏదో ఒక ప్రయత్నం చేసి ముందు నేను అసెంబ్లీకి కమిట్ చేసినట్లుగా ఏప్రిల్ నెలాఖరు వరకు కచ్చితంగా ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిలు సరిచేసి ప్రతినెలా లేదంటే ప్రతి మూడు మాసాలకొకసారి ఫీజులు చెల్లించి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చేస్తామని నాడు ఈ సభకు గౌరవ ముఖ్యమంత్రి గారు హామీ ఇస్తే నేను, నాతోబాటు లక్షలాదిమంది బడుగు, బలహీన వర్గాలవారు ఆనందంగా పండగచేసుకున్నారు. మార్చి,29 తరువాతనే బడ్జెట్ పెట్టారు. బడ్జెట్‌లోనే ఏప్రిల్ మాసంలో క్లియర్ చేస్తామని చెప్పారు. కానీ ఇప్పటివరకు క్లియర్ చేయలేదు. ప్రభుత్వానికున్న ఆర్థిక వెసులుబాట్లు గానీ ఆర్థిక ఇబ్బందులు గానీ లేదంటే బడ్జెట్ అలకేషన్‌లో ఉండే కాంప్లికేషన్స్ వల్ల గానీ కాస్తో కూస్తో ఆసల్యమవుతుంది గానీ ఇంత దౌర్భాగ్యంగా రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ రూ.4వేల కోట్లు వివిధ కళాశాలలకు చెల్లించి విద్యార్థుల తదుపరి జీవితాలకు ఉపయోగకరంగా ఉండాల్సింది పోయి కేవలం రూ.250 కోట్లు, రూ.300 కోట్లు ఇచ్చి వేల కోట్లు బకాయిలు పెట్టి లక్షల మంది విద్యార్థులు చెప్పులరిగేలా కళాశాలల చుట్టూ తిరుగుతున్నారు. ఒకవైపు ఉద్యోగమిస్తామంటే ఉద్యోగాలిచ్చే ఏజెన్సీల చుట్టూ తిరుగుతున్నారు. ఇంకొకవైపు విద్యారుల సర్టిఫికేట్లు ఇవ్వక కళాశాలల చుట్టూ తిరుగుతున్నారు. ఆ సర్టిఫికేట్లు ఇవ్వాలంటే ఫీజు రీయింబర్స్‌మెంటు రావాలి, లేదంటే కట్టాల్సిన ఫీజు ఆ విద్యార్థి కట్టాలంటే ఒకవైపు ఆ విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన చూడలేక ఒకవైపు విద్యార్థులు మనోవేదనకు గురై ఉద్యోగాలిస్తున్న ఏజెన్సీల దగ్గరికెళ్లి ఉన్నటువంటి వాస్తవ పరిస్థితులను వెల్లడిస్తే వాళ్లు వినని పక్షంలో ఎటూ దిక్కుతోచని పరిస్థితులలో ఆత్మహత్యలు జరిగిన మాట వాస్తవమని మా దృష్టికొచ్చింది. మీద్వారా మళ్లీ ఒకసారి శాసనసభ దృష్టికి తీసుకొస్తున్నాను. లక్షలాది మంది విద్యార్థులకు సంబంధించిన సమస్యను నిర్లక్ష్యం చేయడం వలన ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి వచ్చిందనే విషయాన్ని తెలియజేస్తూ, గౌరవ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి గారు తేది.04.01.2017నాడు స్టేట్‌మెంటు ఇచ్చారు. ఇందులో చాలా గంభీరంగా చెప్పారు. మేం కూడా ఆశ్చర్యం వెలిబుచ్చాము. మేము ఆరోజే చెప్పిందేమిటంటే, అయ్యా, గౌరవ మంత్రిగారూ, ఈ శాఖలో ఇన్ని అబద్దాలతో, ఇంత పచ్చి మోసాలతో లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడకండి అని చెబితే కూడా మళ్లీ అలాంటి స్టేట్‌మెంట్‌నే పునరావృతం చేయడం చాలా దౌర్భాగ్యం. ఇలాంటి పరిస్థితులలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ శాసనసభా పక్షం తరపున, లక్షలాది మంది విద్యార్థుల తరపున, మూడున్నర లక్షల మంది సిబ్బంది తరపున యావత్ తెలంగాణ సమాజం వేచిచూస్తున్న ఈ గంభీరమైన సమస్య విషయంలో ముఖ్యమంత్రిగారు స్పందించిన విషయాన్ని ఉటంకిస్తూ ఆరోజే గౌరవ ముఖ్యమంత్రిగారి మీద ప్రివిలేజ్ మోషన్ కూడా ఇవ్వడం జరిగింది. ఏడాది క్రితం ముఖ్యమంత్రిగారు శాసనసభలో ఇచ్చిన హామీ నెరవేరకపోగా మళ్లీ

ఇప్పుడు మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంటు చూస్తే ఆరోజు ముఖ్యమంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంటుకు విరుద్ధంగా ఉన్నది. సభను తప్పుదోవ పట్టించారని గౌరవ ముఖ్యమంత్రి గారి మీదనే ప్రివిలేజ్ మోషన్ ఇచ్చామంటే ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది? మాకు ముఖ్యమంత్రి గారిమీద ఎలాంటి కక్ష లేదు. ఏ మాత్రం విభేదాలు లేవు. కానీ ప్రధాన ప్రతిపక్ష పార్టీగా లక్షలాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, యాజమాన్యాలకు సమాధానం చెప్పుకోవాల్సిన బాధ్యతను గుర్తించి ముఖ్యమంత్రి గారిమీద ప్రివిలేజ్ మోషన్ ఇస్తే అప్పుడైనా ఒత్తిడి వచ్చి ముఖ్యమంత్రిగారు, సంబంధిత శాఖామాత్యులు గ్రహిస్తారేమోనని ..........

**శ్రీ ఈటల రాజేందర్‌:-** అధ్యక్షా, గౌరవ సభ్యుడు ఆవేదనను ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నానని ఒకవైపు చెబుతూ మరొకవైపేమో దౌర్భాగ్య పరిస్థితి అనే మాటలు మాట్లాడుతున్నారు. స్వయంగా ముఖ్యమంత్రిగారి మీదనే ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేశామని చెబుతున్నారు. అసలు లెక్కలు చూసుకునే పెట్టారా అని అడుగుతున్నాను. రెండవది ***. ఒకవైపేమో ముఖ్యమంత్రి గారి ఔన్నత్యాన్ని కాపాడుతాము, ముఖ్యమంత్రి గారి ఛైర్‌ను గౌరవిస్తామని అంటునే ఈ రకంగా మాట్లాడటం *** గౌరవ సభ్యుడు గుర్తుపెట్టుకోవాలి.

**శ్రీ ఎస్.ఏ. సంపత్ కుమార్‌:-** అధ్యక్షా, నేను ముందే నా ఉపోద్ఘాతంలోనే చెప్పాను. నేను మొదటిసారి శాసనసభ్యుడిగా నాకున్న పరిమిత జ్ఞానంతో చెబుతున్నాను. U/r.168 of Rules of Procedures & Conduct of Business in the House అనే రూల్ ప్రకారం పెట్టాము. ఒకవేళ శాసనసభ రూల్స్, ప్రొసీజర్ బుక్‌లో ఉన్నటువంటివి తూ.చ తప్పకుండా చేస్తే అది సంస్కారమా, కుసంస్కారమా అనేది ప్రభుత్వ పెద్దలు ఆలోచన చేయాలి. ఇంకొకటి లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో వారి భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఒక గంభీరమైన సమస్య మీద ఒక బాధ్యత గల ప్రతిపక్షపార్టీగా స్పందిస్తే దానిని కుసంస్కారముని అంటే అది మాకు తెలియదు గానీ ఎవ్వరు ఏమనుకున్నా ఈ తెలంగాణ రాష్ట్రంలో విలయ తాండవం చేస్తున్న విద్యార్థుల, యువకుల, తల్లిదండ్రుల, యాజమాన్యాల, సిబ్బంది మొదలైన వారి ఆవేదనలో కాంగ్రెస్ పార్టీ పాలుపంచుకోవడానికి బాధ్యత కలిగిన ప్రజాప్రతినిధిగా ఎటువంటి అనుమానం లేదు. మా ఆవేదన మంత్రిగారి కళ్లకు కుసంస్కారంగా కనబడుతుండొచ్చు. కానీ సత్యంగా, నిజాయితీగా రాజకీయాలు చేసే మేం మాత్రం లక్షలాది మంది జీవితాలకు అండగా నిలబడతామని మనస్సాక్షిపూర్వకంగా నమ్మాము కాబట్టే శాసనసభను వేదికగా చేసుకొని వారందరి ఆర్తనాదాలను శాసనసభ సాక్షిగా పెట్టి అర్థవంతంగా చర్చ జరిగి దానికి ఫలితం రావాలని కోరుకుంటున్నాము. ఇప్పటికి కూడా లక్షలాధి మంది తరపున నేను ఆ వర్గాల నుంచి వచ్చిన వాడిగా కోరుతున్నదేమిటంటే ప్రభుత్వం సహాయం అందిస్తే తప్ప ముందుకు పోలేమనే ఆవేదన ఉన్నవాడిని గనుక తప్పనిసరిగా మరొక్కసారి రెండు చేతులు జోడించి ఆ లక్షలాది మంది విద్యార్థుల తరపున విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం పెద్ద మనసుతో ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిలను విడుదల చేయాలని కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారిమీద 5వ తేదీన ప్రివిలేజ్ మోషన్ సభాపతి గారికి ఇచ్చాము. దాని తరువాత గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారి స్వహస్తాలతో సంతకం చేసి నాకు ఇన్విటేషన్ పంపించారు. అయ్యా గౌరవ శాసనసభ్యులూ ప్రగతిభవన్‌కి రాండి, భోజనం చేసుకుని ఎస్సీ, ఎస్టీల గురించి మాట్లాడుకుందామని రాశారు. మేం ముఖ్యమంత్రి గారి ఆహ్వానాన్ని మన్నించి ప్రగతి భవన్‌కి వెళ్లి అనేక రకాల దళిత, బడుగు, బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కొరకు చర్చించడం జరిగింది.

**12.50 మ.** జనవరి 27వ తేదీన, గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారి సమక్షంలో ఉప ముఖ్యమంత్రి గారు కూడా ఉన్నారు. మీరు పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం, ఎస్సీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయడం ఆనందకరం. ప్రభుత్వం మనల్ని ఆదుకోవడానికి ముందుకు వచ్చిందని, మన కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుందని మా ప్రజలకు కూడా మేము చెబుతాము. ఇది విద్యార్థుల భావి జీవితాలతో ముడి పడింది. చదువు ముగించిన విద్యార్థులకు సర్టిఫికేట్స్ ఇవ్వకపోవడం వల్ల ఉన్నత విద్య అభ్యసించే వీలు లేదు, ఉద్యోగాలు వచ్చే వీలు కూడా లేదు. పాసైన సర్టిఫికేట్స్ లేకపోవడం వల్ల విద్యార్థులు ఎటు కూడా అడుగేయ లేకపోతున్నారు. పాసైన సర్టిఫికేట్స్ కావాలంటే లక్షల రూపాయలు కట్టాలి. కావున, విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలని ఇవ్వాలని కోరగా "ఉప ముఖ్యమంత్రి గారి సమక్షంలో ముఖ్యమంత్రి గారు వీలైనంత తొందరగా క్లియర్ చేస్తాం" సంపత్ అని చెప్పిన తరువాత, నాకు నమ్మకం కల్గింది. మాకు బడ్జెట్‌లో నిధులు కేటాయించినందుకు గౌరవ ఆర్థిక మంత్రి గారిని అభినందిస్తున్నాను. We all appreciated the Government. We were very happy that day. మా జాతికికేటాయించినకోట్లాది రూపాయలు దారి మళ్లించబడ్డాయని పుంకాను పుంకాలుగా వచ్చిన వార్తలను నివృత్తి చేసుకోవడానికి, సెక్రటేరియట్ మెట్లు, మెట్లు, ఫ్లోర్, ఫ్లోర్, పేషి, పేషికి తిరిగి తెచ్చిన కాగితాలను మీకు అందించాను. కోట్లాది రూపాయలు దారి మళ్లాయి. మా కోసం ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ప్రభుత్వానికి వెసులుబాటు ఉన్నప్పుడు, ప్రధానమైన అంశాలు ఉంటే మా నిధులను తీసుకోవచ్చు. దానికి మేము కూడా సహకరిస్తాము, సంతోషిస్తాము. మా వర్గాలను సముదాయిస్తాము.

*Expunged as ordered by the Chair

నేను మాట్లాడే ప్రతి మాటకు అఫీషియల్ డాక్యుమెంటరి ఎవిడెన్సీ ఉంది. ఆ వివరాలను మీకు పంపిస్తాను. జీ.ఓ.నెం.230 శ్రీరామ చంద్ర స్వామి దేవస్థానం ఖమ్మం, జీ.ఓ.నెం.290, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రుల అనుమతితో అభివృద్ధి కోసం రూ.50 కోట్లు మా ఫీజు రియింబర్స్‌మెంట్ కోసం కేటాయించిన వేల కోట్ల రూపాయలు మాకు కాకుండా వేరే వాళ్లకి అప్పనంగా డైవర్ట్ చేశారని చెప్పడాన్ని జీ.ఓ.ల సాక్ష్యంగా చెబుతున్నాను. హైదరాబాదులోని 7 ప్రాంతాల్లో సీ.సి. రోడ్లకు జీ.ఓ.నెం. 369 ద్వారా రూ.50 కోట్లు, జడ్చర్ల నియోజకవర్గంలో 29 బిటి రోడ్లకు రూ.43 కోట్లు డైవర్ట్ చేశారు.

**శ్రీ ఈటల రాజేందర్:–** అధ్యక్షా, ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి అడిగితే సమాధానం చెబుతాము. మళ్లీ మీరు ఎస్సీ, ఎస్టీ నిధుల గురించి అడిగితే సమాధానం ఉంటుందా? ఈ విషయాల గురించి ఇంకో ఫామ్‌లో రండి. ఇన్ని రోజులు చర్చించి సమాధానం చెప్పిన తరువాత పాడిందే పాడుతాననే పద్ధతి మంచిది కాదు.

**మిస్టర్ స్పీకర్:–** సంపత్ గారు సబ్జెక్టు గురించి సూటిగా మాట్లాడండి.

**శ్రీ ఎస్.ఎ. సంపత్ కుమార్:-** అధ్యక్షా, నేను కొత్తగా ఎన్నికైన శాసన సభ్యుణ్ణి, చిన్న వాణ్ణి, నేను చెబితే వినరు, నమ్మరు. కావున, గౌరవ కేంద్ర మంత్రి లోక్‌సభ సాక్షిగా చెప్పిన వివరాలను చెబుతున్నాను. లోక్‌సభని, కేంద్ర మంత్రులను గౌరవించే వారైతే, ఆ చట్ట సభలో చెప్పిన విషయాలను ఈ చట్ట సభ గౌరవించేట్లైతే ఆ వివరాలను చెబుతాను. Lok Sabha Union Minster of State for Ministry of Planning, Rao Inderjit Singh has said that the Telangana Government had not spent even a single rupee on welfare of backward classes in the 1st quarter of fiscal policy 2015-16.

**మిస్టర్ స్పీకర్:–** సంపత్ గారు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కి కన్ఫైన్ సూటిగా మాట్లాడండి. మీరు మంచి సబ్జెక్టు గురించి మాట్లాడుతున్నారు. మీకు ప్రభుత్వం ద్వారా కావాల్సిన సమాచారాన్ని అడగకుండా ఎక్కడి విషయాలో అడిగి మీ టైమ్, మనందరి టైమ్‌ని వేస్ట్ చేస్తున్నారు.

**శ్రీ ఎస్.ఎ. సంపత్ కుమార్:-** అధ్యక్షా, ఇంగ్లీషులో చదివినందుకు రిలవెంట్ కాదని అనుకుంటున్నారేమో గానీ, ఇది ప్యూర్‌లీ రిలవెంట్. ఇది రిలేటెడ్ సబ్జెక్ట్ సార్.

**శ్రీ కడియం శ్రీహరి:–** అధ్యక్షా, సంపత్ గారూ మొదటి సారి శాసనసభ్యుడ్ని అని మీరే అన్నారు. మీరు అంత స్వీపింగ్‌గా మాట్లాడకూడదు. ఇంగ్లీషు అర్థం కాకపోతే అనే పదం ఏమిటి? ఇక్కడ ఉన్న వాళ్లకు ఇంగ్లీషు రాదా, మీ ఒక్కరికే ఇంగ్లీషు వస్తుందా? You have to take back your words. ఆ విధంగా మాట్లాడ కూడదు. సీనియర్ శాసన సభ్యులు జీవన్ రెడ్డి గారు, గీతారెడ్డి గారు, వెంకట్ రెడ్డి గారు ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి లఘు చర్చకు కోరగా ఆ విషయమై ఈరోజు మీరు లఘు చర్చకు అనుమతిచ్చారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎస్సీ, ఎస్టీ, బిసి, జనరల్ అభ్యర్థులందరికి సంబంధించినది. ఆ పర్టిక్యులర్ సబ్జెక్టుకు కన్ఫైన్ మాట్లాడండి. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల సంక్షేమం పై మీకు ప్రేమ ఉంటే ఆ విషయమై ప్రత్యేకంగా లఘు చర్చకు రండి, తప్పకుండా ఆ విషయాలపై చర్చిద్దాము. బలహీన వర్గాల సంక్షేమంపై ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుంటే, ఆ విషయాల గురించి లఘు చర్చకు లేవనెత్తేందుకు మీకు చిత్తశుద్ధి ఉండాలి కదా. ఆ అంశాలను టేకప్ చేయాలని మీరు స్పీకర్ గారిని ఇప్పటివరకు అడగలేదు. ఇప్పుడు సంపత్ గారు ఉపన్యాసం చెప్పడం సరైనది కాదు. సబ్జెక్టుకు కన్ఫైన్ మాట్లాడాలని మీ ద్వారా ఆ సభ్యుడ్ని కోరుతున్నాను. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కి సంబధించిన సూచనలు, సలహాలు ఇస్తే మా ముఖ్యమంత్రి గారు, మా ఫైనాన్స్ శాఖ మంత్రి గారు సవివరంగా సమాధానం చెబుతారు. మీరు సబ్జెక్ట్‌ని డీవియేట్ కాకుడదు.

**శ్రీ ఎస్.ఎ. సంపత్ కుమార్:-** అధ్యక్షా, గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు దళితుల అభివృద్ధి, సంక్షేమం గురించి మేము లఘుచర్చకు అనుమతి కోరాము. ఆ విషయమై మీకు ఐడియా లేదనుకుంటాను. దళితులకు సంబంధించి రెండు ప్రశ్నలు వస్తే మంత్రులు మమ్మల్ని బ్రతిమిలాడి రేపు గానీ ఎల్లుండి గానీ పెట్టుకోమని వాటిని పోస్ట్‌పోన్ చేయించిన విషయాన్ని మేము కాదనడం లేదు. ఫస్ట్ క్వార్టర్‌లో ఎస్సీ, ఎస్టీ, బిసిలకు సంబంధించి బడ్జెట్ అలకేషన్స్ ఉన్న ప్పటికీ, ఆయా వర్గాల కోసం ఒక్క రూపాయి కూడా తెలంగాణ ప్రభుత్వం ఖర్చు పెట్టలేదని పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి రావు విశ్వజిత్ గారు మాట్లాడిన విషయాన్ని మీకు ఉతంకించాను. నేను చినోడ్ని, జూనియర్‌ని అని అంటారని పార్లమెంట్‌లో మాట్లాడిన విషయాలను చెప్పాను. ఉప ముఖ్యమంత్రి గారు మేము ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యేలము. మేము ఏమైన అంటే మీకు అంత భయం ఎందుకు?

**శ్రీ కడియం శ్రీహరి:–** సంపత్ గారు మిమ్మల్ని ఏమి అనడం లేదు. మిమ్మల్ని చూస్తే నాకు భయమా, అంత సీన్ లేదు సంపత్, దాన్ని వదిలేద్దాము. ఫస్ట్ క్వార్టర్‌లో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలకు సంబంధించి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయడం లేదని అంటున్నారు. ఒక్క రూపాయి కూడా రిలీజ్ చేయకపోతే స్కూళ్లు, రెసిడెన్షియల్ హాస్టల్స్ ఏవిధంగా పని చేస్తాయి, మిగతా సంక్షేమ కార్యక్రమాలు ఏవిధంగా పని చేస్తాయో చెప్పండి? ఎవరో మాట్లాడారని మీరు ఇక్కడ మాట్లాడుతున్నారు. ఫస్ట్ క్వార్టర్‌లో ఒక్క రూపాయి కూడా రిలీజ్ కాకపోతే వారి మెస్ ఛార్జెస్, ఉపాధ్యాయుల శాలరీస్,

విద్యార్థులకు వసతులు ఎక్కడి నుంచి వస్తాయని అనుకుంటున్నారు. ఎవరో తెలియక మాట్లాడిన దానిని తీసుకువచ్చి ఇక్కడ మాట్లాడితే ఎలా? ఫస్ట్ క్వార్టర్‌లో డబ్బు రిలీజ్ కాకపోతే ఇవన్నీ ఏవిధంగా పని చేస్తాయని మీలో మంత్రులుగా పని చేసిన వారినడగండి వారికి తెలుసు. వారు మాట్లాడింది కరెక్టు కాదు. వారు ఏ సందర్భంగా, ఏ విషయంలో మాట్లాడరనేది తెలుసుకుని మీరు మాట్లాడితే బాగుంటుంది.

**శ్రీ ఎస్.ఎ. సంపత్ కుమార్:-** అధ్యక్షా, పెద్దలు అనుభవంతో చెప్పిన దానికి సంతోషం. ఫస్ట్ క్వార్టర్ అంటే మూడు నెలలు. ఆ మూడు నెలలు ఎట్లా పని చేశాయి, వారికి జీతాలెలా వచ్చాయని అన్నారు. సార్, ఐదు, ఆరు నెలలుగా జీతాలు పెండింగ్ ఉన్నాయి. పెండింగ్ జీతాల కోసం రోడ్లపై పడి ధర్నాలు చేస్తున్నారు. మాకు అది కనబడుతోంది. మీకేమో సుఖంగా, సంతోషంగా ఉన్నది కనబడుతోంది. బాధలు, ఆరు నెలలుగా జీతాలు రాని విషయాలు మాకు కనపడుతున్నాయి. మీరు గంట సమయం ఇచ్చినట్లైతే అన్ని వివరాలను కూడా చెబుతాను. పార్లమెంట్‌లో చెప్పింది, సంపత్ కుమార్ అసెంబ్లీలో చెప్పింది, కేంద్ర మంత్రి రావు ఇంద్రజిత్ గారు చెప్పింది కూడా తప్పా? Centre for Budget and Governance Accountability. కేంద్ర ప్రభుత్వ అటానమస్ బాడీ. The very sanctity of the ......

(మైక్ కట్ చేయబడింది)

1.00 మ. **శ్రీ ఈటల రాజేందర్ :** అధ్యక్షా, గౌరవ సభ్యులు కొత్త వారు కాబట్టి, పాత సభ్యుల వద్ద నుండి సమాచారం సేకరించుకుని మాట్లాడే పద్ధతిని నేర్చుకోవాలి. ఏ దళిత జాతి గురించైతే మీరు మాట్లాడుతున్నారో ఆ దళిత బిడ్డలు కాంటింజెంట్ ఉద్యోగులు కాదు. మీ హయాంలో 1650 రూపాయలకు పార్ట్‌టైమ్ పని చేసే వారి మీద కనీసం కనికరం చూపించకుండా వెట్టి చాకిరి చేయించుకుని మనుషుల్ని మనుషులుగా గుర్తించని వారు, పేద వారి కళ్లల్లో మట్టి కొట్టిన మీరు ఈరోజు మాట్లాడుతున్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత చిన్న చిన్న జీత భత్యాలు తీసుకున్న వారికి హానరోరియం రూపంలో గానీ, మరో రూపంలో గానీ ప్రతి నెల ప్రభుత్వ ఉద్యోగికి ఇచ్చిన విధంగా, వారికి కూడా జీతం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని వారు మరిచిపోతున్నారు. మీ పుణ్యమా అని ఎంత దౌర్భాగ్యమైన పరిపాలన అందించారో ప్రజలందరికీ తెలుసు. దయ చేసి మీరు అటువంటి వచనాలు వల్లించకండి. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాతే పేద ప్రజల గురించి, అణగారిన వర్గాల గురించి, వాళ్ల కడుపు గురించి తెలంగాణ ప్రభుత్వం ఆలోచిస్తోందన్న మాటను మర్చేపోవద్దు. ఫీజు రీ-ఇంబర్స్‌మెంటు గురించి మాట్లాడితే సమాధానం చెప్తాము. గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడిన ఒక్క మాటకైనా మీ దగ్గర సమాధానం ఉందా అని అడుగుతున్నాను. పారిపోతున్నారు మీరు. సమాధానం చెప్పే సత్తా కూడా మీకు లేదు.

(కొంత మంది కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం)

**శ్రీ ఎస్.ఎ. సంపత్ కుమార్:-** సర్ నేను మళ్లీ చెప్తున్నాను. నూతన ఎమ్.ఎల్.ఏ.నని వాళ్లే అంటున్నారు. ముగ్గురు, ముగ్గురు మంత్రులు లేచి తికమక చేస్తున్నారు. నేను మాట్లాడిన అంశానికి డాక్యుమెంటరీ ఎవిడెన్స్ ఉంది. వాళ్లేమో అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రి గారూ, మీరే సాక్ష్యం సర్. 14లక్షల విద్యార్థుల తరఫున నేను అడుగుతున్నాను. ముఖ్యమంత్రి గారు మాట్లాడింది, పార్లమెంటులో జరిగింది చెప్తే తప్పా సర్, "శాసనసభ రూల్స్ అండ్ ప్రొసీజర్ బుక్‌లోని రూల్ 180" గురించి చెప్పడం తప్పా సర్? మొదటి సారి ఎమ్.ఎల్.ఏని అయినప్పటికీ గౌరవ మర్యాదలతో ఉంటున్నానని దానిని ఆసరాగా చేసుకుని ఏదోదో మాట్లాడితే అది కరెక్ట్ కాదు. ప్రైవేటు కళాశాలల్లో ఉన్న లక్షలాది విద్యార్థులు ఆత్మ హత్యలు చేసుకున్నారు, లేకుంటే వారి తల్లిదండ్రులు ఇబ్బంది పడ్డారు అనే విషయానికి మీ వద్ద ఏమైనా ఉపశమనం ఉన్నా, లేక వారికి స్వాంతన చేకూర్చడనికి మీరేమైనా పనులు చేపడితే మేము కూడా మా వంతు ప్రయత్నం చేసేవాళ్లం. కానీ, ఆ విధమైన ప్రయత్నం మీరు చేయలేదు.

ఈటల రాజేందర్ అన్నా మీరూ, నేను హాస్టల్లో చదువుకుని వచ్చాము. కాబట్టి, అటువంటి పిల్లల మీద ఉన్న బాధతో మాట్లాడుతున్నాను. 358 కోట్ల రూపాయలు ఆర్థిక శాఖ మంత్రి గారు రిలీజ్ చేశారనగానే, చాలా మంది విద్యార్థులు మా కాలేజీలకు కూడా డబ్బులు వస్తాయేమో, మా సర్టిఫికేట్లు కూడా వస్తాయేమోనని అనుకున్నారు. కానీ, ఏమి జరిగింది, 257కోట్ల రూపాయల నిధులకు టోకన్లు ఇచ్చి ఆపేశారు. డబ్బులు రిలీజ్ చేస్తున్నట్లు పేపర్లలో ప్రకటన వచ్చిన, తరువాత టోకన్లతో ఆపేస్తున్నారు. ప్రభుత్వానికి వెసులుబాటు ఉన్నంతగా పనులు చేయాలి. ఆందోళనతో విద్యార్థులంతా రోడ్డు మీదకి వచ్చి ధర్నాలు చేస్తుంటే, తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని రాజకీయ సంఘాలు వారికి మద్దతు తెలుపుతూ ఉంటే, ఈ ఫీజు రీ-ఇంబర్స్‌మెంటు అంశం అంత ముఖ్యమైనది కాదు, అప్రధానమైన అంశాల్లో ఉంది, ఇది ప్రధాన్యతా అంశం కాదని గౌరవ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు గారు అన్నారు. తెలంగాణ ఉద్యమానికి, బలిదానాలకు, బంద్‌లకు, మీ తండ్రి ముఖ్యమంత్రి గారికి, మంత్రులకు, ఇతరత్రా కార్యక్రమాలకు విద్యార్థులు కావాలి. కానీ, ఫీజు రీ-ఇంబర్స్‌మెంటు అంశం మాత్రం అప్రధానం అంటుంటే బాధగా ఉంది. నాణ్యమైన విద్యనభ్యసించడానికి కార్పొరేట్ కళాశాలల్లో చదువుకునే విద్యార్థులకు

ఫీజు రి-ఇంబర్స్‌మెంట్ రాక ఆత్మహత్యలు చేసుకుని విద్యార్థులు చనిపోతున్నారు, పిల్లల భవిష్యత్తు అంధకారమైపోతోందని తల్లిదండ్రులు కూడా ఆత్మహత్యలు చేసుకుంటున్న సందర్భాలు ఉన్నప్పుడు ఒక్క పిల్లవాడిని గాని, తల్లిదండ్రులను గాని మీరు పరామర్శించలేదు. కానీ, నారాయణ గారి కొడుకు చనిపోతే,..............

(మైక్ కట్ చేయబడింది.)

అధ్యక్షా, లక్షలాది మంది బీద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల గురించిన ఆవేదనను చెప్పాల్సిన బాధ్యత మా మీద ఉన్నది. నారాయణ కళాశాలలోని విద్యార్థులు చనిపోతే మీరు వెళ్లలేదు. కాని, నారాయణ గారి కొడుకు చనిపోతే మాత్రం వెళ్లారంటే కొంత బాధగా ఉంది. 14 లక్షల మంది విద్యార్థులు, 3½ లక్షల మంది అధ్యాపకులు, దాదాపు లక్ష మంది యాజమాన్యం, లక్షలాది కుటుంబాల తరపున శాసన సభ సాక్షిగా 29.3.2016 నాడు గౌరవ ముఖ్యమంత్రి గారు శాసన సభలో ఇచ్చిన హామీ మేరకు జీరో డౌన్ చేసి, పూర్తిగా ఫీజు రీ-ఇంబర్స్‌మెటు చేసి, రాబోయే రోజుల్లో 3 నుండి 6 నెలల్లో ఫీజు రి-ఇంబర్స్‌మెంట్ ప్రభుత్వం చేస్తుందని నమ్మకం కలిగించాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉంది. బడ్జెట్‌లో కేటాయించిన డబ్బులు, వారికి అప్రధానమైనవి, కానీ ప్రజలకు ప్రధానమైనవి వేరే పథకాలకు డైవర్ట్ అవ్వకుండా మా బడ్జెట్టు, మా న్యాయం, మా హక్కులు మాకు కలుగజేయమని ప్రజలందరి పక్షాన డిమాండ్ చేస్తున్నాను. లేని పక్షంలో అందరి ఉసురు ఈ శాసన సభ పోసుకుంటుంది. ఎందుకంటే ముఖ్యమంత్రి గారు శాసన సభలో ఇచ్చిన మాటకు...........

(మైక్ కట్ చేయబడింది.)

**శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ :** అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు వ్యవసాయ రంగానికి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో, విద్యకు కూడా అంత ప్రాధాన్యత ఇస్తున్న సంగతి సభ్యులు గమనించాలి. గతంలో కాలేజీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. కోళ్ల ఫారాల్లో, పాడు పడిన షెడ్లలో కాలేజీలు ఏర్పాటు చేసుకుని, కేవలం ఫీజులు వసూలు చేస్తూ, ఏ మాత్రం నాణ్యతలు పాటించకుండా డిగ్రీ చదువుకున్న విద్యార్థులు ఇంజనీరింగ్ అయిపోయిన తరువాత చిన్న ఇంటర్వ్యూకి వెళ్లినా సెలెక్ట్ కాలేని పరిస్థితి ఉండేది.

1.10 ప. ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌లోని కానిస్టేబుల్ పోస్టుల కోసం వందల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు దరఖాస్తు చేసుకున్న విషయాన్ని అదే విధంగా ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులకు ఎందుకు రావడం లేదనే విషయాన్ని ముఖ్యమంత్రి గారు గమనించారు. కానీ జనాభాలో ప్రభుత్వ పరంగా ఒక శాతం మాత్రమే ఉద్యోగాలు వుంటాయి. అమెరికా వంటి దేశాల్లో కూడా ప్రైవేట్ సంస్థలపై ఎక్కువ మక్కువ చూపుతూరు. ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులు అమెరికాలోని షాపుల్లో పని చేస్తున్నారు. దుబాయ్‌లో పెట్రోల్ బంకుల్లో పని చేస్తున్నారు. ఇక్కడ కూడా చిన్న చిన్న ఉద్యోగాలకు ఇంజనీరింగ్ విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటున్నారు.

కళాశాలలకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కళాశాలల్లో అకడమిక్ లెక్చరర్లు లేని విషయాలను ముఖ్యమంత్రి గారు గమనించారు. గతంలో కేవలం వారికి సంబంధించిన నాయకుల్ని మెప్పించడానికి ఫీజు రీఇంబర్స్‌మెంట్ మంజూరు చేసుకుని, విడుదల చేసుకుని కొత్త కళాశాలలను పెట్టుకోవడం తప్ప విద్యా ప్రమాణాలు పెరగ లేదని వారు గమనించారు. ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీల్లో వున్న పేద విద్యార్థులకు, విద్య పునాదిలాంటిది. కనుక కే.జీ టు పి.జి. విద్యని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి అమలు చేయాలని భావించారు. కనుక ఫీజు రీఇంబర్స్‌మెంట్‌ను కొనసాగించాలనే ఉద్దేశంతో సమర్థవంతంగా నిధులు విడుదల చేసిన పరిస్థితిని చూస్తున్నాము. ఇంత వరకు మాట్లాడిన నాయకులకు నిజంగా విద్యార్థులపై ప్రేమ వుంటే, రాష్ట్రం ఏర్పడకముందు రూ. 3,200 కోట్ల బకాయిలు ఎందుకు పెండింగ్‌లో పెట్టారని అడుగుతున్నాను. ఫీజు రీఇంబర్స్‌మెంట్‌కు, విద్యార్థులకు సంబంధం లేదు, ప్రభుత్వానికి, కాలేజీ యాజమాన్యానికి మధ్యలో వున్న సంబంధం, కాని విద్యార్థులతో సంబంధం వున్నట్లు వారు తప్పుదోవ పట్టిస్తున్నారు. ఈ రాష్ట్రంలో ఎక్కడైనా ఫీజు రీఇంబర్స్‌మెంట్ జరగనందున కాలేజీకి విద్యార్థుల్ని రావద్దన్న సంఘటనలు వున్నాయా అని అడుగుతున్నాను. వారి హయాంలో కాలేజీ పిల్లల్ని ఉసి గొలిపి, గొడవలు చేయించి, వాళ్ల కాలేజీలకే నిధులు విడుదల చేసుకున్న పరిస్థితుల్ని ఆరోజు చూశాము.

మా ప్రభుత్వంలో కళాశాల యాజమాన్యం, విద్యార్థికి ఫీజు రీఇంబర్స్‌మెంట్ చెల్లించలేదని చెబితే, కచ్చితంగా మా ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారు చర్యలు తీసుకుంటారు. కాని అటువంటి విషయాలు జరగనప్పటికీ, అపోహలు సృష్టిస్తూ ఎంతో విద్యార్థులపై ఎంతో ప్రేమ వున్నట్లు మాట్లాడడం ఎంత వరకు సబబు అని అడుగుతున్నాను. రూ.3,200 కోట్ల బాకీ ఎవరు కట్టారని అడుగుతున్నాను. గతంలో పుట్టగొడుగుల్లా వున్న కళాశాలల్లో రాష్ట్రం ఏర్పడిన తరువాత, పాత బాకీని కలుపుకుని రూ.4,260కోట్ల పైచిలుకు బకాయిని, తొలుత రూ.1200కోట్లు, ఆ తరువాత 2016లో రూ. 361కోట్లు ఇంత పెద్ద ఎత్తున విడుదల చేసిన చరిత్ర సమైక్య ఆంధ్రప్రదేశ్ చరిత్రలో వుందేమో చూడమని చెబుతున్నాను. ఇన్ని వేల కోట్ల రూపాయలను విడుదల చేశాము. అదేవిధంగా విద్యను వ్యాపారంగా చేసుకుని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న వారి కోసం టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశాము. మా ప్రభుత్వంలో వున్న నాయకులకు కొన్ని కళాశాలలు వున్న వాటిపై కూడా చర్యలు

తీసుకుని, నిష్పక్షపాతంగా పార్టీలకతీతంగా నాణ్యత లేని కళాశాలల్ని మూసివేసి నాణ్యమైన విద్యను ఈరోజు ఇస్తున్నాము. గతంలో కాంగ్రెస్ నాయకులు కళాశాలల కోసం పర్మిషన్స్ తీసుకుని, ఫీజు రీఇంబర్స్‌మెంట్ ద్వారా నిధులు విడుదల చేసుకున్న సంఘటనలను పత్రికల్లో చూశాము. ఆ విషయాలన్నీ మర్చిపోయారు. అదేవిధంగా ఉస్మానియా యూనివర్సిటీ దగ్గర ముళ్ల కంచె వేసినప్పుడు ఈ ప్రేమ ఎక్కడికి పోయిందని అడుగుతున్నాను. ఆర్ట్స్ కళాశాల దగ్గర విద్యార్థులు ధర్నా చేసుకోవడం కోసం టెంట్ వేయలేని పరిస్థితుల్ని చూశాము. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు ఫీజు రీఇంబర్స్‌మెంట్ చేయనందున ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు, ఫీజు రీఇంబర్స్‌మెంట్ కోసం ఛలో అసెంబ్లీ ముట్టడి పెట్టిన కార్యక్రమాలు కూడా వున్నాయి. విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న చరిత్ర ఏ ప్రభుత్వానికైనా వుందా అని అడుగుతున్నాను. ఆ రోజు మీరు సమర్థవంతంగా విద్యావ్యవస్థపై దృష్టిపెట్టి కళాశాలలు, హాస్టళ్లు సక్రమంగా పని చేసే విధంగా చేసి వుంటే, ఈ రోజు పేద జాతి విద్యార్థులకు ఈ దుస్థితి వచ్చేదా అని అడుగుతున్నాను. విద్యార్థులపై ప్రేమ మీకే వున్నట్లు, ఈ ప్రభుత్వానికి లేనట్లు, కళాశాల యాజమాన్యాలు అడగాల్సిన విషయాలను, అసలు సంబంధం లేని విషయాలను వీరు అడుగుతున్నారు. ముఖ్యమంత్రి గారు అన్ని విషయాలను తెలుసుకోవాలన్న ఉద్దేశంతో ఇంటికి పిలిచి భోజనం పెట్టి కార్యక్రమాలను ఏ విధంగా అమలు చేద్దామని అడగడం తప్పా అధ్యక్షా. అదేవిధంగా ఇచ్చిన సలహాలు అమలౌవుతున్నాయో, లేదో గమనించకుండా వారు మాట్లాడుతున్నారు. వారి ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు సర్టిఫికెట్లు, టి.సిలు ఇవ్వకుండా, విద్యార్థుల్ని కళాశాలల నుంచి వెళ్లగొట్టిన పరిస్థితుల్ని చూశాము. ఈరోజు ఆ దుస్థితి లేదు, ఎక్కడైనా ఇటువంటి సంఘటనలు వుంటే వారిని చూపించమనండి. వాటిపై చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా వున్నావము. గతంలో మా ప్రభుత్వం చాలా చేసిందని వారనుకుంటున్నట్లున్నారు.

కనుక కొన్ని లెక్కల్ని చెప్పదలచుకున్నాను, తప్పునుకుంటే, వారు అడిగే ప్రశ్నలకు తరువాత సమాధానమిస్తాను. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వృత్తి పరమైన కోర్సులకు మెయిన్‌టెనెన్స్ ఛార్జీలు 60 శాతం, డేస్కాలర్స్‌కు 40 శాతం, పి.జి కోర్సులకు 120 శాతం పెంచింది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పెంచలేదని, పట్టించుకోలేదని అన్నారు. కనుకనే ఈ విషయాలను తెలియజేస్తున్నాను. ఫీజు రీఇంబర్స్‌మెంట్ అంటే, కళాశాలలకు ఇచ్చే రీఇంబర్స్‌మెంట్ మాత్రమే కాదు. ఈ విద్యావ్యవస్థపై ప్రభుత్వం పెట్టే ఖర్చు అంటే స్కాలర్‌షిప్‌లు, మెస్ ఛార్జీలు అన్ని కలిపితేనే ఫీజు రీఇంబర్స్‌మెంట్ అవుతుంది. కాని మీకు మాత్రం మీ కళాశాల నాయకుడికి ఎన్ని అవార్డులు వచ్చాయి, ఎన్ని నిధులు విడుదల చేశారు, ఎంత జమ అయ్యిందనే విషయాలు మాత్రమే ఫీజు రీఇంబర్స్‌మెంట్ అనుకుంటున్నారు. విద్యావ్యవస్థపై విద్యార్థులపై పెట్టే ప్రతి పైసా ఖర్చు కూడా దాని క్రిందకే వస్తుందని గుర్తు పెట్టుకోవాలి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇంటర్మీడియట్, డిగ్రీ కోర్సులను దాదాపు 92శాతం పెంచాము. కాని మీ ప్రభుత్వ హయాంలో పెంచారా అని అడుగుతున్నాను. హాస్టళ్లలో సన్నబియ్యం లేదు, పురుగుల అన్నం పెట్టేవారు, మెస్‌ఛార్జీలు ఇచ్చేవారు కాదు. ఈ విషయాలను మీరు అర్థం చేసుకోవాలని తెలియజేస్తున్నాను.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

గౌరవ సభ్యులు ఫీజు రీఇంబర్స్‌మెంట్‌లో ఇవన్నీ భాగమనే విషయాలు తెలుసుకుని మాట్లాడాలని కోరుతున్నాను. గతంలో మెస్‌ఛార్జీ రూ.750లుగా వుంటే, రూ.950కి పెంచావు. ముఖ్యమంత్రి గారిని స్కాలర్‌షిప్‌ను పెంచనందున, విద్యార్థులకు కష్టమవుతున్నదని, నేను, కిషోర్ గారు అడగ్గా, కడియం శ్రీహరి గారిని పిలిచి రేపటిలోపు పెంచేందుకు జీ.ఓ ఇష్యూ చేయాలని, చెప్పిన విషయాలను మర్చిపోతే ఎలా అధ్యక్షా. గతంలో మెస్ ఛార్జీలు రూ.750 వుంటే, ఈరోజు 3 నుంచి 7వ తరగతి వరకు రూ.950, గతంలో 7 నుంచి 10వ తరగతికి రూ.850 వుంటే, ఈ రోజు రూ.1100, ఇంటర్మీడియట్ నుంచి పి.జి వరకు రూ.1,000 వుంటే, ఈరోజు రూ.1,500లకు ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున పెంచింది, ఎవరి గురించని అడుగుతున్నాను. కాని ప్రతిపక్షం వారు మాత్రం నిధులు ఎక్కడికి పోయాయని మాట్లాడుతున్నారు. వారి హయాంలో ట్యాంక్‌బండ్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ రోడ్లకు కాలువలు వేసిన పరిస్థితి ఈరోజు వుందని ఊహించుకుంటున్నారు. ఉదాహరణకి ఎస్.సి అభివృద్ధి కోసం 2011-14వరకు రూ.1,746కోట్లు ఖర్చు అయ్యాయి.

1.20 మ. 2014 సంవత్సరం నుంచి 2017 వరకు రూ.3129కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అప్పటికి ఇప్పటికి తేడా చూడండి. ఎస్‌సి కార్పొరేషన్ కోసం 2011-2014వరకు రూ.145కోట్లు ఖర్చు పెడితే, 2014-2017 వరకు రూ.1649కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఈ రోజు సోషల్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్స్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా, గొప్ప గొప్ప విద్యార్థులు తయారౌతున్నారు. 2011-2014వరకు రూ.760కోట్లు మాత్రమే ఆ డిపార్ట్‌మెంట్‌కు ఖర్చు చేశారు. 2014-2017 సంవత్సరం వరకు రూ.1934కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. మొత్తంగా 2011-2014 సంవత్సరం వరకు రూ.2600కోట్లు వాళ్లు ఖర్చుపెడితే, 2014-2017 వరకు రూ.6713కోట్లు కేవలం సోషల్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్

ఇనిస్టిట్యూషన్స్ కోసం మనం ఖర్చు పెట్టడం జరిగింది. ఈ రోజు కేవలం ఎస్‌సి డిపార్ట్‌మెంట్ గురించి మాత్రమే మాట్లాడుతున్నాను. ఫీజు రీయింబర్స్‌మెంట్ అనేది కాలేజీలకు మాత్రమే వర్తిస్తుందని అనుకుంటున్నారు. కానీ, స్కాలర్‌షిప్‌లు మరియు ఇతర అంశాలు కూడా ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ క్రిందకే వస్తాయి.

గతంలో ఒకే ఒక స్టడీ సర్కిల్ ఉండేది. ఈ రోజు 11 స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ స్టడీ సర్కిళ్ల ద్వారా సుమారు 88మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు పొందడం జరిగింది. 2014 సంవత్సరంలో సివిల్ సర్వీస్‌కు 5 మంది విద్యార్థులు ఎంపికైన చరిత్ర ఈ ప్రభుత్వానిది. అంటే విద్యావ్యవస్థ పట్ల ఈ ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ ఉన్నదో అర్థమవుతున్నది. గతంలో ఫీజు రియింబర్స్‌మెంట్ విషయంలో ఒకటిన్నర లక్షల ఎలిజిబిలిటి ఉండడం వల్ల చాలా మంది అప్లై చేసుకోలేకపోయారు. ఈ ప్రభుత్వం రెండు లక్షల వరకు ఎలిజిబిలిటి పెంచడం జరిగింది. కొంత మంది విద్యార్థులు అప్లై చేసుకోకపోవడం వల్ల, ఇంకా సమయం కావాలని వారు అడగడం వల్ల, ప్రభుత్వం అప్లై చేసుకోవడానికి సమయం పెంచిందని తెలియజేస్తున్నాను. విద్యావ్యవస్థపైన ముఖ్యమంత్రిగారికి పూర్తి బాధ్యత ఉన్నది. ఎలక్షన్ మేనిఫెస్టోలో లేనివి కూడా ఈ రోజు అమలౌతున్నాయి. గతంలో104 ఎస్‌సి పాఠశాలలు ఉంటే, ఈ రోజు 238 పాఠశాలలు ఉన్నాయి. గతంలో 51 ఎస్‌టి పాఠశాలలు ఉంటే, నేడు 6120 పాఠశాలలు, గతంలో 12 మైనారిటీ పాఠశాలలు ఉంటే, నేడు 121ఉన్నాయి, గతంలో కేవలం 19బిసీ పాఠశాలలు మాత్రమే ఉండేవి. గతంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసీ మైనారిటీ వర్గాల పేద పిల్లలు చదువు మానేసి ఊళ్లల్లో కూలీలుగా మారిన పరిస్థితి ఉండేది. అత్యధిక జనాభా గల వీరు చదువుకుంటే బాగుపడతారని, ఇన్ని స్కూళ్లు, డిగ్రీ కళాశాలు, విద్యావ్యవస్థలో భోజన సదుపాయాలు, కార్పొరేట్ స్థాయిలో విద్యావ్యవస్థ వంటి అన్ని వసతులను ఈ ప్రభుత్వం కల్పిస్తున్నది. వీళ్లంతా చదువుకుంటే ఎక్కడ బాగుపడి ఐఎఎస్, ఐపిఎస్ అవుతారో, రేపు ఇంకా ఏమి అడుగుతారో మాకు కష్టం వచ్చేటట్లు ఉంది అనే బాధతో వీళ్లు ప్రతి దాన్ని విమర్శిస్తున్నారు. లెక్కలు చూసుకొని మాట్లాడుమని చెబుతున్నాను.

విదేశీ విద్యా వ్యవస్థను కూడా ఈ ప్రభుత్వం కల్పించింది. విదేశాల్లో చదువుకోవడానికి గతంలో పది లక్షల రూపాయాలను ఇచ్చేవారు. 2013-2014 సంవత్సరంలో కేవలం నాలుగు కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2014-2015 సంవత్సరంలో దాదాపు 107మందికి రూ.7కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. 2015-2016 సంవత్సరంలో 646మందికి 33కోట్లు, 2016-2017 సంవత్సరంలో 537మందికి రూ.84కోట్లు, 2017-2018వ సంవత్సరంలో 460మందికి రూ.147కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. దీనికి టార్గెట్ లేదు. ఎంత మందికి ఎలిజిబిలిటి ఉంటే అంత మంది అప్లై చేసుకోవచ్చు. బిసీ,ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీలే, కాకుండా అగ్రవర్ణాల్లోని పేదలకు కూడా విదేశాల్లో చదువుకునే అవకాశాన్ని ఈ ప్రభుత్వం కల్పించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ కానీ, ఇంకా ఏదైనా కావచ్చు, అప్పటి నుంచి ఇంత వరకు ఏ లెక్కలను పోల్చుకున్నా, ప్రతిది నక్కకు నాగలోగానికి ఉన్నంత తేడా ఉన్నది. ఎక్కడ కూడా కాంప్రమైజ్ కాకుండా, ఎలాంటి ఒత్తిడులు వచ్చినా, విద్యార్థులకు నాణ్యతమైన ప్రమాణాలతో విద్యను అందించాలని ముఖ్యమంత్రిగారు చెప్పారు, ఆ విషయాన్ని అధికారులకు చెబుతున్నప్పుడు నేను స్వయంగా విన్నాను. దొంగ కాలేజీలను బంద్ చేయించండి, ఈ కాలేజీల విషయంలో ఎవరు ఫోన్ చేసినా నాకు చెప్పండి. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కాలేజీలను బంద్ చేయాల్సిందే, అవసరం అనుకుంటే బిల్డింగ్ కట్టమని చెప్పండి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి చేసుకోమని చెప్పండి. విద్యావ్యవస్థలో మార్పులు చేయమని చెప్పండి. ఖచ్చితంగా దగ్గరుండి పర్మిషన్ ఇస్తానని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆ విధంగా బోగస్ కాలేజీలను బంద్ చేయించడం జరిగింది. గతంలో ఇష్టం వచ్చినట్లు కాలేజీలను, తెరిపించడం వల్ల రూ.3200కోట్లు బకాయిలను ఆ ప్రభుత్వాలు ఎగ్గొటడం వల్ల, ఆ బకాయిలన్నింటిని, ఇప్పుడు ఈ ప్రభుత్వం తీరుస్తూ, ఫీజు రియింబర్స్‌మెంట్ చేసుకుంటూ, కాలేజీలను ఒక పద్ధతి ప్రకారం చేసుకొని పోతుంటే, ఈ రోజు వీళ్లు ఈ విధంగా మాట్లాడడం ఎంత వరకు సమంజసం. వీళ్లహయాంలో ఎంత మంది చదువుకున్నారు. ఎన్ని కాలేజీల్లో ఎంత మంది విద్యార్థులు చదువుకొని ఏఏ ఉద్యోగాలు చేస్తున్నారు, కాలేజీల్లో చదువుకున్న విద్యార్థులు సంఖ్య ఎంత, వాళ్లకు కనీసం ప్రైవేటు సంస్థలోనైనా ఉద్యోగాలు వస్తున్నాయా అనే విషయాలను చెప్పమనండి. విద్యార్థుల చదువుకోసం, తల్లిదండ్రులు, ఎంతో కష్టపడి గ్రామాల్లో ఉన్న భూమిని అమ్మి, కూలీ, నాలి చేసి నా కొడుకు డిగ్రి, ఇంజనీరింగ్ చదివితే ఉద్యోగం వస్తుందని చెప్పి కాలేజీలకు పంపించారు. ఫీజు రియింబర్స్‌మెంట్ వస్తుందని చెప్పి మరీమరీ కాలేజీల్లో అడ్మిషన్లు ఇచ్చే వారు. ఒక్క లెక్చరర్, పది కాలేజీలకు వెళ్లి చదువు చెప్పేవారు. వాళ్ల పేర్లు పది కాలేజీల్లోనూ ఉంటుంది. ఈ కాలేజీలు సక్రమంగా జరుగుతున్నాయా లేదా, ఈ కాలేజీలో విద్యా వ్యవస్థ కరెక్ట్‌గా ఉందా లేదా, అని ఏ రోజూ ఆ ప్రభుత్వాలు తనిఖీలు చేయలేదు. ఎందుకు అటువంటి కాలేజీలను నియంత్రించలేదు. వీళ్లమూలాన డబ్బులు పోయివుండవచ్చు కానీ, ఆ కాలేజీల్లో చదువుకున్న విద్యార్థులు ఈ రోజు రోడ్ల మీద తిరుగుతున్నారు. దానికి ఎవరు కారణం. ఎవరి మీద అభియోగం మోపాలి. వాళ్ల జీవితాలకు ఎవరు బాధ్యులు.

ఎస్‌సి, ఎస్‌టి బిసిల కోసం చాలా కాలేజీలను పెట్టాము, మంచి చదువులను చెప్పించామని వాళ్లు మాట్లాడుతున్నారు. మేము ఈ వారంలో కొన్ని బిసీ ఫీజు రియింబర్స్‌మెంట్ నిధులను మంజూరు చేసినందుకు,ఈ అంశం చర్చకు వచ్చింది కాబట్టి, దీన్ని చూసి భయపడి ముఖమంత్రిగారు విడుదల చేశారని వారు మాట్లాడడం ఎంత వరకు సమంజసం. మా ముఖ్యమంత్రి గారికి భయం అనేది లేదు, ఎవరికి భయపడరు, వీళ్లు ఉసికొలుపుకొని మాట్లాడుతున్నారు. ఈ నెల13వ తారీఖునాడు రూ.943కోట్లు విడుదల చేశారు. 14వతేది నాడు రూ.1003కోట్ల రూపాయలు విడుదల చేశారు. ముఖ్యమంత్రిగారు నిధులు విడుదల చేసినందుకు హర్షించాలే కానీ, భయపడి నిధులు విడుదల చేశారని మాట్లాడడం ఎంత వరకు సమంజసమని అడుగుతున్నాను.

గతంలో ఈ ఫీజు రియింబర్స్‌మెంట్ విషయంలో జరిగిన అవినీతి అక్రమాల గురించి పేపర్లలో రావడం జరిగింది. ఫీజు రియింబర్స్‌మెంట్‌లో కాంగ్రెస్ నాయకుల హస్తం ఉంది. ఈ నాయకులే కాలేజీలకు పోయారని చెప్పి పేపర్లలో వచ్చింది. వాళ్ల హయాంలో ఈ అక్రమాలు జరిగిండవచ్చు. ఈ ప్రభుత్వంలో ఇలాంటివి లేవు. ఇలాంటివి చేస్తే, మా ముఖ్యమంత్రిగారు క్షమించరు. ఏ తప్పు చేసినా క్షమిస్తారు కానీ ఈ విద్యావ్యవస్థ పట్ల ఎవరైన తప్పు చేస్తే, విద్యార్థులతో చెలగాటం అడితే మాత్రం క్షమించరు. ఎందుకంటే ఈ కాలేజీల్లో చదివిన విద్యార్థులు భవిష్యత్‌లో పెద్దపెద్ద ఇంజనీర్లు కావాలి.

1.30 మ. కాంపిటీటివ్ ఎగ్జామ్స్ రాసి, నా తెలంగాణ బిడ్డ ఉన్నతమైన ఉద్యోగం చెయ్యాలి, సాఫ్ట్ వేర్ సంస్థలలో పెద్ద ఉద్యోగాలలో తెలంగాణ వాళ్లుండాలని ముందుకు వెళ్తున్నాము. వీళ్ల ప్రభుత్వ హయాంలో, బోగస్ కాలేజీలలో చదివిన విద్యార్థులను, సాఫ్ట్ వేర్ కంపెనీలలో కంప్యూటర్ ఆపరేటర్‌గా కూడా నువ్వు పనికిరావని పంపిస్తున్నారు. అలాంటి పరిస్థితి ఉండకూడదని, వచ్చిన నిధులు దుర్వినియోగం అవకుండా, ప్రతి కాలేజ్ పైనా ఎప్పటికప్పుడు టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం కూడా కాలేజీలను నియంత్రిస్తూ వస్తోంది ఈ ప్రభుత్వం. డబ్బులు ముఖ్యం కాదని, విద్యా ప్రమాణాలు ముఖ్యమని, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దని ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను గమనించాలి. చాలా మంది యువకులు, గవర్నమెంట్ సెక్టార్‌లో ఉద్యోగం వస్తేనే ఉద్యోగం వచ్చినట్లుగా భావిస్తున్నారు. తల్లిదండ్రులు కూడా ఆ విధంగానే భావిస్తున్నారు. ఎక్కువ ఉద్యోగాలన్నీ ఇండస్ట్రియల్ సెక్టార్‌లో, ప్రైవేట్ సెక్టార్‌లో ఉంటాయి. అమెరికా లాంటి దేశాలలో గవర్నమెంట్ సెక్టార్‌లో ఉద్యోగాలు చెయ్యరు. విద్యా ప్రమాణాలు కరెక్ట్‌గా లేనందుకు ప్రైవేట్‌లో కాంపిటీషన్‌ను తట్టుకోలేక, ప్రైవేట్‌లో ఉద్యోగాలు చివరి దాకా చెయ్యలేక మధ్యలోనే బయటకి వచ్చే పరిస్థితి ఉంటుంది. గవర్నమెంట్‌లో మధ్యలో తీసెయ్యరు కాబట్టి గవర్నమెంట్ ఉద్యోగాలు చేద్దామని యువకులు అనుకుంటున్నారు. అనేక మంది యువకులు చదువుకున్నారు. లక్షా ముప్పై వేల ఉద్యోగాలను కచ్చితంగా రిక్రూట్ చేస్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీలకు సంబంధించి ఎన్నో డిగ్రీ కళాశాలలు, ఎన్నో స్కూళ్లను ఏర్పాటు చేయడం జరిగింది. అరవై సంవత్సరాలలో మీరు చెయ్యనిది కేవలం మూడున్నర సంవత్సరాలలో చేశాము. ఫీజ్ రీయింబర్స్‌మెంట్ ముసుగులో విద్యార్థులను రెచ్చగొట్టి, మీకు ఫీజులు కట్టడం లేదని చెప్పి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు. ఈ పని తప్పు, తెలంగాణ రాష్ట్రాన్ని బాగుచెయ్యాలని, ఇంత గొప్ప రాజకీయ అనుభవంలో ఏ విధమైన సలహాలు చెప్పాలో కొంతమందికి లేకపోవడం అంటే చాలా దురదృష్టకరం. ఎటువంటి చర్చకైనా ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పినప్పటికీ చర్చించడానికి ముందుకు రాకుండా ఏదంటే అది మాట్లాడడం తప్పు. ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి ముఖ్యమంత్రి గారు పర్యవేక్షిస్తున్నారు. వంద శాతం చేసి తీరతారు. విద్యార్థులను రెచ్చగొట్టకండి. ఏ విద్యార్థి అయినా, ఏ కాలేజ్ అయినా ..............

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

**మిస్టర్ స్పీకర్ :-** తొందరగా పూర్తి చెయ్యండి.

**శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ :-** మీ ప్రభుత్వం ఫీజ్ రీయింబర్స్‌మెంట్ చెయ్యలేదు కనుక నువ్వు కాలేజ్‌కి రావొద్దు, నీకు టీసీ ఇవ్వము, నీ అడ్మిషన్ క్యాన్సిల్ చేస్తున్నామని ఏ కాలేజ్ యాజమాన్యం అయినా విద్యార్థులతో అన్నట్లయితే ఆ కాలేజ్ పేర్లను చెప్పమనండి. దానికి పూర్తి బాధ్యత మా ప్రభుత్వానిదని మనవిచేస్తున్నాను. విద్యార్థుల జీవితాలను బాగు చేసే పూర్తి బాధ్యత మా ముఖ్యమంత్రి గారికి ఉంది. వంద శాతం ఫీజ్ రీయింబర్స్‌మెంట్ చేస్తారు, వంద శాతం కాలేజీలను బాగు చేస్తారు. ఈ రోజు కాకపోతే రేపైనా ఆ విద్యార్థులు తెలుసుకుంటారు, తెలుసుకొని మిమ్మల్ని ఉరి తీస్తారు.

**శ్రీ జి. కిషన్ రెడ్డి :-** అధ్యక్షా, మనది కొత్త రాష్ట్రం. ఈ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల జనాభా ఎక్కువ. గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఫీజ్ రీయింబర్స్‌మెంట్ పథకం మరింత సమర్థవంతంగా తెలంగాణ రాష్ట్రంలో అమలు జరుగుతుందని అందరూ భావించారు. దురదృష్టమేమిటంటే, రాష్ట్రంలో విద్య పట్ల, విదార్థుల పట్ల వివక్ష జరుగుతోందని చెబుతున్నాను. విద్యాభ్యాసం పూర్తి చేసి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వారికి ఉద్యోగాలు రావడం లేదు. విద్యాభ్యాసానికి కావలసిన ఫీజ్ రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ సకాలంలో అందడం లేదు. కాంగ్రెస్ పార్టీ హయాంలో కూడా ఇదే పరిస్థితి ఉండేది. రోశయ్య గారు ఫీజ్ రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తివేయాలనుకున్నప్పుడు నేను, కృష్ణయ్య గారు దీక్షలు చేశాము.

ప్రభుత్వం మెడలు వంచి ఫీజ్ రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నిలబెట్టాము. సమైక్యాంధ్రాలో ఫీజ్ రీయింబర్స్‌మెంట్ పథకం అమలయ్యేలా చూశాము. దురదృష్టం ఏమిటంటే, ఏదో రకంగా ఫీజ్ రీయింబర్స్‌మెంట్ పథకానికి తూట్లు పొడవాలని, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ పథకానికి నిధులు తగ్గించాలని, దాన్ని నిర్వీర్యం చెయ్యాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఏ రకంగా ప్రయత్నించిందో తెలంగాణ రాష్ట్రంలోని ఈ ప్రభుత్వం కూడా అదే బాటలో ప్రయాణిస్తోందని చెప్పడానికి ఎటువంటి సందేహం లేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను సకాలంలో చెల్లించకపోతే విద్యాసంస్థలు అప్పులపాలై, టీచర్లకు సరిగ్గా జీతాలు ఇవ్వలేక నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించలేని పరిస్థితి ఏర్పడుతుంది. విద్యార్థులను అనేక రకాలుగా అవహేళన చేస్తూ మాట్లాడుతున్నారు. 2013-14 సంవత్సరంలో ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌కి సంబంధించిన బకాయిలు చెల్లించలేదు. రాష్ట్ర విభజన సంవత్సరం అది. కొంత మంది తెలంగాణ విద్యార్థులు ఆంధ్రాలో చదువుకున్నారు. ఆంధ్రా విద్యార్థులు తెలంగాణలో చదువుకొన్నారు. ఆ రకంగా వంద కోట్ల రూపాయలు ఫస్ట్ ఇయర్‌కి సంబంధించి పెండింగ్‌లో ఉన్నాయి. 2014-15లో మూడు వేల మంది విద్యార్థుల భవిష్యత్‌కి సంబంధించిన ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించలేదు. 2015-16 కొంత బాకీ ఉంది. లాస్ట్ ఇయర్‌కి సంబంధించి సుమారు రూ. 1300 కోట్లు ఇంతవరకూ కాలేజీలకు చేరలేదు. ఈ సంవత్సరం ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం చెల్లించలేదు. గవర్నమెంట్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు కూడా ఇబ్బంది పడుతున్నారని తెలియజేస్తున్నాను. ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌లో బీసీలకు అన్యాయం జరుగుతోంది. బీసీలలో ఏ, బీ, సీ, డి వర్గాల వారున్నారు. పది వేల లోపు ర్యాంకు ఉన్న విద్యార్థులకు ఫుల్ పేమెంట్ చేస్తున్నారు. బీసి (ఈ) వర్గం వారికి మాత్రం మొత్తం ఇస్తున్నారు. మైనారిటీలకు వంద శాతం ఫీజ్ రీయింబర్స్‌మెంట్ చేస్తున్నారు. పది వేల ర్యాంకు పైన వచ్చిన వారికి రూ. 35,000/- ఇస్తున్నారు. కొన్ని కాలేజీలలో ఫీజులు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి ఆ విధంగా ఇస్తున్నారు. మంచి కాలేజీలలో ఫీజులు ఎక్కువ ఉన్నాయి. ఆ కాలేజీల యాజమాన్యం లక్ష రూపాయలకు పైగా వసూలు చేస్తున్నారు.

**1.40 మ.** మంచి టాలెంట్ ఉండి పదివేల ర్యాంకుకు పైన వచ్చిన పేద విద్యార్థులు, బిసి విద్యార్థులు మంచి కళాశాలలో, పెద్ద కళాశాలలో చేరవద్దా? ప్రభుత్వం ఈ నియమం ఎందుకు పెట్టింది? ముస్లిం మైనారిటి విద్యార్థులకు ఏ ర్యాంకు వచ్చినప్పటికీ 100 శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేస్తున్నారు. అనేక కారణాలు చూపిస్తూ అన్ని క్యాటగిరీల్లోని బిసి విద్యార్థులకు 100 శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎందుకు చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. ప్రభుత్వం ఈ విధానాన్ని మార్చుకుని అన్ని వర్గాల బిసి విద్యార్థులకు ఆయా కాలేజీల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎంత ఉంటే అంత చెల్లిస్తామనే నిర్ణయాన్ని ఆర్థిక మంత్రి గారు ప్రకటించి తెలంగాణ బిసిలకు న్యాయం చేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఎమ్‌సెట్ ర్యాంకు ప్రకటించిన తరువాత వెరిఫికేషన్, కౌన్సిలింగ్, అడ్మిషన్స్ ప్రక్రియలు జరుగుతాయి. అడ్మిషన్ అయిన తరువాత ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం నెలల తరబడి ఎందుకు ఎదురు చూడాల్సి వస్తోంది. విద్యార్థులనెందుకు ఈ విధంగా టెన్షన్‌కు గురిచేస్తున్నారు. MGNREGS పథకం ద్వారా 1980 కోట్ల పని దినాలకు ఆన్‌లైన్‌లో కేంద్ర ప్రభుత్వం చెల్లింపులు చేస్తోంది. ఢిల్లీ నుంచి ఎక్కడో కుగ్రామంలో, దళిత వాడలో, ఏజెన్సీలో ఉన్న ప్రజలకు కేంద్రం ఆన్‌లైన్ ద్వారా డబ్బులు చెల్లించడం జరుగుతోన్నప్పటికీ విద్యార్థులకు ఆన్‌లైన్‌లో ఫీజులు రియింబర్స్‌మెంట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఇంత ఆలస్యమెందుకు అవుతోంది? ఇన్ని రకాల సమస్యలెందుకు ఉత్పన్నం అవుతున్నాయి. అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నది. కావున, ఏ విద్యా సంవత్సరానికి ఆ విద్యా సంవత్సరంలో ఫీజులు చెల్లించాలి. గతంలో నాకు కూడా ఇబిసి స్కాలర్‌షిప్ రావడం జరిగింది. విద్యా సంవత్సరంలో విద్యార్థుల బస్ పాస్‌ల కోసం, పుస్తకాలు, పెన్నులు, చెప్పులు కొనుగోలు చేసేందుకు స్కాలర్‌షిప్స్ ఇస్తారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్స్ వర్తమాన సంవత్సరం ప్రారంభం సమయంలో కానీ, విద్యా సంవత్సరం ప్రారంభమైన మూడు నెలల తరువాత ఇచ్చినట్లైతే విద్యార్థులకు లాభం జరుగుతుంది. కానీ విద్యా సంవత్సరం ముగిసిన రెండు సంవత్సరాల తరువాత ఇవ్వడం వల్ల విద్యార్థులకు ఉపయోగపడదు. కావున, సకాలంలో విద్యార్థులకు ఫీజు బకాయిలు చెల్లించే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకున్నట్లైతే విద్యార్థులందరూ సంతోషిస్తారు. అదే విధంగా నాణ్యమైన విద్య కూడా విద్యార్థులకు లభిస్తుంది. కావున, ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

జూన్ నుంచి నవంబర్ మాసం వరకు అడ్మిషన్స్ జరుగుతున్న కారణంగా ఫీజులు సకాలంలో అందడం లేదు. విద్యార్థులకు ఏ రకమైన ఇబ్బందులు లేకుండా ఫీజు రియింబర్స్‌మెంట్ చేయడానికి మీకు మనసు లేక ఆగుతున్నారా? టెక్నికల్‌గా ఇబ్బందులు ఉండి ఆగుతున్నారా అనే విషయాన్ని ప్రభుత్వం చెప్పాల్సిన అవసరం ఉన్నది. టెక్నికల్ ఇబ్బందులను అధిగమించడానికి అన్ని రకాల టెక్నాలజి అందుబాటులో ఉన్నది. కావాల్సిన సమయం కూడా ఉన్నది. కానీ, మీకు మనసు లేదు.

ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలను జీరో చేసేస్తామని, ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం ఆలస్యం కాకుండా సకాలంలో

విద్యార్థులకు, మేనేజ్మెంట్కి ఫీజు రియింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ ఇస్తామని గౌరవ సభాపతి సాక్షిగా 2016వ సంవత్సరంలో ఇదే శాసనసభలో ముఖ్యమంత్రి గారు తెలియజేశారు. కానీ, ముఖ్యమంత్రి గారు ఇచ్చిన మాటకు ఎందుకు నిలబడ్డం లేదో ఈరోజు చెప్పాల్సిన అవసరం ఉందని కోరుతున్నాను. గురుకుల పాఠశాలల గురించి పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. కానీ, ఆ సంస్థలకు కూడా ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నాయి మరియు సరైన సౌకర్యాలు లేవు. కావున, దానిని అధిగమించేందుకు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఎమ్మెల్యేలందరూ గురుకుల పాఠశాలలకు వెళ్లాలని ముఖ్యమంత్రి గారు చెప్పారు. మీరు థర్డ్ పార్టీతో అక్కడి పరిస్థితులను ఆడిట్ చేస్తారా, అక్కడి టీచర్ల క్వాలిఫికేషన్స్పై ఆడిట్ చేస్తారా? అలాంటి పరిస్థితులు లేవు. కావున, వాటిని కూడా మెరుగు పరచాలని కోరుతున్నాను.

కేవలం కన్వీనర్ కోటా ద్వారా వచ్చే విద్యార్థులకు మాత్రమే ఫీజు రియింబర్స్మెంట్ ఇస్తున్నారు. మేనేజ్ మెంట్ కోటాకు, స్పాట్ అడ్మిషన్ విద్యార్థులకు, డబుల్ పీ.జి. ఉన్న విద్యార్థులకు, ఉద్యోగుల పిల్లలకు, ఆదాయ పరిమితి అధికంగా ఉన్న వారికి ఫీజు రియింబర్స్మెంట్ ఇవ్వడం లేదు. కావున, మేనేజ్మెంట్, స్పాట్ అడ్మిషన్, డబుల్ పి.జీ. ఉన్న విద్యార్థుల సంఖ్య, ఉద్యోగుల పిల్లల సంఖ్య, ఆదాయ పరిమితి మించిన కోటాల విద్యార్థుల సంఖ్యను స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. కన్వీనర్ కోటాలో ఎంత మంది, కన్వీనర్ కోటాలో రానటువంటి వారు ఎంత మంది ఉన్నారు, ఎంత మందికి ఫీజు రియింబర్స్మెంట్ ఇస్తున్నాము, ఇచ్చే వారికి సకాలంలో ఎందుకివ్వడం లేదనే విషయాలని చెప్పాల్సిన అవసరం ఉందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మొదటి సారిగా ఫీజుల భారం తగ్గించుకోవడానికి జేఎన్టీయుని అడ్డం పెట్టి ఇంటర్, డిగ్రి, ఇంజనీరింగ్, ఫార్మసి, అనేక కోర్సుల్లో సీట్లు తగ్గించారు. 2014వ సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రం నుంచి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మీరు కోళ్ల ఫామ్స్లో కాలేజీలు పెట్టారని, బిజినెస్గా చూస్తున్నారని అనేక రకాలైన కారణాలతో లక్షా నలభై వేల ఇంజనీరింగ్ సీట్లను తగ్గించారు. ఈ వర్తమాన విద్యా సంవత్సరంలో కేవలం 68వేల ఇంజనీరింగ్ అడ్మిషన్స్ అయ్యాయి. అనగా, ఒరిజినల్ కోటాకు 50 శాతం సీట్లు తగ్గాయి. ఈ విధంగా ఎందుకు సీట్లు తగ్గిస్తున్నారు. ప్రైవేట్ కళాశాలలు ప్రారంభిస్తామంటే పర్మిషన్స్ ఇవ్వడం లేదు. న్యాయంగా ఆ అధికారం మనకు లేదు. ప్రభుత్వ నిబంధనల మేరకు అడ్మిషన్స్కి సంబంధించిన అర్హత ఆ కళాశాలలకు ఉన్నదా లేదా, పూర్తి స్థాయిలో ఫెసిలిటీలు ఉన్నాయా లేవా అని అని చూడాలి. కానీ కొత్తగా ఇంజనీరింగ్ కాలేజి పెట్టడానికి వీలు లేదంటే ఎలా?

ప్రైవేట్, డీమ్డ్ యూనివర్సిటీలు ఎన్నైనా రావచ్చు, ఇక్కడ కళాశాలలు పెట్టుకోవచ్చు. కానీ, తెలంగాణ వారు మాత్రం కొత్త కాలేజీలు పెట్ట కూడదు. ఇది ప్రభుత్వానికి మంచిది కాదని కోరుతున్నాను. ఇంజనీరింగ్ కాలేజీ పెట్టుకోవడానికి కావాల్సిన పెరామీటర్స్ పెట్టి ఆ విధంగా లేనప్పుడు కాలేజీలకు అనుమతి ఇవ్వకండి. పెరామీటర్స్ పూర్తి చేసిన కాలేజీలకు విద్యార్థులు రాకపోతే కాలేజీలు బాధ్యత తీసుకుంటాయి. మన దగ్గర ఇంకా మంచి కాలేజీలు రావాల్సి ఉంది. కావున, కొత్త కాలేజీలకు కూడా అనుమతి ఇవ్వాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ మంజూరు చేయకపోవడం వల్ల, ఫీజులు చెల్లించలేక అనేక రకాల వేధింపులకు గురై చాలా మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న విషయం అందరూ వార్తాపత్రికలు, ఆన్లైన్ ద్వారా చూసి ఉంటారు. సకాలంలో ఫీజు రీయింబర్స్మెంట్ ఇచ్చే ప్రయత్నం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఫీజు రీయింబర్స్మెంట్ కాకపోయినప్పటికీ సర్టిఫికెట్స్ ఇవ్వమని అనేక మేనేజ్మెంట్స్తో మాట్లాడి విద్యార్థులకు సర్టిఫికేట్స్ ఇప్పించడం జరిగింది. పరీక్షలు రాయకుండా ఆపేందుకు విద్యార్థులకు హాల్టికెట్ ఇవ్వరు. హాల్టికెట్ ఇస్తే, పాసైన తరువాత మీకు ఫీజు రీయింబర్స్ రానందున ఫీజు కడితేనే సర్టిఫికేట్స్ ఇస్తామనీ, ఫీజు రీయింబర్స్మెంట్ వస్తే మీ డబ్బులు మీకు రిటర్న్ ఇస్తామనీ, సర్టిఫికేట్స్ కోసం అనేక రకాలుగా విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసిన విషయాన్ని కూడా తెలియజేస్తున్నాను.

అడ్మిషన్స్, ఫీజు రెగ్యులేషన్ కమిటి– టిఐఎఫ్ ఆర్సి తెలంగాణలో ఫీజుల్ని నిర్ణయిస్తుంది. శ్రీనిధి ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీకి టిఐఎఫ్ఆర్సి రూ.91 వేల ఫీజు నిర్ణయిస్తే వారు కోర్టుకెళ్లి రీకన్సిడర్ చేయమని జడ్జిమెంట్ తీసుకురాగా ఫీజు రూ.97 వేలు చేశారు. కానీ, వారు మళ్లీ కోర్టుకు వెళ్లి ఫీజు 1.54 లక్షలుగా డైరెక్షన్స్ తెచ్చుకున్నారు. ఈ విషయమై మనం ఇప్పుడు సుప్రీం కోర్టుకు వెళ్లాము. టిఐఎఫ్ఆర్సి నిర్ణయించినట్లుగా ఫీజు రూ. 91 వేల రూపాయలు ఉంటుందని చాలా మంది విద్యార్థులు అడ్మిషన్స్ తీసుకున్నారు. కానీ, విద్యార్థులు చేరిన తరువాత కోర్టు ద్వారా ఫీజు పెంచుకున్నట్లైతే ఆ పిల్లలు ఏమైపోవాలి?

1.30 మ. ఇప్పుడు ఆ పిల్లల ఫీజు ఎవరు కట్టాలి? చాలామంది విద్యార్థులు TIFRC నిర్ణయించినటువంటి ఫీజు ప్రకారం అడ్మిషన్ తీసుకుంటే ఈ విధంగా చేయడం కరెక్టా? నేను దీన్ని ఒక ఉదాహరణగా మాత్రమే చెప్పాను. నిజంగా చెప్పాలంటే నా దగ్గర చాలా ఉదాహరణలున్నాయి. ఫీజు నిర్ణయించిన తరువాత యాజమాన్యం కోర్టుకెళ్లి ఫీజులు పెంచుకుంటే ఏ విధంగా ఆ పిల్లలు కడతారు? చాలామంది విద్యార్థులు నా దగ్గరికొచ్చి చెప్పారు. ఈ

2.00 మ. **శ్రీ ఎస్.వెంకట వీరయ్య:-** అధ్యక్షా, ప్రభుత్వానికి ఉన్న ఇబ్బందుల పరిష్కారానికి సంబంధించి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఫీజు రీ-ఇంబర్స్‌మెంటు అనేది విద్యార్థులకు, తల్లిదండ్రులకు సంబంధించిన సామాజిక అంశమే. కానీ, ప్రైవేటు కాలేజీలకో, యాజమాన్యాలకో సంబంధించిన అంశం కాదు. ఫీజు రీ-ఇంబర్స్‌మెంటు, స్కాలర్‌షిప్పుల విడుదలలో జరుగుతున్న ఇబ్బందుల వల్ల విద్యార్థులకు సర్టిఫికేట్లు అందకపోవడం వలన కళాశాల యాజమాన్యాలు, తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్రం ఏర్పడిన నాటికి 200కోట్ల రూపాయల బకాయిలు ఉండేవి. ఆ బకాయిల పరంపర అదే విధంగా కొనసాగుతూ, ప్రభుత్వం కొంత చెల్లిస్తున్నప్పటికీ పూర్తి స్థాయిలో నిధులు విడుదల కాకపోవడం వలన విద్యార్థులు చాలా రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. విద్యా సంవత్సరం ముగిసినప్పటికీ, కళాశాలల్లో చదువును ముగించుకుని ఇతర దేశాలకు వెళ్లాల్సి వచ్చినప్పుడు ఫీజు రీ-ఇంబర్స్‌మెంటు విడుదల కాకపోవడం, తద్వారా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వలన మరల తల్లిదండ్రులు ఆ ఫీజులు కడితేనే కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతోంది. 14లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన అంశమైనందున ప్రభుత్వం తగు జాగ్రత్తతో వ్యవహరించాలని తెలియజేస్తున్నాను. 2016-17 సంవత్సరంలో 1650 కోట్ల రూపాయల బకాయిలు ఉంటే, మొన్న సాయంత్రం 941 కోట్ల రూపాయలు విడుదల చేస్తున్నట్లుగా ప్రభుత్వం జీ.ఓ. ఇచ్చింది. అంతకు ముందు ప్రభుత్వం ఇచ్చిన చెక్కులు ట్రెజరీలో ఇంకా క్లియర్ కాలేదు. ట్రెజరీలో ఆంక్షలు విధిస్తూ గతంలో ఇచ్చిన చెక్కులే చెల్లుబాటు కాలేదు. ఈ చర్చ ఈరోజు వస్తుందని ముందుగానే తెలియడం వలన నిన్న ఆ జీ.ఓ. ఇచ్చినట్లుగా తెలుస్తున్నది తప్ప, ఇది విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపశమనం కాదని తెలియజేస్తున్నాను. గత చెక్కులే క్లియర్ కానప్పుడు నిన్న ఇచ్చిన జీ.ఓ. కూడా చెల్లుబాటులోకి రాదనే విషయాన్ని ప్రభుత్వం పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. 2017-18 విద్యా సంవత్సరం వచ్చే మార్చి మాసంతో ముగియబోతోంది. 2003 కోట్ల రూపాయల ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ చెల్లించాల్సి ఉంది అంటే పాతవి కొత్తవి కలిపి 3 వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాల్సి ఉంది. రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణ, ఆంధ్ర సరిహద్దుల ప్రాంతాల్లోని తెలంగాణ విద్యార్థులు, ఆంధ్ర ప్రదేశ్‌లో చదువుకుంటున్నారు. రాష్ట్ర విభజనకు సంబంధించిన సమస్యలను త్వరలో పరిష్కరించాలని కోరుతున్నాను. 2014-15 విద్యా సంవత్సరం నుండి ఆంధ్రలో చదువుకున్న 40వేల మంది తెలంగాణ విద్యార్థుల అంశమై ప్రభుత్వం తక్షణమే స్పందించి 230 కోట్ల రూపాయలను చెల్లించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. నూజివీడు, ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీల్లో తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన 60 మంది విద్యార్థులకు ఇప్పటికీ ఫీజు రీ-ఇంబర్స్‌మెంటు కాకపోవడం వలన ఆ విద్యార్థులకు సర్టిఫికేట్లు రాని సమస్యపై కూడా ప్రభుత్వం దృష్టి సారించాలి. ముస్లిమ్స్‌లో, నూర్‌భాషాలు, క్రైస్తవులు, జైనులు, సిక్కు విద్యార్థులకు ఎంత తక్కువ ర్యాంకు వచ్చినప్పటికీ వాళ్లకు ఫీజు రీ-ఇంబర్స్ చేయడం లేదు. బి.సి.ల్లో 10 వేల ర్యాంకు వచ్చిన వారికే ఫీజు రీ-ఇంబర్స్‌మెంటు చేస్తూ, 10వేలకు పైగా ర్యాంకు వచ్చిన వాళ్లకు ఫీజు రీ-ఇంబర్స్‌మెంటు చేయడం లేదు. కనుక ఈ సభ ద్వారా ప్రభుత్వం వారికి ఒక స్పష్టమైన హామీ ఇవ్వాల్సిన అవసరం ఉంది. మైనారిటీలు, పేద విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని సరిచేయాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉంది. టాప్ టెన్ కళాశాలల్లో లక్ష రూపాయల వరకు ఫీజు చెల్లించే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఫీజు రీ-ఇంబర్స్‌మెంటు అమలు కాని కొన్ని గ్రూపుల బి.సి. విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు 3నెలలకు ఒకసారి స్కాలర్‌షిప్పులు రావాల్సి ఉంటే 18 నెలలు గడిచిపోయినా ఇప్పటికీ స్కాలర్‌షిప్పుల విడుదల కాలేదు. బి.ఫార్మసి విద్యార్థులకు సంబంధించిన స్కాలర్‌షిప్పులు కూడా ఇంకా పెండింగులో ఉన్నాయి. ప్రారంభంలో ఫీజు రీ-ఇంబర్స్‌మెంటుకు సంబంధించి చాలా మంది లాబీయింగులు నడిపే విధంగా ఉండేది. ఆ విధంగా ఆస్కారం లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కొంత మంది యూనియన్ నాయకులు కళాశాలల్లో డబ్బులు వసూలు చేసి తరువాత ప్రభుత్వం దగ్గర నుండి మీకు ఇప్పిస్తామని అనేక విధాలుగా చెప్తున్నారు. రాష్ట్రంలోని 7 వేలకు పైగా కళాశాలలు ఇ-పాస్‌లకు అప్లై చేయడం జరిగింది. కానీ, ఇప్పటి వరకు 2,873 కళాశాలలకు మాత్రమే ధృవీకరణ పత్రాలు వచ్చాయి. ఫీజు రీ-ఇంబర్స్‌మెట్‌కి దరఖాస్తు చేసుకోడానికి ఈ నెలాఖరు వరకు పొడిగిస్తున్న సమయం సరిపోదు. చాలా కళాశాలలు ఇ-పాస్ విధానంలో ఇంకా అప్లై చేసుకోలేదు. కనుక విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉంది. చాలా మంది విద్యార్థుల దరఖాస్తులు ఇంకా పరిశీలన కూడా జరగలేదు. మార్చి మాసం తరువాత కొన్ని వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ల అధికారులను వెరిఫికేషన్‌కు పంపిస్తే విద్యా సంవత్సరం అయిపోయి, అధికారులు అవినీతికి దారి తీసే ఆస్కారం ఉంది. ఆ ఫీజు రీ-ఇంబర్స్‌మెంటు విడుదల చేసి విద్యా సంవత్సరం పూర్తి అయ్యేలోపు పూర్తి చేసినట్లైతేనే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మానసిక ఆందోళనకు గురి కాకుండా ఉంటారు. అన్ని విషయాలపై ఒక స్పష్టమైన హామీ ఇవ్వాలని తమరి ద్వారా ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాను.

**శ్రీ సున్నం రాజయ్య:-** అధ్యక్షా, విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన చర్చలో మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఫీజు రీ-ఇంబర్స్‌మెంటు స్కీము వచ్చిన తరువాత ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటి, ఒ.బి.సి. పేద విద్యార్థులు

చదువుకునే అవకాశం వచ్చింది. కానీ, ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయకపోవడం వలన ఇబ్బందులు కలుగుతున్నాయి. 2013-14 సంవత్సరం తరువాత సరిహద్దుల్లోని విద్యార్థులకు ఆంధ్ర, తెలంగాణ ప్రభుత్వాలు డబ్బులు చెల్లించకపోవడం వలన పట్టభద్రులైనప్పటికీ సర్టిఫికెట్లు అందకపోవడం వలన ప్రైవేటు ఫ్యాక్టరీల్లోను, ప్రైవేటు కంపెనీల్లోనూ ఉపాధి చేసుకుంటున్నారు. గత సంవత్సరం ఈ చర్చ సందర్భంగా ఒకేసారి చెల్లిస్తామని హామీ ఇచ్చారు. కానీ, అది అమలు జరగకపోవడం వలన అనేక మంది విద్యార్థులు చదువు మానేయడమే కాకుండా, ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు. కాబట్టి, ఈ విధంగా జరగకుండా తెలంగాణ రాష్ట్రశాసనసభ విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించడానికి ప్రభుత్వం ముందుకు రావాల్సిన అవసరం ఉంది.

2.10 ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు విడిపోయిన తరువాత నా
మ. నియోజకవర్గంలో కలిసిన కూనవరపు విద్యార్థి డి.భాస్కర సాయితేజ అనే పిల్లవాడు, హైదరాబాదులోని గోకరాజు రంగరాజు గారి కాలేజీలో చదివితే, ఫీజు రీఇంబర్స్‌మెంట్ ఇవ్వనందున, ఆ పిల్లవాడు బయట తిరుగుతున్న పరిస్థితులు వున్నాయి. తెలంగాణ పిల్లలు ఆంధ్రలో ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీలో చదివితే ప్రభుత్వం ఫీజు రీఇంబర్స్‌మెంట్ చేయని కారణంగా, సర్టిఫికెట్లు ఇవ్వలేదు. ఈరోజు ప్రభుత్వం రూ.4వేల కోట్లు చెల్లించాలని అంటున్నందున, తక్షణమే వాటిని చెల్లిస్తే తప్ప ఫీజు రీఇంబర్స్‌మెంట్ జరగదని తెలియజేస్తున్నాను.

ఈ ప్రభుత్వం పెంచిన స్కాలర్‌షిప్స్ రిలీజ్ కానందున. ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ విద్యార్థులు అగమ్యగోచరమైన పరిస్థితులు, చాలీచాలని సౌకర్యాలు వున్న పరిస్థితులు వున్నాయి. ఈరోజు వాటన్నిటినీ చక్కబెట్టాల్సిన అవసరం వుంది. ఇప్పటి వరకు వున్న బకాయిలను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలి. యాజమాన్య వేధింపులు లేకుండా ఫీజు చెల్లిస్తామనే విధంగా, ప్రభుత్వం స్పష్టమైన భరోసా విద్యార్థులకు ఇవ్వాలి. అదేవిధంగా రేపు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకైనా, దేశ, విదేశాలకు వెళ్లడానికైనా వారికి అవకాశం వుంటుంది. ఆ విధంగా చేయకుండా మీ కాలంలో ఇవి జరిగాయని, మా కాలంలో ఇవి జరిగాయనే విధంగా మీనమేషాలు లెక్కవేయకుండా, ఏ ప్రభుత్వమైనా స్పష్టమైన హామి ఇస్తేనే పిల్లలకు భవిష్యత్తు వుంటుంది. లేకపోతే చాలా ఇబ్బందులు ఏర్పడే పరిస్థితులు వున్నాయి. పిల్లల్ని చదివించేందుకు, తల్లిదండ్రులు అప్పులు చేసి, వాటిని తీర్చడానికి తల్లిదండ్రులు ఇద్దరు ఉద్యోగాలు చేస్తున్న పరిస్థితులు వున్నాయి. పిల్లల్ని ఉన్నత చదువులు చదివించలేక, అన్నమో రామచంద్రా అనే దీన పరిస్థితుల్లో వున్నారు. తల్లిదండ్రులు పిల్లల్ని తోడునీడ, అండగా వుంటారని భావించి చదివిస్తున్నందున వారికి ఒక భరోసాను ఇవ్వాలని కోరుతున్నాను.

ఎస్.సి, ఎస్.టి, బి.సి, ఓ.బి.సి, మైనారిటీ పిల్లలు బాధ్యతల్ని ప్రభుత్వం కూడా చూడాల్సిన అవసరం వుంది. ఈటల రాజేందర్ గారు సమాధానమిస్తారనుకుంటున్నాను. ఉస్మానియా యూనివర్సిటీలో అనేక కష్టాలు పడి చదువుకుని ఆర్థికశాఖ మంత్రైన వారిని కామ్రేడ్ అంటారు. ముఖ్యమంత్రి గారు కానీ, ఆర్థిక శాఖ మంత్రి గారు కానీ, కష్టసుఖాల్లో వున్న బడుగు బలహీన వర్గాల పిల్లలకు ఒక భరోసా ఇవ్వాలని కోరుతున్నాను. అదేవిధంగా ఈ విషయంలో ఎటువంటి జాప్యం లేకుండా రూ.4వేల కోట్లు విడుదల చేయాలని కోరుతున్నాను. భవిష్యత్తుకి దిక్సూచిగా నిలిచే పిల్లలకి ఎంతైనా డబ్బు ఖర్చు పెట్టి ఆదుకోవాలని మీ ద్వారా సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ ఈటల రాజేందర్:- అధ్యక్షా,** ఫీజు రీఇంబర్స్‌మెంట్ విషయంపై గౌరవనీయులు సంపత్ గారు, కిషన్‌రెడ్డి గారు, వెంకటవీరయ్య గారు, సున్నం రాజయ్య గారు, పాషాఖాద్రీ గారు, శ్రీనివాసగౌడ్ గారు మాట్లాడారు. గౌరవసభ్యులందరు ప్రస్తావించిన వాటిని గమనిస్తే, విద్యార్థుల ఫీజుల్ని సకాలంలో చెల్లించాలనీ, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలనే కోణంలోనే మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.సి.ఆర్.గారు అనేక సందర్భాల్లో ఏ దేశమైనా, ఏ రాష్ట్రమైనా, విద్యలో పురోగమిస్తేనే అన్ని రంగాల్లో ఎదుగుదల సాధ్యమవుతుందని, విద్యలో పురోగమించకుండా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోలేమనే మాటను చెబుతూ వుంటారు. కనుక విద్యపై పెట్టిన ప్రతి పైసాను ఎక్స్‌పెండీచర్‌గా భావించవద్దని కిషన్‌రెడ్డి గారు అన్నారు. ముఖ్యమంత్రి గారు విద్యపై పెట్టే ఖర్చును భావితరాలపై పెట్టే పెట్టుబడిగా భావించాలని చెబుతుంటారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎన్నెన్ని రకాల ప్రోత్సాహకాలు ఇచ్చామో ఆ లెక్కలన్నీ ఇస్తాను.

ప్రపంచ వ్యాప్తంగా కానీ, దేశ వ్యాప్తంగా కానీ, మన రాష్ట్రంలో కానీ, ఒకప్పుడు స్కూళ్లంటే, జిల్లాపరిషత్తు స్కూళ్లు, కళాశాలలంటే, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు మాత్రమే వుండేవి. మారిన పరిస్థితుల్లో, ప్రపంచ వ్యాప్తంగా కానీ, దేశ వ్యాప్తంగా కానీ, రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పరమైన విద్య కంటే, ఎక్కువ సంఖ్యలో ప్రైవేటు విద్య విద్యార్థులకు అందిస్తున్నది. మొత్తం విద్యార్థులకు విద్యను అందించాలనుకున్నప్పటికీ, అంత సామర్థ్యం ఒకేసారి వచ్చే ఆస్కారం వుండదు. కనుక తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రైవేటు పరమైన విద్యకు, ప్రైవేటు పరమైన కళాశాలలకు వ్యతిరేకం కాదని స్పష్టం చేస్తున్నాను. కాలేజీ యాజమాన్యాలపై కక్ష్య కట్టినట్టుగా, కాలేజీ యాజమాన్యాలను ఇబ్బంది పెడుతున్నట్టు మాట్లాడిన మాటలు సత్యదూరమని తెలియజేస్తున్నాను. కాలేజీ యాజమాన్యాలకు, తెలంగాణ రాష్ట్ర

సమితికి, తెలంగాణ ఉద్యమానికి గొప్ప అవినాభావ సంబంధం వుందనే విషయాన్ని మర్చిపోకూడదు.

ఫీజు రీఇంబర్స్‌మెంట్ అంశంలో ప్రభుత్వం కూడా భాగస్వామిగా, కుటుంబంలా భావించి, వున్నంతలో పేమెంట్ చేసే ప్రయత్నం చేస్తున్నామే తప్ప, ఇంటెన్షనల్‌గా కావాలని ఎక్కడా కూడా ఫీజు చెల్లించడం లేదనే భావన తప్పని నేను విజ్ఞప్తి చేయదలచుకున్నాను. ఈ మధ్య కాలంలో ఒక మార్పు జరిగింది. ఆ మార్పు ఏమంటే, భూతల స్వర్గంగా భావించే అమెరికా, యురోపియన్ దేశాలు, గల్ఫ్ దేశాలు, ఇతర ప్రాంతాల్లో కూడా స్థానికంగా ఆయా దేశాలు, ఆయా రాష్ట్రాలు, వారి ఉద్యోగాలు వారికే కావాలనే స్థాయికి ఎదిగినందున, మునుపటిలాగా ఉద్యోగాల కోసం బయటకి వెళ్లే మాట సన్నగిల్లింది ఇది వాస్తవం. తల్లిదండ్రుల కష్టాలు కన్నీళ్లు పిల్లలకు రావద్దని, కాయ కష్టం చేసి పిల్లల్ని చదివిస్తే, వారు ఎదిగి గొప్పవారై ఉద్యోగాల్లో స్థిరపడతారనే భావన బలంగా వుంది. అయినప్పటికీ, మారిన పరిస్థితుల్లో కొన్ని ప్రొఫెషనల్ కాలేజీల్లో ఉద్యోగావకాశాలు లేక ఉద్యోగాల సంఖ్య తగ్గుతుండవచ్చు, తప్ప ఫీజు రీఇంబర్స్‌మెంట్ వల్ల కానీ, కాలేజీలపై నియంత్రణ పెట్టినందువల్ల విద్యార్థుల సంఖ్య తగ్గడం లేదని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

2.20 మ. విద్యార్థులందరికి క్వాలిటి ఎడ్యుకేషన్‌ను అందించాలని ముఖ్యమంత్రిగారు ఇదే వేదికపై అన్ని కాలేజీలకు అపీల్ చేశారు. కేవలం చదువుకున్నాము, డిగ్రి పొందామని కాకుండా, క్వాలిటి ఎడ్యుకేషన్ ఉండాలి, ప్రపంచంలో పోటీ పడే సత్తా సంతరించుకోకపోతే ఈ రోజు వాళ్ల అమ్మానాన్నల కలలు కన్న ఆశలు ఏమౌతాయి? వాళ్లను నమ్ముకొని, వాళ్ల భవిష్యత్ మీదే రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉందని మేము కూడా వేల కోట్ల రూపాయలు పెట్టుబడి పెడుతున్నాము. అవన్నీ నిష్ప్రయోజనం అయ్యే ఆస్కారం ఉంటుంది. కాబట్టి క్వాలిటి ఎడ్యుకేషన్‌ను తప్పకుండా అందించాలి. దానికి సంబంధించిన ప్రణాళికలు రూపొందించుకోవాలని మాత్రమే వారు ఆదేశించి, నిబంధనలు పెట్టారు తప్పా, కావాలని కాలేజీల సంఖ్యను తగ్గించి, విద్యార్థుల సంఖ్యను తగ్గించి, డబ్బులు మిగుల్చుకోవాలనే చిన్న ఆలోచన తెలంగాణ ప్రభుత్వం చేయదని చెబుతున్నాను.

1970,1980వ సంవత్సరాల్లోనే అణగారిన వర్గాలైన ఎస్‌సి, ఎస్‌టిల కోసం ఆనాటి ప్రభుత్వాలే ఇలాంటి స్కీమ్‌లు తీసుకొచ్చాయి. వాళ్లకు హాస్టల్ సౌకర్యాలు, రెసిడెన్షియల్ స్కూల్స్, మేనేజ్‌మెంట్ హాస్టల్స్, ఫీజు రియింబర్స్‌మెంట్ స్కీమ్స్ ఇలాంటివన్నీ గతం నుండే ఉండేవని మనవి చేస్తున్నాను. 2007 సంవత్సరంలో వీటన్నింటిని కొంత స్ట్రీమ్‌లైన్ చేస్తూ ఈ-పాస్ సిస్టమ్ ద్వారా ఆన్‌లైన్ చేశారు. డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు ఫీజు రియింబర్స్‌మెంట్ స్కీమ్ ఆరంభించకముందే, ఈ స్కీమ్‌ను స్ట్రీమ్‌లైన్ చేశారు. వారు ఆన్‌లైన్ చేసిన తర్వాత దాని మీద ఒక అంచనాకు వచ్చి, దీన్ని విస్తరింప చేయాలని 2008-2009వ సంవత్సరంలో పదివేల ర్యాంకు లోపు ఉన్న బిసీలందరికీ, మొత్తం ఫీజు చెల్లిస్తామని చెప్పి ఇందులో చేర్చడం జరిగింది. ఎస్‌సి,ఎస్‌టి, బిసిల కోసం కాకుండా మైనారిటీ, వికలాంగులను కూడా ఈ స్కీమ్‌లో చేర్చి శ్యాచ్యురేషన్ మోడ్‌లో విద్యార్థులందరికి సహకారం అందించాలనే పద్ధతిలో, ఈ స్కీమ్‌ను ఈ రాష్ట్రంలో ఇంప్లిమెంట్ చేయడం జరిగింది. వాస్తవంగా, ఈ స్కీమ్ తెలంగాణ పల్లెల్లో, పేదరికంలో మగ్గే అనేక కుటుంబాల తల్లిదండ్రుల్లో ఒక విశ్వాసాన్ని పెంచింది. నా కొడుకు కూడా గొప్ప చదువు చదువుకుంటాడు, గొప్ప కాలేజీల్లో చదువుకుంటాడనే భరోసా కల్పించిన మాట వాస్తవం. ఆ తదుపరి వరుసగా అవన్నీ అమలౌతూ వచ్చాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చిన నాడు, మనకు వారసత్వంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు కూడా వచ్చాయి. చాలా మంది పెద్దలు, ఎందుకు డిలే చేస్తున్నారని అడుగుతున్నారు. వివిధ కాలేజీల్లో వివిధ రకాల కోర్సులకు అప్లై చేసుకోవాలంటే నిర్ణీత తేదీ అనేది ఉంటుంది. ఇంటర్మీడియెట్ కోర్సుకు అప్లై చేసుకోవాలంటే, జూన్, జులైలో చేసుకోవాలి, డిగ్రి కోర్సులు ఆగష్టు వరకు, ఎంసెట్ దాదాపు ఆగస్టు, సెప్టెంబర్ వరకు, ఈ -సెట్ ఆగష్టు చివరి వరకు, పీజీ సెట్ అక్టోబర్, నవంబర్ వరకు, నీట్ సెప్టెంబర్ అక్టోబర్ వరకు, డైట్, ఎడ్‌సెట్, లాసెట్ నవంబర్ వరకు అప్లై చేయవచ్చును. అంటే ఒక అకాడమిక్ సంవత్సరం జూన్ నెలలో మొదలుపెట్టి లాసెట్, ఎంసెట్, మెడికల్ ఎంట్రెన్స్‌లన్నీ జూలై, ఆగస్టులో మొదలై, నవంబర్ డిసెంబర్ వరకు కూడా విద్యార్థులు జాయిన్ అవుతారన్న విషయాన్ని మనం మరచిపోకూడదు. ఆయా కళాశాల్లో ఆయా కోర్సుల్లో చదివే విద్యార్థులు ఈ రోజు డిసెంబర్‌లో అడ్మిషన్లు పూర్తైన తర్వాత, ఆయా కాలేజీలు ఫీజు రియింబర్స్‌మెంట్ కోసం ప్రభుత్వానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటారు. అదంతా ప్రాసెస్ చేయడానికి నెల నుంచి రెండు నెలలు సమయం పడుతుంది. ఇంటర్మీడియెట్ వాళ్లు ఆగస్టులో జాయిన్ అయితే, వాళ్లు రీయింబర్స్‌మెంట్ కోసం అప్లై చేసుకోవాలంటే రెండు నెలల సమయం పడుతుంది. ఈ విధంగా జనవరి, ఫిబ్రవరి మాసానికి కానీ, ఎన్ని అడ్మిషన్లు వచ్చాయి, ఏ కోర్సులో ఎంత మంది జాయిన్ అయ్యారు, ఎవరికి ఎంత డబ్బు పే చేయాలనే లెక్కలు వచ్చే ఆస్కారం లేదు కాబట్టి ఏ అకాడమిక్ సంవత్సరం అయితే ఈ విధంగా రన్ అవుతుందో, ఆ అకాడమిక్ ఇయర్ డబ్బులను, ఆ ఫైనాన్షియల్ సంవత్సరంలో చెల్లించే ఆస్కారం లేదని గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్‌లో ఈ డబ్బు పెట్టుకున్నప్పటికి, గత సంవత్సరానికి సంబంధించిన రియింబర్స్‌మెంట్ కోసం వాడుతున్నాము తప్ప, ఈ అకాడమిక్ ఇయర్ విద్యార్థుల కోసం ఆ ఫీజు రీయింబర్స్‌మెంట్ వాడడం లేదనే సత్యాన్ని గౌరవ పెద్దలు గుర్తించుకోవాలని మనవి చేస్తున్నాను.

ఒక్కొక్క కోర్సుకు ఒక్కో రకమైన ఫీజు ఉంటుంది. ఇంటర్మీడియట్ కోర్సుకు రూ.1550 నుంచి రూ.4890లు, డిగ్రీ నాన్ ప్రొఫెషనల్స్‌కు రూ.1510 నుంచి రూ. 20,000లు, బి-ఫార్మసీ, డి-ఫార్మసీ, బి-ఆర్క్, ఇంజనీరింగ్ విద్యార్థులకు రూ.28,500 నుంచి, రూ.1,13,000లు, పీజీ నాన్ ప్రొఫెషనల్స్‌కు రూ.6,430 నుంచి రూ.20,000లు, పీజీ వేరియబుల్ కోర్సులకు అంటే ఎం-ఫార్మసీ, ఎం-ఆర్క్‌లకు రూ22070 నుంచి రూ. ,51,600లు, మెడిసన్ చదివే అండర్ గ్రాడ్యుయేట్స్‌కు రూ6,700 నుంచి రూ.2,55,500లు, పీజీ మెడిసన్ చదివే విద్యార్థులకు రూ.19,070 నుంచి, రూ.3,60,000వరకు ఈ విధంగా రకరకాల పద్ధతుల్లో ఫీజులు ఉన్న విషయాన్ని గౌరవ సభ్యులు గుర్తుంచుకోవాలని మనవి చేస్తున్నాను.

2010-2011వ సంవత్సరంలో రూ.2354కోట్లలో, రూ.1064 కోట్ల బకాయిలు చెల్లించారు. రూ. 1289 కోట్ల రూపాయలు మిగిలిన బకాయిలు. 2011-2012వ సంవత్సరంలో రూ. 1289.86 కోట్లు పాత బకాయిలను అకాడమిక్ ఇయర్‌కు కలిపితే రూ.1797.69 కోట్లు, మొత్తం కలిపితే రూ. 3087 కోట్లు, వీటిలో రూ.1498.45 కోట్ల బకాయిలు చెల్లించడం జరిగింది. మిగిలిన బకాయిలు రూ.1589 కోట్లు, 2012-2013 వ సంవత్సరంలో రూ.1589.10 కోట్ల పాత బకాయిలను అకడమిక్ ఇయర్‌కు కలిపితే రూ. 2092.2 కోట్లు, మొత్తం 3098.32 కోట్లలో, రూ.2063 కోట్ల బకాయిలు చెల్లించడం జరిగింది. మిగిలిన బకాయిలు రూ. 1734 కోట్లు. అలాగే 2013-2014వ సంవత్సరంలో రూ. 1734.88 కోట్లు పాత బకాయిలను అకాడమిక్ ఇయర్‌కు కలిపితే మొత్తం రూ. 4170 కోట్లు. రూ. 2095 కోట్ల బకాయిలు చెల్లించడం జరిగింది. మిగిలిన బ్యాలెన్స్ రూ.2075 కోట్లు. ఆ విధంగా పే చేస్తే, మిగిలిన మొత్తాన్ని బాకీ క్రింద చూపడం జరుగుతోంది. ఆ మొత్తాన్ని 2014-2015వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రూ.2075.30 కోట్లు పాత బకాయిలు, రూ. 2385.34 కోట్లు కొత్తవి, మొత్తం కలిపితే రూ.4460.64 కోట్లు. ఈ ప్రభుత్వం రూ.1614 కోట్లు చెల్లించింది. మిగిలిన బకాయి రూ.2845కోట్లు. దాదాపుగా మూడు వేల కోట్లు. 2016-2017 వ సంవత్సరంలో రూ. 2845కోట్లు పాత బాకీ, మళ్లీ కొత్త అకాడమిక్ సంవత్సరానికి కలిపితే మొత్తం కలిస్తే రూ.5200 కోట్లు, పే చేసింది రూ.2వేల కోట్లు. మళ్లీ పాత బాకీ రూ.3200 కోట్లు. సంపత్‌గారు ఏమన్నారంటే, గౌరవ ముఖ్యమంత్రిగారు ఇక్కడే నిలబడి సభకు అస్యూరెన్స్ ఇచ్చారు, కానీ, చెల్లించలేదని అన్నారు. 2016-2017వ సంవత్సరంలో గౌరవ ముఖ్యమంత్రిగారు తప్పకుండా మొత్తం అమౌంట్ చెల్లిస్తామని చెప్పారు.

**2.30 మ.** 2016-17 సంవత్సరానికి సంబంధించి రూ.3200/- కోట్లు పాత బకాయి ఉంటే, మేము పే చేసింది రూ. 2896 కోట్లు. ఒక విషయం గమనించాలి. కొంత మంది ఫెయిల్ అయిన విద్యార్థులుంటారు. ఒక్కొక్కసారి అకడమిక్ ఇయర్‌లో లోడ్ చేసిన అమౌంట్ ఏదైతే ఉందో, అందులో అయిదు నుండి పది శాతం వేరియేషన్ ఉండే ఆస్కారం ఉంటుంది. ఈ అకడమిక్ ఇయర్‌కి సంబంధించి, ఈ సంవత్సరం కొంత పే చేయాలని నిర్ణయించుకొని రూ. 4000-5000 కోట్లు ఇచ్చాము. ఇందులో మేము మోసం చేసింది ఏముంది? మేము నెగ్లెక్ట్ చేసింది ఎక్కడ? ముఖ్యమంత్రి గారు మాట తప్పింది ఎక్కడ? దయచేసి సభ్యులు గమనించాలని కోరుతున్నాను. ఈ అకడమిక్ ఇయర్‌లో ఇవ్వాల్టికి కూడా మొత్తం విద్యార్థులు అప్‌లోడ్ కాలేదు. నవంబర్, డిసెంబర్ దాటిన తరువాత అప్‌లోడ్ అయ్యే ఆస్కారం ఉంటుంది. ఈ మొత్తం డబ్బు ఎంతో ఈ అకడమిక్ ఇయర్‌కి తెలిసే ఆస్కారం లేదు కాబట్టి ఆ విధంగా మాట్లాడవద్దని మనవి చేస్తున్నాను. దీంట్లో ఎంటీఎఫ్, ఆర్‌టీఎఫ్ అని ఉంటాయి. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వచ్చిన తరువాత, విద్యార్థులకు ఇబ్బంది కలిగించవద్దనే భావనతో ముందుకు వెళ్తున్నాము. యాజమాన్యం కొంత అప్పు చేసి నడుపుకుంటారు. విద్యార్థులకు ఇబ్బంది కలిగించకూడదని మా ఆలోచన. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి మా ఆదేశాలు ఏవిధంగా ఉంటాయంటే, పేదల గురించి ఆలోచించండి, ఫస్ట్ ఎంటీఎఫ్ పే చెయ్యండని చెప్పాము. జూనియర్ కాలేజీలకు తక్కువ ఫీజు ఉంటుంది కాబట్టి జూనియర్ కాలేజీలకు ఫస్ట్ పే చెయ్యండి, డిగ్రీ కాలేజీ పిల్లలకు తరువాత పే చెయ్యండి, గరీబ్ పిల్లలకు ఫస్ట్ పే చెయ్యండి, పెద్ద పెద్ద కాలేజీలకు తరువాత పే చెయ్యమని మౌఖిక ఆదేశాలు ఇవ్వడం జరిగింది. సంపత్‌కుమార్ గారు ఒక మాట అన్నారు. మీరు సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో చదువుకున్నారు, మేము కూడా సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో చదువుకున్నాము. అప్పట్లో, పురుగుల అన్నం, రాళ్ల అన్నం పెట్టేవారు హాస్టల్స్‌లో. కళ్లలోనుండి నీళ్లు వచ్చేవి అధ్యక్షా. మొత్తం రెసిడెన్షియల్ స్కూల్స్‌లో సన్న బియ్యం పెడుతున్న రాష్ట్రం మన రాష్ట్రం కాదా? ఇవన్నీ పేదల కోసం చేస్తున్నది కాదా? ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు, జీవన్ రెడ్డి గారు వారు అప్పుడు మంత్రులుగా ఉన్నారు, నేను అప్పుడు ఫ్లోర్ లీడర్‌గా ఉన్నాను. గత ప్రభుత్వాలకి, మానవత్వం ఉందా లేదా అని నేను మాట్లాడడం లేదు. గత ప్రభుత్వం ఏ మేరకు పెంచిందని నేను మాట్లాడడం లేదు. మేము ఏమన్నామంటే, పేద పిల్లలు చదువుకునే హాస్టల్స్‌లో స్కూల్స్‌లో, విశ్వవిద్యాలయాలలో కడుపు నిండా అన్నం పెట్టండి, కడుపు నిండా అన్నం పెట్టడానికి ఏమి కావాలో అవి ఇవ్వండని అన్నాము. అయిదు వందల రూపాయలు పెంచాలా, ఆరు వందల రూపాయలు పెంచాలా అని లెక్క చెప్పకండి అని చెప్పాము. నేను ఒక గంటన్నర ఉపన్యాసం ఇచ్చాను. అప్పుడు ఆర్. కృష్ణయ్య గారు ఉన్నారు. నన్ను అప్పుడు అభినందించారు. గతంలో 15 శాతం, 20 శాతం కూడా పెంచలేదు

కాబట్టి మేము 25 శాతం పెంచుతామని, శాతాల గురించి మాట్లాడాము. కడుపు గురించి పట్టించుకునే ప్రభుత్వం మాది అనే విషయాన్ని మీరు మరచిపోవద్దు. మనం చదువుకున్న నాడున్న మెనూ ఇప్పుడు ఉందా? అప్పుడు ప్రతిరోజూ మధ్యాహ్నం మటన్ ఉండేది. ప్రతి గురువారం క్వార్టర్ చికెన్ ఉండేది. ఆదివారం హాఫ్ చికెన్ ఉండేది. ఇవ్వాళ, విశ్వవిద్యాలయ హాస్టల్స్‌కి ఆ దుర్గతి పట్టడానికి కారకులెవరో సంపత్ గారు చెప్పాలి. వెటర్నరీ కాలేజీకి వెళ్తే ఫుల్ చికెన్ తినొచ్చు. ముఖ్యమంత్రి గారి గురించి వాళ్లు ఏం చెప్పారు. ముఖ్యమంత్రి గారుంటేచాలు, సమస్య లేవనెత్తితే చాలు వెంటనే పరిష్కారం అవుతుందని వాళ్లే కితాబు ఇచ్చారు. బోళా శంకరుడు అని కితాబు ఇచ్చారు. ముఖ్యమంత్రి గారికి డబ్బులు ఎక్కడ నుండి వస్తాయి, ఎట్లా చేస్తారు అని అన్నప్పుడు నేను మనసుంటే మార్గం ఉంటుంది అని చెప్పాను. గాలి జనార్ధన్ రెడ్డి గారు, ఒక్క సంవత్సరంలో ఇన్ని వేల కోట్లు సంపాదించుకోవాలనే జీఓ బ్రహ్మదేవుడు ఇవ్వలేదు, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలిచ్చాయి. అట్లాంటి డబ్బులు తీసుకొచ్చి తప్వకాల కోసం ఖర్చుపెట్టండి, హాస్టల్స్‌లోని పిల్లల బువ్వ కోసం ఖర్చు పెట్టండి. పేదలను ఆదుకోమని మేమే మాట్లాడాము. కాలేజ్ అటాచ్డ్ హాస్టల్స్‌కి రూ. 962/- ఘనత మాది. ఏ పర్సెంటేజో లెక్క వేయండి. మమ్మల్ని విమర్శించడం కాదు. మీ అంతరాత్మను పరిశీలించుకోండి. ఎందుకు ఈనాటికి తెలంగాణ ప్రభుత్వం పట్ల విశ్వాసం ఉందో తెలుసుకోండి. మీకు అప్రీసియేషన్ రాకుండా ఉండడానికి కారణం ఏమిటో తెలుసుకోండి. మేము తీసుకున్న నిర్ణయాలు, మేము ఇచ్చిన జీఓల వల్ల పరిస్థితి ఈ విధంగా ఉంది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత, ప్రతి కుటుంబానికి ప్రతి మనిషికి ఏదో రకమైన భరోసా ఇవ్వాలన్న విషయాన్ని మేము మరచిపోలేదు. ఎస్ఎంఎస్ హాస్టల్స్‌లో రూ. 442/- ఇస్తుంటే, దాన్ని రూ. 650/- కి పెంచాము. పీజీ కోర్సులకు సంబంధించి రూ. 682 ఉంటే, దాన్ని రూ. 1500/- కి పెంచాము. కోర్సులను బట్టి కాదు, వయసును బట్టి బువ్వ తినాలని ఆ విధంగా పెంచాము. అది టీఆర్ఎస్ పార్టీ. డిగ్రీ అకడమిక్ ఇయర్ కోర్సులకి రూ. 520 ఇస్తుంటే, దాన్ని, మేము వెయ్యి రూపాయలకి పెంచాము. ఇంటర్మీడియేట్ విద్యార్థులకి కి రూ. 520/- నుండి రూ. 750/- కి పెంచాము.

2.40 మ.

గతంలో వాళ్లకు నెలకు రూ.300 మెస్ చార్జీలు ఉంటే ఇప్పుడు దానిని రూ.500 చేసిన చరిత్ర మా టీఆర్ఎస్ ప్రభుత్వానిది. దయచేసి మా ప్రభుత్వాన్ని బ్లేమ్ చేస్తామంటే ఎలా. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల కోసం రూ.10 లక్షల ఓవర్సీస్ స్కాలర్‌షిప్ గతంలో ఇవ్వగా, గ్రామీణ ప్రాంతాలలో నివసించే పేద తల్లిదండ్రులు వారి కొడుకును కూడా అమెరికాకు, జర్మనీకి పంపించాలని ఆలోచిస్తున్నారో అలాంటి వారి ఆశలు కట్టెకల్ చేయకుండా ఈ ప్రభుత్వం వారికి తల్లిదండ్రులుగా ఉండాలని భావించి రూ.20 లక్షల చొప్పున ఓవర్సీస్ స్కాలర్‌షిప్పును ప్రవేశపెట్టింది. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల కోసం, అగ్రవర్ణాలలో ఉండే పేద ప్రజల కోసం కూడా irrespective of caste and community రూ.20 లక్షలు ఇస్తున్న ప్రభుత్వాన్ని ఈ రకంగా మాట్లాడం తగదని మనవి చేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇదే సభలో ఏ ప్రకటన అయితే చేశారో దానికి అనుగుణంగానే పూర్తి చేశారు. 2016-17 విద్యా సంవత్సరానికి సంబంధించిన డబ్బులు ఈనెలాఖరు వరకు పూర్తిగా జీరో చేస్తాము. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి కూడా జనవరి మాసంలో మాకు క్లియర్ లెక్క వస్తుంది కాబట్టి దాంట్లో కూడా విద్యార్థులకు వెళ్లే RTF భర్తీ చేస్తాము.

కిషన్‌రెడ్డిగారు చెప్పినట్లుగా కొన్ని కళాశాలలో రూ.91వేల ఫీజు అడ్మిషన్ సమయంలో చెల్లిస్తే ఆ కళాశాలల యాజమాన్యాలు ఫీజు పెంపు గురించి కోర్టుకు వెళ్లి లక్షా, 40వేల రూపాయలు ఫీజులు పెంచిన మాట వాస్తవం. వాసవి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం కూడా కోర్టుకెళ్లి రూ.1 లక్షా 60వేల ఫీజుకు ఎలిజిబిలిటీ తెచ్చుకున్నది. విద్యా సంవత్సరం మొదలైనప్పుడే విద్యార్థులతో అగ్రిమెంటు చేయించుకున్నదేమిటంటే ఒకవేళ కళాశాల ఫీజు పెరిగితే ఆ పెరిగిన ఫీజు కూడా చెల్లిస్తామని పేరెంట్స్ నుంచి సంతకాలు కూడా తీసుకున్నారట. అలాంటి కళాశాలల విషయాన్ని మా డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి గారి దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యను పరిష్కరించే బాధ్యత మాదేనని తెలియజేస్తున్నాను. మా ప్రభుత్వం ఇన్ని వేల కోట్ల రూపాయలు విద్యార్థుల కోసం ఖర్చు పెట్టి కేవలం కొంత మంది విద్యార్థులకు ఫీజు చెల్లించొద్దనే సంకుచిత భావన మాకు ఉండదు. సభ్యులు పాషా ఖాద్రీగారు మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలు ఎక్కువ గల్ఫ్ దేశాలకు విద్యనభ్యసించడానికి వెళతారని అన్నారు. ఈ విషయాన్ని కూడా తప్పనిసరిగా పరిశీలిస్తాము. మేం ఎన్నడు కూడా ఈ డబ్బులు ఎక్కడి నుంచి తెస్తామని ఆలోచించలేదు. పేదవారికి ఎలాంటి అవసరమున్నా కూడా తక్షణమే అవసరానికనుగుణంగా జి.ఓలు ఇచ్చే ప్రభుత్వం మాది. కాబట్టి దయచేసి ఆ విద్యార్థులను, కళాశాలల యాజమాన్యాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేయకండి. కళాశాలల యాజమాన్యాల మీద మాకుండే ప్రేమ ప్రతిపక్షాలకు లేదు. చిన్న చిన్న ఇబ్బందులుంటే ఉండొచ్చు. వాటిని కూడా మేం కూర్చుని మాట్లాడుకొని పరిష్కరిస్తాం తప్ప మేం ప్రైవేట్ విద్యకు వ్యతిరేకం కాదు. విద్యా సంస్థలకు వ్యతిరేకం అంతకంటే కాదు. వారిని కూడా మా కుటుంబ సభ్యులుగా భావిస్తాము. గవర్నమెంటు విద్యలో ఎంతమందికి ఎంప్లాయ్‌మెంటు అవకాశం ఉన్నదో అంతకంటే ఎక్కువ ఎంప్లాయ్‌మెంటు మా నిరుద్యోగ బిడ్డలు ప్రైవేట్ కళాశాలల్లో చదువు చెబుతున్నారు. కాబట్టి వాళ్లకు కూడా జీతాలు వస్తున్నందున వాళ్ల

బాగు కూడా మా బాధ్యత కాబట్టి తప్పకుండా కళాశాలల యాజమాన్యాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున మేం హామీ ఇస్తున్నాం. ఎక్కడా చిన్న ఇబ్బంది జరగకుండా చూసే బాధ్యత మాది. ఇప్పటివరకు ఉన్న సమస్యలను తప్పనిసరిగా పరిష్కరించుకుందాము. ఇలాంటి ప్రజా క్షేత్రంలో ఏది పడితే అది మాట్లాడే పార్టీల పట్ల గానీ ఆయా నాయకుల పట్ల గానీ అప్రమత్తంగా ఉండండి. ఆనాడు ఏం మాట్లాడారో ఇప్పుడు కూడా అలాగే మాట్లాడి మన ఆత్మ గౌరవాన్ని కించపరిచి మనను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తారు. కాబట్టి అలాంటి ప్రలోభాలకు లోను కాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ వారి సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నాను.

**శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:-** అధ్యక్షా, గౌరవ మంత్రి రాజేందర్‌గారు చెప్పిన ప్రసంగంలో ఫీజు రీయింబర్స్‌మెంటు గురించి చాలా విషయాలు చెప్పారు. ఆర్థిక మంత్రి గారూ ఒక లక్షా, 49 వేల కోట్ల రూపాయలు మన బడ్జెట్ ఉంటే గత సంవత్సరం బకాయిలు నవంబర్,15 వరకు ఎందుకు చెల్లించలేదు? ప్రభుత్వం బకాయి పడి ఆరు మాసాలైంది. కాంట్రాక్టర్లకు డబ్బులు ఇవ్వడానికి 20 వేల కోట్ల రూపాయలు ఉంటాయి కానీ 13 లక్షల మంది విద్యార్థులు దళితులు, గిరిజనులకు, బి.సిలకు, మైనారిటీలకు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం దగ్గర డబ్బులుండవా? I am asking for a specific clarification.

(అధికారపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

మీరందరు కూడా ఇబ్బంది పడతారు. టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్ని విద్యా సంస్థలు మూతపడ్డాయి? ఆ విద్యా సంస్థలు మూతపడటానికి బాధ్యత ఈ ప్రభుత్వానిదా కాదా అని అడుగుతున్నాను. ప్రత్యేకంగా మైనారిటీ వెల్ఫేర్ గురించి ఇంత మాట్లాడే ప్రభుత్వం 80 శాతం మైనారిటీ విద్యా సంస్థలు ఈ టీఆర్ఎస్ ప్రభుత్వంలో మూతపడ్డాయా లేవా అని అడుగుతున్నాను. మైనారిటీ విద్యాసంస్థలు ఇప్పటివరకు ఎన్ని మూతపడ్డాయి? తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇంటర్మీడియట్ నుంచి పీజీ కోర్సుల వరకు ఇంక్లూడింగ్ ప్రొఫెషనల్ కోర్సెస్ నెంబరాఫ్ స్టూడెంట్స్ సంఖ్య పెరగాలా తగ్గాలా? గత మూడున్నర సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల సంఖ్య తగ్గింది. అంటే ఈ ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు? గవర్నమెంటు, ప్రైవేటు రెండూ లెక్కపెట్టి చూడండి. ఎందుకంటే ఫీజు రీయింబర్స్‌మెంటు స్కీమును డైల్యూట్ చేశారు కాబట్టి విద్యాసంస్థలు మూతపడ్డాయి. తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు విద్యనభ్యసించడానికి వెళ్లాల్సి వస్తున్నది.

గౌరవ ముఖ్యమంత్రి గారు ఇదే శాసనసభలో మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిలను జీరోడౌన్ చేస్తామని అన్నారు. ఉగాది వరకు మొత్తం క్లియర్ చేస్తామని చెప్పారు. ఆ తరువాత నెలవారీగా లేదంటే మూడు నెలలకొకసారి ఇస్తామని చెప్పారా లేదా అనేది గౌరవ ఆర్థిక శాఖా మంత్రిగారు చెప్పాలి. ఎందుకు ఈ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు ఇచ్చే ప్రాధాన్యత విద్యార్థులకు ఇవ్వడం లేదు. గత సంవత్సరం ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిలు ఎందుకు ఉన్నాయి? ఈ ప్రభుత్వం ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం కింద రూ.20 లక్షలు ఇస్తున్నామని చెబుతున్నది, సంతోషమే కానీ ఇక్కడ చదువుకుంటున్న దళిత, గిరిజన, బి.సి, మైనారిటీలకు చెందిన విద్యార్థుల భవిష్యత్తు గురించి ఎందుకు ఆలోచించడం లేదు? ఫీజు రీయింబర్స్‌మెంటు విషయంలో కాంగ్రెస్ పార్టీ నుంచి గౌరవ ఆర్థిక శాఖా మంత్రిగారిని స్పష్టంగా ఒక ఫిగర్ అడుగుతున్నాను. గత సంవత్సరం బకాయిలు ఎన్ని ఉన్నాయి? అవి ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదు? విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గుతున్నదనే సమాధానం స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

**డా. కె. లక్ష్మణ్:-** అధ్యక్షా, మన రాష్ట్రంలో కొన్ని ప్రైవేట్ కళాలలు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సరిగా లేనందున మూతపడ్డాయని ఆర్థికశాఖా మంత్రిగారు చెప్పారు. I don't find any fault with them. నిజంగానే ఫ్యాకల్టీ , ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి లోపాల వల్లనే ఈ ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లైతే it is going to apply the same fact the colleges run by the Government. అఫిలియేటెడ్ కళాశాలలు ఉన్నాయి. 13 విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. కేవలం 8 మంది ఫ్యాకల్టీతో ఒక యూనివర్సిటీ నడుస్తున్నప్పుడు ప్రైవేట్ కళాశాలలకు వర్తింపజేస్తున్న గైడ్‌లైన్స్ ప్రభుత్వ కళాశాలలకు వర్తించవా అని అడుగుతున్నాను.

2.50 మ.

జిల్లాల్లో ఏర్పడిన విశ్వ విద్యాలయాలకు సిబ్బందిని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని ప్రొవైడ్ చేయకుండా ప్రభుత్వం చేస్తే ఒప్పు, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు చేస్తే తప్పు అంటున్నారు. బ్రాండ్ ఇమేజ్ ఉండి సెంటినరి సెలబ్రేషన్స్ జరుపుకున్న ఉస్మానియా విశ్వ విద్యాలయంలోని ఇంజనీరింగ్ కాలేజీలో ఎలక్ట్రానిక్స్ డిపార్టుమెంట్‌లో ఒకే ఒక్క ప్రొఫెసర్ ఉన్నారు. ఈ కళాశాలపై చర్యలు తీసుకుంటారా, దీనిని కూడా మూత వేసే ప్రయత్నాలు చేస్తారా? ప్రైవేట్ యాజమాన్యాలు చేసే తప్పిదాల వల్ల కాలేజీలను మూతవేస్తున్నారు. ప్రభుత్వం ఆధీనంలో నడిచే ఈ కళాశాలపై చర్యలేమి తీసుకుంటారు? గత మూడు సంవత్సరాలుగా రాష్ట్రంలో మూసేసిన ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలల సంఖ్యను స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. ఏప్రిల్ మాసం వరకు ఫీజు బకాయిలన్నింటిని చెల్లిస్తామని గత శాసనసభ సమావేశాల్లో ముఖ్యమంత్రిగారు స్పష్టంగా హామి ఇచ్చినప్పటికీ, అది నెరవేరలేదు. ఈ నెలాఖరు వరకు ఫీజులన్నింటిని చెల్లిస్తామని ఆర్థిక మంత్రి గారు చెబుతున్నారు. స్పష్టమైన హామి, భరోసాను

ఏవిధంగా ఇస్తారనే విషయాన్ని ప్రభుత్వం తెలియజేయాలి. బిసి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు సంబంధించిన విషయాల్లో ప్రభుత్వం తెలిసి చేస్తోందా, తెలియక చేస్తోందా అనే విషయాలు అర్థం కావడం లేదు. మా సభ్యులు కిషన్ రెడ్డి గారు మాట్లాడిన విషయాలను ఆర్థిక మంత్రి గారు సీరియస్‌గా నోట్ చేసుకోలేదను కుంటాను.

ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు ఫుల్ ఫీజు రియింబర్స్‌మెంట్ చేస్తున్న విధంగా బిసిలకు చెల్లించడం లేదు. బిసిలు చేసిన పాపం ఏమిటి? పదివేల ర్యాంకులోపు ఉన్న బిసి వారికి మాత్రమే ఫుల్ ఫీజు రియింబర్స్‌మెంట్ చేస్తారు. బిసిల్లోనూ విభజన చేశారు. ఈ విషయంలో ప్రభుత్వ విధానం ఏమనే విషయం నాకు అర్థం కావడం లేదు. బిసిలపై చిన్న చూపెందుకని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను.

బిసి– ఈలో ఉండే ముస్లింలకు ఫుల్ ఫీజు రియింబర్స్‌మెంట్, బిసి–సిలోని వర్గాలకు ఫుల్ ఫీజు రియింబర్స్‌మెంట్, బిసి– బిలోని రెండు తెగలకు ఫుల్ ఫీజు రియింబర్స్‌మెంట్ చెల్లిస్తున్నారు. 113 కులాలు ఉన్న బిసిల్లో మిగతా బిసిలు చేసిన పాపం ఏమిటి? ఇది బిసి అనుకూల విధానమా, వ్యతిరేక విధానామా అనేది ఒక బిసిగా ఆర్థికమంత్రి గారు స్పష్టమైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను. బిసి– ఈ లకు ఫుల్ ఫీజు ఇవ్వడాన్ని నేను తప్పు పట్టడం లేదు. కిషన్ రెడ్డి గారు అడిగిన సందర్భంలో మంత్రి గారికి అర్థం గాక దాటేశారు. అందుకే నేను మరల ఇన్‌సిస్ట్ చేస్తున్నాను. రాష్ట్ర జనాభలో 54 శాతం జనాభాకు ప్రభుత్వం, ఆర్థిక మంత్రి ఏమి సమాధానం ఇస్తారని, ఏమి స్పష్టం చేస్తారని బిసిలు ఎదురు చూస్తున్నారు. ఇంత వ్యత్యాసమా, ఫీజు రియింబర్స్‌మెంట్‌కి కూడా మతం రంగు పులిమితే ఎలా? బిసిలకు ఫుల్ ఫీజు రియింబర్స్ చేయాలి. పాఠశాలల్లో, కాలేజీల్లో ఫీజు మినహాయింపు ఇచ్చే విషయంలో నిర్దేశించిన శాతం వరకే మీరు అర్హులని మెరిట్‌లో వచ్చే ఎస్సీ, ఎస్టీలకు చెబుతున్నారు. ఒక సంవత్సరం కాలంగా రిపీటెడ్‌గా ముఖ్యమంత్రి గారికి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విషయమై లేఖలు రాశాను. నాణ్యమైన విద్య కోసం ఎస్సీ విద్యార్థి జనరల్ మెరిట్‌లో వస్తే మీకు ఫీజు రియింబర్స్‌మెంట్ ఇవ్వమనడం ఎంత వరకు సమంజసమనే విషయాన్ని మంత్రి గారు తెలియజేయాలి. మీకు సామాజిక స్పృహ ఉండి, సామాజిక బాధ్యాత ఉన్నట్లైతే, చదువుకునే తెలివైన ఎస్సీలకు ఫీజు ఇవ్వమంటే..

(మైక్ కట్ చేయబడింది)

جناب سید احمد پاشاہ قادری(Janab Syed Ahmed Pasha Quadri): محترمہ ڈپٹی اسپیکر صاحبہ! میں حکومت کا اور منسٹر صاحب کا شکریہ ادا کرتا ہوں۔ جیسا کہ ابھی ہم نے یونیورسٹیز کے لئے مطالبہ کیا تھا کہ جامعہ ازہر مصر کی یونیورسٹی ہے۔ افریقہ، دبئ، قطر، مکہ، مدینہ، چین، ان ممالک کی یونیوسٹیوں کے لئے منسٹر صاحب نے کہا کہ حکومت اس کے لئے تیار ہے۔ میں یہ وضاحت ضروری سمجھتا ہوں کہ دبئ اور قطر، یہ دو مقامات ایسے ہیں جہاں پر دنیا کے بڑے بڑے ممالک کی بڑی بڑی یونیورسٹیاں قائم ہیں۔ میں شکریہ ادا کرتا ہوں، اور ساتھ ہی ساتھ ایوان کو یاد دلانا چاہتا ہوں کہ سابقہ حکومت کے جو 3,800 کروڑ روپے بقایا جات تھے، اکبرالدین اویسی صاحب کی نمائندگی پر حکومت نے ان کو مکمل ادا کئے، اور آج اکبر صاحب کے اس دیرینہ مسئلہ کی یکسوئی کے لئے میں منسٹر صاحب کا شکریہ ادا کرتا ہوں، کہ بارہا اکبر صاحب نے یہاں پر اس کا ذکر کیا تھا۔ اس کے لئے میں آپ کا شکریہ ادا کرتا ہوں۔

**శ్రీ ఆర్.కృష్ణయ్య:-** అధ్యక్షా, ఆర్థిక శాఖ మంత్రి గారిచ్చిన క్లారిఫికేషన్స్‌లో చిన్న అనుమానాలు ఉన్నాయి. మొత్తం ఫీజులు విడుదల చేస్తూ మొన్న జీ.ఓ జారీ చేశారు. గత జూన్, జూలై మాసాల్లో విడుదల చేసిన బడ్జెట్‌కు సంబంధించిన చెక్కులు ట్రెజరీల్లో పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పుడు రిలీజ్ చేసిన బడ్జెట్‌కు చెక్కులు వస్తాయా, రావా అని సభ్యులందరికి సందేహం ఉంది. నవంబర్ లోపల అన్ని బిల్లులు చెక్కుల రూపంలో కాలేజీ విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లోకి జమ అవుతాయనే స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలి. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు చెల్లిస్తున్న విధంగా బిసిలోని కొన్ని కులాలకు మాత్రమే పూర్తి ఫీజులు చెల్లిస్తున్నారు.

బిసి,ఈబిసిలోని హిందువులకు ఫుల్ ఫీజులు రీయింబర్స్‌మెంట్ కావడం లేదు. ఈబిసిల్లో ఉన్నటువంటి చాలా మంది, రెడ్డి కులం వారు కూడా పేదరికంతో హైదరాబాదులో పల్లీలు అమ్ముకుని జీవిస్తున్నారు. వాళ్లపిల్లలను చదివించే స్థితిలో వారు లేరు. కావున, వాళ్లందరికి కూడా ఫుల్ ఫీజు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ముఖ్యమంత్రి గారు, ఆర్థిక మంత్రులు చెప్పినట్లుగా ఉదారంగా సన్న బియ్యం ఇచ్చారు, స్కాలర్‌షిప్స్ బ్రహ్మాండంగా పెంచారు. ఈరోజు హాస్టల్ విద్యార్థులు కడుపు నిండా తింటున్నారు. బిసి, ఈబిసి విద్యార్థులందరికి ఫుల్ ఫీజులు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని కోరుతున్నాను. వీరందరికి ఫుల్ రియింబర్స్‌మెంట్ ఇచ్చినప్పటికీ ప్రభుత్వం పై రూ.60–70 కోట్లకు మించి భారం పడదు. 40 శాతం మేనేజ్‌మెంట్ సీట్లకు, 10 శాతం స్పాట్ అడ్మిషన్స్‌కి ఫీజులు చెల్లించడం లేదు. కావున, మిగిలిన 50 శాతంలో 35 శాతం మాత్రమే అర్హత కలిగి ఉంటారు. 35 శాతం అనగా చాలా తక్కువ మంది విద్యార్థులే ఉంటారు. కావున, బిసి, ఈబిసిలకు పూర్తి ఫీజు రియింబర్స్‌మెంట్ చేస్తామని ఆర్థిక శాఖ మంత్రి గారు శాసభ సభ ద్వారా హామి ఇవ్వాలని కోరుతున్నాను.

**శ్రీ సండ్ర వెంకట వీరయ్య:-** అధ్యక్షా, 2016–17వ సంవత్సరానికి ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం నిన్న రూ.941 కోట్లు విడుదల చేశారు. గతంలో విడుదల చేసిన నిధులు ట్రెజరీల్లో నిలిచిపోయాయి. గత 700 కోట్ల బకాయిలను ఎప్పటివరకు అందిస్తారు? 2017–18వ సంవత్సరానికి సంబంధించిన రూ.3000 కోట్ల రూపాయలు ఎప్పుడు చెల్లిస్తారు, రాష్ట్ర విభజన సందర్భంలో రాష్ట్ర సరిహద్దు జిల్లాలైన ఖమ్మం, నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లాలకు చెందిన 40వేల మంది విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదివారు. కావున, వారికి బకాయి ఉన్న 231 కోట్ల రూపాయల ఫీజులను ఎప్పటివరకు చెల్లిస్తారు. నూజివీడు, ఇడుపులపాయ ఐఐఐటి లలో 60 మంది తెలంగాణ విద్యార్థులు చదువు పూర్తి చేసినప్పటికీ, ప్రభుత్వం ఫీజులు చెల్లించనందున వారికి సర్టిఫికేట్స్

రాలేదు. కావున, వీటిని ఎప్పటి వరకు పరిష్కరిస్తారు. ఇంటర్మీడియెట్, డిగ్రీ విద్యార్థులకు ట్యూషన్ ఫీజు పెంచుతామని గత శాసనసభలో ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. కావున, వాటినెప్పుడు పెంచుతారనే విషయాలపై స్పష్టమైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

**శ్రీ సున్నం రాజయ్య:-** అధ్యక్షా, రాష్ట్ర విభజన సందర్భంగా 2013-14వ విద్యా సంవత్సరంలో ఆంధ్ర విద్యార్థులు తెలంగాణలో, తెలంగాణ విద్యార్థులు ఆంధ్రలో చదివిన వారికి ఫీజు మొత్తం చెల్లించాలి. ప్రభుత్వం ఫీజులు చెల్లించనందున సర్టిఫికేట్స్ కాలేజీలు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురౌతున్నారు. మీ ఫీజులను చెల్లిస్తామని విద్యార్థులకు, కాలేజీ యాజమాన్యాలకు భరోసా ఇవ్వాలని, 4వేల కోట్ల రూపాయల బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ ఈటల రాజేందర్:-** అధ్యక్షా, రూ. 3,200 కోట్లు పోయిన సంవత్సరం బాకీ ఉన్నాయని స్పష్టంగా చెప్పడం జరిగింది. 2016-17వ సంవత్సరంలో రూ.2,896 కోట్లు చెల్లించడం జరిగింది. ఇంతకు ముందు సభ్యులు లక్ష్మణ్ గారు ఫస్ట్, సెకండ్, థర్డ్, ఫోర్త్ క్వార్టర్స్ అని మాట్లాడారు.

3.00 మ. ప్రస్తుత సంవత్సరానికి కాలిక్యులేట్ చేయబడిన డబ్బు ఏదైతే ఉందో ఆ 3వేల కోట్ల రూపాయలు ఒకే త్రైమాసికంలో వస్తాయా............

(కొంత మంది కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం )

ఒక్క నిమిషం ఉండండి. గత సంవత్సరం బాకీ క్రింద ఉన్న మొత్తాన్ని ఈ సంవత్సర బడ్జెట్‌లో పెట్టుకున్నాము. ఆ డబ్బును ఈ సంవత్సరం రెండు త్రైమాసికాల్లో విడుదల చేశాము. మిగతా డబ్బును కూడా ఒక్క రూపాయి కూడా వదలకుండా విడుదల చేశాము. రైతు బకాయిలకు సంబంధించి 4వేల కోట్ల రూపాయలు ప్రస్తుత బడ్జెట్‌లో పెట్టుకుని మొదటి త్రైమాసికంలో ఆ డబ్బు ఇవ్వకపోతే వ్యవసాయం నడవదని అంటే మొత్తానికి మొత్తం అన్ని బిగబెట్టుకుంటే తప్ప ఈ బడ్జెట్ మొత్తానికి ఒక లక్ష 49 వేల కోట్ల రూపాయలు కేటాయించుకుంటే ఏప్రిల్ మాసానికి బడ్జెట్ ఉంటుంది. మొత్తం డబ్బంతా ఒక దగ్గర దాచుకోము. ప్రైవేటు బడ్జెట్, ప్రభుత్వ బడ్జెట్ వేర్వేరుగా ఉంటాయి.

వెంకట వీరయ్య గారు, ఆర్ కృష్ణయ్య గారు, సున్నం రాజయ్య గారు చెప్పిన దానికి అక్షరాల ప్రయత్నం చేస్తాము. తెలంగాణ బిడ్డలు అంధ్ర ప్రాంతంలో ఉన్నా, మరే ఇతర ప్రాంతంలో ఉన్నా మా బిడ్డలుగానే పరిగణిస్తాము. మెజారిటీ ప్రకారం చూస్తే ఎక్కువ మంది విద్యార్థులు బి.సి-ఇ లోనే ఉంటారు. కాబట్టి, తమరు ప్రస్తావించిన అంశాన్ని ముఖ్యమంత్రి గారికి విన్నవిస్తానని మనవి చేస్తున్నాను. కాంట్రాక్టర్ల మీద ఉన్న ప్రేమ పేద, బడుగు వర్గాల మీద లేదా అని ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు అడిగారు. జీవన్ రెడ్డి గారు ఆర్. అండ్ బి. మంత్రిగా ఉన్నప్పుడు వారు రోడ్లు వేశారా, లేక వారు నియమించిన కాంట్రాక్టరు రోడ్లు వేశారా అని నేను అడుగుతున్నాను. ఇరిగేషన్ ప్రాజెక్టులు మంత్రులు, ఎమ్.ఎల్.ఏ.లు, ఎమ్.పి.లు కట్టారా, లేక కాంట్రాక్టర్లు కట్టారా? కచ్చితంగా కాంట్రాక్టర్లే కడతారు. పచ్చ కామెర్ల వానికి లోకమంతా పచ్చగా ఉన్నట్లుగా, ఎప్పుడూ మీ కళ్లకు కాంట్రాక్టర్లే కనపడతారు. కానీ, మా కళ్లకు నల్లగొండ జిల్లాలోని కాలు వంకర పోయి, మూలిగ చచ్చిపోయిన ప్రజలే కనబడతారు. ఆ సమస్యకు విరుగుడు కార్యక్రమమే మిషన్ భగీరథ కార్యక్రమమని మనవి చేస్తున్నాను.

ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో *** మీకు కనపడవచ్చు, కానీ, మాకు తెలంగాణలో బావులు త్రవ్వినప్పుడు బండ పడిన భూములు, బండ బారిన భూమి వల్ల తెలంగాణ రాష్ట్రంలో మోటర్లు కాలిపోయి, ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోయి అధోగతి అయిపోయిన రైతాంగ పంట పొలాలకు నీళ్లు ఇవ్వాలనే సంకల్పంతో ఇరిగేషన్ ప్రాజెక్టులకు డబ్బులు ఇవ్వడం అనే దానికి మీరు వ్యతిరేకమా అని నేను అడుగుతున్నాను. మంచిని మంచి అనే ప్రయత్నం చేయండి. చెడును చీల్చి చెండాడండి. కానీ, ఇటువంటి రాజకీయాలు చేయవద్దు. కాలేజీల పట్ల ప్రేమ ఉంటే, మాకు ఉంటుంది, విద్యార్థులు మా బిడ్డలు, వారి బ్రతుకులు బాగు పరచాలని మాకు ఉంటుందని మరొకసారి చెబుతున్నాను. ఆనాడు మీరు కాంట్రాక్టర్లకు డబ్బులు ఇచ్చి కమీషన్ వ్యవస్థలో పని చేయించలేకపోయారని వంద శాతం నేను చెప్పగలను. కానీ, ఈరోజు తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారా టైంబౌండ్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేసుకుని, వారితో పని చేయించుకుని తెలంగాణ ప్రజలకు పరిష్కార మార్గం చూపే కర్తవ్యం మా ప్రభుత్వం మీద ఉన్నట్టుగా మేము భావించి పనులు చేస్తున్నామే, తప్ప మేము కాంట్రాక్టర్లకు డబ్బులు ఇస్తున్నట్లుగా భావించడంలేదు. సాగు మరియు త్రాగు నీటి కోసం, పేద పిల్లల జీవితాల బాగు కోసం డబ్బులు ఇస్తున్నట్లుగా మేము భావిస్తున్నాము.

(కాంగ్రెస్ సభ్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రొటెస్ట్ తెలిపేందుకు మైక్ అడిగారు.)

**శ్రీ టి. హరీష్ రావు:-** అధ్యక్షా, వంద సంవత్సరాలు పరిపాలించిన పార్టీ, మంత్రులుగా పని చేసిన వారికి సభా సాంప్రదాయాలు తెలియదా? లీడర్ ఆఫ్ ది హౌస్‌కు డిప్యూటి లీడర్ ఆఫ్ ది హౌస్‌కు గౌరవం ఇవ్వడం తెలియదా? మీరు ఎన్నుకున్న లీడర్లను మీరు గౌరవించరా, కాంగ్రెస్ పార్టీది ఇదేం పద్ధతండీ?

*Expunged as ordered by the Chair

I once again appeal. ప్రొటెస్ట్ చెప్పాలనుకుంటే లీడర్ గాని, డిప్యూటి లీడర్ గాని, చెప్పాలి తప్ప సభ్యులకు ఆ అవకాశం ఉండదని మనవి చేస్తున్నాను. డిప్యూటి లీడర్‌గారిని ప్రొటెస్ట్ చెప్పమనండి. లేదంటే, you go to the next agenda.

**SRI N. UTTAM KUMAR REDDY:-** Madam, Point of Order.

**MADAM DEPUTY SPEAKER:-** The Short Discussion is over. Now, we will go to the Government Bills.

**శ్రీ జి. కిషన్ రెడ్డిః-** ఈ తెలంగాణ రాష్ట్రంలో ఎ,బి,సి,డి కేటగిరిలో ఉన్న బి.సి. విద్యార్థులకు, ముఖ్యంగా 10వేల ర్యాంకు వచ్చిన హిందూ విద్యార్థులకు మాత్రమే ఫీజు రీ-ఇంబర్స్‌మెంటు చేస్తూ, 10వేలకు పైబడి ర్యాంకు వచ్చిన వారికి ఫీజు రీ-ఇంబర్స్‌మెంటు చేయకుండా వాళ్లకు అన్యాయం చేస్తున్నందుకు, మంత్రి గారి వద్ద నుండి స్పష్టమైన హామీ రానందుకు, మెరిట్ కోటాలో అడ్మిషన్ పొందిన ఎస్.సి. విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రీ-ఇంబర్స్‌మెంటు చేయనందుకు నిరశనగా భారతీయ జనతా పార్టీ తరపున మేము వాకౌట్ చేస్తున్నాము.

(At this stage, the Hon'ble Members belonging to BJP walked out from the House.)

**శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డిః-** మేడమ్ స్పీకర్ గారు, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు సంతోషం. మేడమ్ స్పీకర్ గారు we have highest respect for you. నేను ఈ శాసన సభలో 18 1/2 సంవత్సరాలుగా ఉంటున్నాను.

**MADAM DEPUTY SPEAKER:-** I have given you opportunity to protest.

**శ్రీ టి. హరీష్ రావుః-** అధ్యక్షా, సభలో కొన్ని సాంప్రదాయాలు ఉంటాయి. పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని వారు అంటున్నారు. ఏ రూల్ ప్రకారం పాయింట్ ఆఫ్ ఆర్డర్ చెప్తున్నారో పుస్తకం తీసుకుని పొజిషన్ చెప్పి పాయింట్ ఆఫ్ ఆర్డర్ రూల్ చెప్పమనండి. మేడమ్ స్పీకర్ గారూ, సీనియారిటీ పెరిగితే హుందాతనం పెరగాలి. సభ యొక్క గౌరవాన్ని పెంచాలి. వారు సీనియర్ శాసన సభ్యులు. లీడర్ ఆఫ్ ది పార్టీ ప్రొటెస్ట్ చెప్పాలని నేను అన్నాను. మీ లీడర్‌ను మీరు గౌరవించరా, సభలో రూల్స్ లేకుండా ఎవరైనా లేచి సభలో ప్రొటెస్ట్ చెప్పే పద్ధతి ఎక్కడైనా ఉందా. ఎల్.ఓ.పి. గారు సభలో లేరు కనుక, ప్రొటెస్ట్ చెప్పదలచుకుంటే, డిప్యూటి లీడర్ జీవన్ రెడ్డి గారిని ప్రొటెస్ట్ చెప్పమని స్పీకర్ గారు అంటే, నేను మాట్లాడనని జీవన్ రెడ్డి గారు అంటున్నారు. మీ లీడర్‌ని మీరే గౌరవించని పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉంది. మిమ్మల్ని మీరు సరిగా అర్థం చేసుకోకుండా, మీలో మీకు సమన్వయం లేక ఛైర్ పైన మాట్లాడడం చాలా బాధాకరమైన విషయం. ఉప సభాపతి గారి పట్ల మీరు చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

**SRI N. UTTAM KUMAR REDDY:-** On behalf of our Party any Member can protest. The Legislative Affairs Minister is misleading the House.

3.10 మ. (సభ్యులు జీవన్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి గార్లు మాట్లాడ్డానికి అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది)

(అంతరాయం)

**మేడమ్ డిప్యూటీ స్పీకర్ః-** ఉత్తమ్ కుమార్ రెడ్డి గారూ, కేవలం ప్రొటెస్ట్ చెప్పాలని మీకు అవకాశం ఇచ్చాను. కానీ, మీరు వేరే సబ్జెక్టులోకి వెళ్తే ఛైర్‌కి ఏం గౌరవం ఇచ్చినట్లు?

**శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డిః-** మేడమ్ డిప్యూటీ స్పీకర్, మేము సీనియర్ శాసనసభ్యులుగా హౌస్ ప్రొసీజర్స్ గురించి చెబుతున్న సందర్భంలో ..

**మేడమ్ డిప్యూటీ స్పీకర్ః-** ఉత్తమ్ కుమార్ రెడ్డి గారూ, మీకు ప్రొటెస్ట్ కోసం ఇచ్చిన అవకాశాన్ని మీరు ఉపయోగించుకోకపోతే ఎలా? ప్రొటెస్ట్ చెప్పకుండా సబ్జెక్ట్‌లోకి వెళ్తారు. మళ్లీ ఇటు నుండి కౌంటర్, మళ్లీ అటు నుంచి కౌంటర్. సంప్రదాయాలకు విరుద్ధంగా అనవసరంగా మాట్లాడుకోవడమే కానీ ఏమి ఉండదు. కేవలం ప్రొటెస్ట్ చెప్పండి.

**SRI N. UTTAM KUMAR REDDY:-** Yes, Madam. మేము హౌస్ ప్రొసీజర్స్ గురించి చెప్పే విషయాలను మీరు జాగ్రత్తగా వినాలని కోరుతున్నాను As a Senior Member I have a right to represent my Party. Even a Member can represent. What I am saying is the Minister for Legislative Affairs is wrong. వేరే పార్టీ నుంచి ఎవరు ప్రొటెస్ట్ చేయాలనే విషయాన్ని మంత్రి గారు చెబితే ఎలా?

మేడమ్ డిప్యూటీ స్పీకర్ః శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి గారు మాట్లాడండి.

**SRI N. UTTAM KUMAR REDDY:-** I am not yielding. How can you give mike to him? I am not yielding.

**మేడమ్ డిప్యూటీ స్పీకర్ః-** ఉత్తమ్ కుమార్ రెడ్డి గారూ, మీకు మైక్ ఇచ్చి ప్రొటెస్ట్ చెప్పాలని మిమ్మల్ని రిక్వెస్ట్ చేశాను. కానీ, మీరు మంత్రి గారి పేరు తీసుకున్నందున మళ్లీ మంత్రి గారు

మాట్లాడుతారు. ఆ తరువాత మళ్లీ మీరు మాట్లాడుతారు. ఇది సభా సమయాన్ని వృథా చేయడమే. Please confine to that only.

**శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:-** మేడమ్, ఆర్థిక శాఖ మంత్రి గారంటే నాకు చాలా గౌరవం, మర్యాద. నేను ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి మాట్లాడుతూ, ఫీజు రీయింబర్స్‌మెంట్ కంటే కాంట్రాక్టర్లు మీకు ప్రియారిటీ అని మాట్లాడిన వెనువెంటనే మీకు ***. వచ్చాయి. మీకెలా గుర్తుకు వచ్చాయనే విషయాన్ని చెప్పాలని కోరుతున్నాను. ఆ విషయంపై నేను నిరసన తెలియజేస్తున్నాను.

**మేడమ్ డెప్యూటీ స్పీకర్:-** మీరు ఇంతకు ముందు జవాబు రాని విషయం గురించి చెప్పకుండా మీరు చర్చలోకి వెళ్తున్నారు.

**శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:-** మేడమ్, మీరీ విధంగా ఇంట్రప్ట్ చేస్తే మేము ఏవిధంగా మాట్లాడాలి. ఫీజు రీయింబర్స్‌మెంట్ కంటే మీకు కాంట్రాక్టర్లు ప్రియారిటీ అని మాట్లాడిన వెనువెంటనే ఆర్థిక మంత్రి గారికి ***. ఆ విషయాన్ని నేను గుర్తు చేయలేదు, వారికే గుర్తుకు వచ్చింది. ఫీజు రియింబర్స్‌మెంట్ విషయంలో ఈ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అనుసరిస్తోంది. మీ వల్ల 14 లక్షల మంది విద్యార్థులకు నష్టం జరుగుతోంది. మీ వల్ల మూడు, నాలుగు లక్షల మంది టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బందికి జీతాలు రావడం లేదు. మీ వల్ల తెలంగాణలో ఎడ్యుకేషన్ క్వాలిటి పడిపోతోంది. మీరు గత సంవత్సరం ఫీజు బకాయిలను నవంబర్ 15వ తేదీ వరకు చెల్లించక పోయినందుకు నిరసన తెలియజేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

SRI T. HARISH RAO:- Madam, I want to set right the record because they misled the House. మా సభా నాయకుడిగా రాజేందర్ గారు, ఉప నాయకుడిగా నేను, సభలో చాలా సంవత్సరాల పాటు పని చేశాము. ఏదైనా విషయమై ప్రొటెస్ట్ చేయాలనుకుంటే ఫ్లోర్‌లీడర్ గానీ, లీడర్ ఆఫ్ ద అపోజిషన్‌గానీ ప్రొటెస్ట్ చేస్తారు. లీడర్ ఆఫ్ ది అపోజిషన్, ఫ్లోర్‌లీడర్ లేనప్పుడు ఉప నాయకుడు ప్రొటెస్ట్ చేసే సంప్రదాయం ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ ఉప నాయకుడు జీవన్ రెడ్డి గారు సభలో ఉన్నప్పుడు వేరొక సభ్యుడు ప్రొటెస్ట్ చేసే సంప్రదాయం గతంలో ఎప్పుడూ లేదు. పార్టీలో లీడర్‌కి ఆ గౌరవం ఉంటుంది. శాసనసభను సజావుగా జరిగేందుకు లీడర్ ఆఫ్ ది హౌస్, డెప్యూటీ లీడర్‌లు పని చేస్తారు. కావున, మనం లీడర్ ఆఫ్ ది హౌస్, డెప్యూటీ లీడర్స్‌ని ఎన్నుకుంటాము. ఆ సంప్రదాయాన్ని ఇప్పటిదాకా పాటిస్తూ వచ్చాము. వాళ్లకు సంప్రదాయాలపై గౌరవం లేదా? వారి నాయకుడు, ఉప నాయకుడిపై వారికి విశ్వాసం లేదా, కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు ఉన్నాయా అనేది వారి ఇష్టం.

సభా సాంప్రదాయాలు తుంగలో తొక్కుతూ ఇక్కడ ఉండే కన్వెన్షన్స్‌ని పాటించకుండా, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రికే అవగాహన లేదనే విధంగా మాట్లాడ్డాన్ని ఆ సభ్యుడి విజ్ఞతకే వదిలేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీకి వందేళ్ల చరిత్ర ఉందని చెప్పుకుంటారు మరియు మంత్రిగా పని చేశామని చెప్పుకునే ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ఈవిధంగా మాట్లాడ్డం కరెక్టు కాదు. అదే విధంగా వారు కమిషన్స్ గురించి మాట్లాడుతున్నారు. మొబిలైజేషన్స్ అడ్వాన్సులకు, ఈపిసి టెండర్లకు, సర్వే డిజైన్స్ పేరుపై పనులు చేయకుండా కోట్లాది రూపాయలు కొల్లగొట్టి జలయజ్ఞాన్ని ధన యజ్ఞంగా చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు మట్లాడే హక్కు ఉందా? కాంగ్రెస్ పార్టీ నాయకులు, మంత్రులు, శాసనసభ్యులు సిబిఐ కేసులు ఎదుర్కొని జైళ్లకు వెళ్లారు. కోర్టుల చుట్టూ తిరుగుతున్న వాళ్లు ఈ రోజు మాట్లాడుతున్నారు. ఈపిసి విధానాన్ని, మొబిలైజేషన్ అడ్వాన్స్‌లను, సర్వే డిజైన్స్ రద్దు చేసి అత్యంత పారదర్శకంగా, టిఆర్ఎస్ ప్రభుత్వం ఈరోజు పనులు చేస్తోంది. కానీ, ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ఈ విధంగా స్వీపింగ్ రిమార్క్స్ చేయడం సరైనది కాదు. అధ్యక్షా, రికార్డులను పరిశీలించి రికార్డులకు విరుద్ధంగా మాట్లాడిన మాటలను దయచేసి తొలగించాలని మిమ్మల్ని కోరుతున్నాను.

**మేడమ్ డెప్యూటీ స్పీకర్:-** అభ్యంతరకరమైన పదాలు ఉన్నట్లైతే వాటిని తొలగించండి.

**శ్రీ ఆర్. కృష్ణయ్య:-** అధ్యక్షా, బిసి, ఈబిసిల్లోని కులాలు అత్యంత పేదరికంలో ఉన్నాయి. బిసి ఎ, బి,డి కులాలకు పూర్తిగా ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదు. బిసి–సిలో క్రిస్టియన్స్‌కి, బౌద్ధులకు, జైనులకు టోటల్ ఫీజులు ఇస్తున్నారు. బిసి, ఈబిసిలకు పూర్తి ఫీజులను చెల్లించాలని స్పష్టంగా అడిగాము. చాకలి, మంగలి, వడ్డెర లాంటి అనేక బిసి కులాలు అత్యంత పేదరికంతో ఫీజులు కట్టి చదువుకోలేక పోతున్నారు. బిసి, ఈబిసిలందరకి ఫుల్ ఫీజు రియింబర్స్‌మెంట్ చేస్తామని మంత్రిగారు హామి ఇవ్వనందుకు నిరసనగా ప్రొటెస్ట్ తెలియజేస్తూ వాకౌట్ చేస్తున్నాను.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

**శ్రీ సున్నం రాజయ్య:-** అధ్యక్షా, మంత్రి గారు అన్ని విషయాలు చెప్పినప్పటికీ, ఫీజు రియింబర్స్‌మెంట్ విషయంలో పూర్తి భరోసా ఇస్తామని ప్రభుత్వం స్పష్టత ఇవ్వనందుకు నిరసనగా ప్రొటెస్ట్ తెలియజేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

( సిపిఎమ్ పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

*Expunged as ordered by the Chair

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, మేమింత సహనంగా ఓపికతో లెక్కలు చెప్పే సందర్భంలో అంశాలన్నింటిని వ్రాసుకోమని సభ్యులకి చెప్పాను. ఈ ప్రాక్టీస్ కొత్తగా వచ్చింది కాదని, ఫీజు రీయింబర్ మెంట్ పథకం ప్రవేశ పెట్టిన రోజు నుంచి వచ్చిన ప్రాక్టీస్ అని చెప్పాను. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన లెక్కలు జనవరి, ఫిబ్రవరి మాసంలో వచ్చే ఆస్కారం ఉంటుందని, ఆ డబ్బుల్ని తరువాత ఆర్థిక సంవత్సరం చెల్లించే సంప్రదాయ ఉంటుందని చెప్పాను.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి అంతకు ముందు సంవత్సరం ఉన్న రూ.2075 కోట్ల ఫీజు బకాయిలు వారసత్వంగా తెలంగాణ ప్రభుత్వానికి రావడం జరిగింది. అదే పరంపర వచ్చింది. గత విద్యా సంవత్సరానికి సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.2,514 కోట్లుకు గాను రూ.1051 కోట్లను ఫస్ట్, సెకండ్ క్వార్టర్‌లో రిలీజ్ చేశాము. మిగతాది కూడా మూడు, నాలుగో క్వార్టర్లలో రిలీజ్ చేసి పోయిన సంవత్సరానికి సంబంధించిన ప్రతి పైసాను చెల్లిస్తున్నామని తెలియజేసిన తరువాత కూడా ప్రతిపక్షాలు నిరసన చేయడం కన్నా దౌర్భాగ్యం మరొకటి ఉండదు. కాంట్రాక్టర్ల వ్యవస్థకు కొత్త భాష్యం చెప్పింది కాంగ్రెస్ వాళ్లు.

పని లేకపోయిన మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరిట వందల, వేల కోట్ల రూపాయలు అడ్వాన్సులుగా ఇస్తే ఆ డబ్బులు తీసుకుని రియల్ ఎస్టేట్ చేసింది కాంగ్రెస్ పార్టీ వాళ్లు. కాంట్రాక్టులు చేజిక్కించ్చుకున్న తరువాత ఈజీగా డబ్బులు సంపాదించుకునే పని చేసి ఎక్కడైతే కష్టం, వళ్లువంచే పని ఉంటుందో, ఎక్కడెక్కువ ఖర్చౌతుందో అలాంటి పనులను వదిలేసి వందల, వేల కోట్ల రూపాయల ఖజానాకు నష్టపరిచిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. మహబూబ్‌నగర్‌లో ఉన్నటువంటి అనేక ప్రాజెక్టుల్లోని కష్టమైన పనులన్నింటిని కాంట్రాక్టర్లను పిలిపించి తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాతనే పూర్తిచేయడం జరిగింది. పల్లెర్లు, జిల్లెళ్లు మొలిసి కరువుకు నిలయమై, లక్షలాది మంది పొట్ట చేత బట్టుకుని వలసలకు పోయే మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ రోజు పచ్చటి పొలాలతో వారికి అండగా నిలిచింది టిఆర్ఎస్ ప్రభుత్వం.

3.20 మ. కాంగ్రెస్ పార్టీ చరిత్ర అంతా కూడా కుంభకోణాల చరిత్రే. కేంద్రం నుంచి మొదలుపెట్టి రాష్ట్రం వరకు చూస్తే, జైళ్లలోకి పోయిన వారు వాళ్లే. ఈ రోజు ప్రధానమంత్రి లాంటి వారి మీద కూడా సిబిఐ అభియోగం వేసిన చరిత్ర వాళ్లది. అనేక మంది మంత్రులుగా పని చేశారు. సిబిఐ విచారణలో మగ్గినటువంటి చరిత్ర వాళ్లది. ఓక్స్ వ్యాగన్ కావచ్చు, అనేక కుంభకోణాలకు నిలయమైనటువంటి ఆ పార్టీ ఈ దేశానికి ఈ రాష్ట్రానికి తీరని ద్రోహం చేసి ఇక్కడ కరువు పెంచింది, అనేక వర్గాల ప్రజానికానికి కష్టాలు తెచ్చినటువంటి ఆ పార్టీకి మా గురించి మాట్లాడే నైతికహక్కు లేదు. ఇప్పటికే ఆ పార్టీ కాలగర్భంలో కలిసిపోయింది. ఇలాంటి దుర్మార్గపు మూర్ఖపు మాటలు మాట్లాడినంత మాత్రాన ప్రజలు విస్మరిస్తారంటే అంతకంటే వెర్రి తనం మరొకటి లేదు. రాబోయే కాలంలో ఆ పార్టీ చరిత్ర ఏమిటో ఆ పార్టీ గతం ఏమిటో వాళ్లకు తెలుసు కాబట్టి ప్రజలు ఖచ్చితంగా అప్రమత్తంగా ఉంటారు. అలాంటి పార్టీని తెలంగాణ ప్రాంతంలో తప్పకుండా పాతర వేస్తారని తెలియజేస్తున్నాను.

## ప్రభుత్వ బిల్లు

## తెలంగాణ ధార్మిక మరియు హిందూ మత సంస్థల మరియు దర్మాదాయముల (సవరణ) బిల్లు, 2017 (ప్రతిపాదించబడినది)

**MADAM DEPUTY SPEAKER:-** The Telangana Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2017.

**SRI A. INDRAKARAN REDDY:-** Madam, I beg to move:

"That leave be granted to introduce the Telangana Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment)Bill, 2017."

**MADAM DEPUTY SPEAKER:-** Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment)Bill, 2017."

(Pause)

The motion is adopted and the Bill was introduced.

## ప్రకటన

## ప్రభుత్వ బిల్లులకు సవరణలు స్వీకరించు గడువు గురించి

MADAM DEPUTY SPEAKER:- I am to announce to the House that the following Bills will be taken up for discussion by the Assembly on Thursday, the 16th November, 2017 and the amendments to the Bills will be received up to 4.00 P.M today, the 15th November, 2017:

1. The Telangana Official Languages (Amendment) Bill, 2017 (L.A. Bill No. 17 of 2017)

2. The Telangana Lok Ayukta (Amendment) Bill, 2017 (L.A. Bill No. 18 of 2017)

3. The Telangana Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2017." (L.A. Bill No. 19 of 2017)

The House is adjourned to meet at 10.00 A.M on Thursday, the $16^{th}$ November, 2017.

(The House then stood adjourned at 3.24 P.M to meet again at 10.00 A.M on Thursday, the $16^{th}$ November, 2017.)

* * *

**“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad.”**